Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక



సంపుటి : 19 సంచిక : 189, గురువారం 06 - 03 - 2026 పేజిలు : 12

## గోదావరి పుష్కరాల కోసం
# తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ

- గోదావరి పుష్కరాల నిర్వహణపై 9 మందితో కూడిన కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు
- కమిటీ చైర్మన్‌గా మంత్రి శ్రీధర్ బాబు.. కన్వీనర్‌గా దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి
- 2027 జూలై 23 నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలు
- ప్రధాన ఆలయాలు, ఘాట్ల వద్ద శాశ్వత ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ ఆదేశం
- కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు, ప్యాకేజీ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న ప్రభుత్వం
- 'దక్షిణ కుంభమేళా'గా పిలిచే ఈ మహా క్రతువు నిర్వహణ, ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు



తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న గోదావరి పుష్కరాలకు (2027) ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు ప్రారంభించింది. 'దక్షిణ కుంభమేళా'గా పిలిచే ఈ మహా క్రతువు నిర్వహణ, ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది మంది సభ్యులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్‌గా వ్యవహరిస్తారు.కమిటీ సభ్యులుగా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పి.సుదర్శన్ రెడ్డిలను నియమించారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి ఈ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అవసరాన్ని బట్టి గోదావరి తీర - మిగతా 2 లో

## రాజ్యసభ
# బరిలో కాంగ్రెస్



- నామినేషన్లు దాఖలు చేసిన సింఘ్వీ, నరేందర్ రెడ్డి
- తెలంగాణ నుంచి రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్
- అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్ పత్రాల దాఖలు
- సీఎం రేవంత్ రెడ్డికి సన్నిహితుడైన నరేందర్ రెడ్డికి దక్కిన అవకాశం
- అసెంబ్లీలో కాంగ్రెస్‌కు పూర్తి బలం.. ఏకగ్రీవ ఎన్నిక లాంఛనమే

తెలంగాణ నుంచి ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ, సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఇవాళ నామినేషన్లు దాఖలు చేశారు. శాసనసభా వ్యవహారాల - మిగతా 2 లో




## తెలంగాణలో
# భానుడి భగభగ

- ములుగులో 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- పెరుగుతున్న పగటిపూట ఉష్ణోగ్రతలు
- ఆదిలాబాద్, ఖమ్మం, జగిత్యాలలో అత్యధిక ఉష్ణోగ్రతలు
- వృద్ధులు, పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచనం

## 'భారత అతిథి నౌక'పై
# అమెరికా దాడి చేసింది!

- ఇరాన్ మంత్రి..
- స్పందించిన భారత్
- ఫిబ్రవరి 16 నుండి 25 వరకు విశాఖ తీరంలో విన్యాసాల్లోపాల్గొన్న ఐరిస్ దేనా
- భారత అతిథిపై దాడి జరిగిందన్న ఇరాన్ విదేశాంగ మంత్రి
- ఫిబ్రవరి 25 తర్వాత ఆ యుద్ధ నౌక భారత అతిథి కాదన్న అధికార వర్గాలు



భారత్ తూర్పు తీరంలో జరిగిన నౌక విన్యాసాల్లో పాల్గొని తిరిగి వెళుతున్న ఇరాన్ యుద్ధ నౌకను అమెరికా ముంచివేసిన విషయం తెలిసిందే. విశాఖలో జరిగిన విన్యాసాల్లో పాల్గొన్న ఈ నౌక శ్రీలంక సమీపానికి చేరుకుంది. అప్పటికే అమెరికా, ఇజ్రాయెల్‌తో ఇరాన్ యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో... ఐరిస్ దేనా అనే ఈ యుద్ధ నౌకపై అమెరికా దాడి చేసింది.ఈ దాడిని భారత అతిథిపై జరిగిన దాడిగా ఇరాన్ మంత్రి అభివర్ణించగా, భారత ప్రభుత్వ వర్గాలు దీనిని కొట్టిపారేశాయి. ఐరిస్ దేనా మీద దాడిపై ఇరాన్ - మిగతా 2 లో




## తిరుపతిలో కవిత నోట
# 'జై ఆంధ్ర' నినాదం

- తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన కవిత
- రేణిగుంట విమానాశ్రయంలో జై ఆంధ్ర అంటూ నినాదం
- తన పార్టీకి స్వామి వారి ఆశీస్సులు ఉంటాయని నమ్ముతున్నానని వ్యాఖ్య

## సమస్యలకు సైనిక చర్యలు
# పరిష్కారం కాదు

- యుద్ధాలకు ముగింపు పలకాలి
- భారత ప్రధానమంత్రి మోదీ
- సైనిక చర్యలతో సమస్యలకు పరిష్కారం రాదన్న ప్రధాని
- శాంతి, సంభాషణ, రాజనీతికే భారత్ ప్రాధాన్యం
- ఫిన్లాండ్‌తో డిజిటల్, సస్టైనబిలిటీ రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యం
- ఈ ఏడాది వరల్డ్ సర్క్యులర్ ఎకానమీ ఫోరమ్‌ను భారత్‌లో ఫిన్లాండ్‌తో కలిసి నిర్వహించనున్నట్టు ప్రకటించారు



**, ఢిల్లీ, మార్చి 05:** ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధాలు,భద్రతా ఉద్రిక్తతల నేపథ్యంలో శాంతి, సంభాషణలద్వారానే సమస్యలకు పరిష్కారం సాధ్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ నుంచి పశ్చిమాసియా వరకు అనేకప్రాంతాల్లో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయని,సైనిక చర్యలకన్నా చర్చలు, రాజనీతే శాశ్వతపరిష్కారమని అన్నారు. - మిగతా 2 లో




## జగన్ జీతం తీసుకోవడం లేదు

- స్పీకర్ అయ్యన్నపాత్రుడు
- వైసీపీ ఎమ్మెల్యేలు సభకు హాజరు కాకపోవడంపై అయ్యన్నపాత్రుడు అసహనం
- గవర్నర్ ప్రసంగం రోజున సభలో కాసేపు ఉన్నంత మాత్రాన అది పూర్తి హాజరు కాదని వ్యాఖ్య
- వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వడం సాధ్యం కాదన్న స్పీకర్

## 'వందేళ్లకు పైబడిన చెట్లు కొట్టేయడం
# ఆవేదన కలిగిస్తోంది'



- ప్రత్యేక పాలసీ తీసుకొస్తామన్న పవన్
- కొట్టేసిన చెట్లను మళ్లీ తిరిగి నాటేలా పాలసీని రూపొందిస్తామన్న పవన్ కల్యాణ్
- సామాజిక బాధ్యత కింద పర్యావరణ పరిరక్షణకు చర్యలు చేపడతామని హామీ

రాష్ట్రంలో 3 వేల గ్రామాల్లో తాగునీటి సమస్య ఉన్నట్లు గుర్తించడంతో పాటు దాని పరిష్కారానికి చర్యలు చేపట్టామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. పంచాయతీరాజ్ శాఖకు రూ.15,485 కోట్లు, గ్రామీణాభివృద్ధిశాఖ రూ.11,217 కోట్లు, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలకు రూ.713 కోట్లు బడ్జెట్ గ్రాంట్ల - మిగతా 2 లో

## శంకుస్థాపన చేసింది నేనే
# పూర్తి చేసి నీళ్లిచ్చేది నేనే

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- వెలిగొండకు శంకుస్థాపన చేసింది నేనే పూర్తి చేసి నీళ్లిచ్చేది నేనే
- వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 30 ఏళ్లు పూర్తి
- నాడు ప్రకాశం ప్రజల కష్టాలు చూడలేకే ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టానన్న సీఎం
- ఈ ఏడాది జులై నాటికి తొలి దశ పనులు పూర్తి చేసి కృష్ణా జలాలు అందిస్తాం
- 2027-28 నాటికి వెలిగొండ ఫేజ్-2 పనులు కూడా పూర్తి చేస్తామని వెల్లడి
- గత ప్రభుత్వం ప్రాజెక్టును పూర్తి చేయకుండానే ప్రారంభోత్సవం చేసిందని విమర్శ



వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి సరిగ్గా 30 ఏళ్లు పూర్తయ్యింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "వెలిగొండకు శంకుస్థాపన చేసింది నేనే... పూర్తి చేసి నీళ్లు ఇచ్చేది నేనే" అని ఆయన స్పష్టమైన ప్రకటన చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా రైతాంగం చిరకాల వాంఛ అయిన ఈ ప్రాజెక్టు పనుల పురోగతిని, భవిష్యత్ కార్యాచరణను ఆయన ప్రజలతో పంచుకున్నారు. 1996 మార్చి 5వ తేదీ తనకు ఇంకా స్పష్టంగా గుర్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. ఆనాడు ఉమ్మడి ప్రకాశం - మిగతా 2 లో

Crime News ది క్రైమ్ న్యూస్ తెలుగు దినపత్రిక



# పశ్చిమాసియా మంటలు!



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహూల బాధ్యతారహిత చర్యతో ఒక్కసారిగా పశ్చిమాసియా నిప్పులకొలిమైంది. శనివారం ఉదయం ఒక పథకం ప్రకారం ఇజ్రాయెల్, అమెరికా సైనిక బలగాలు ఇరాన్ రాజధాని టెహ్రాన్ సహా అనేక నగరాలు, పట్టణాలపై బాంబులతో, క్షిపణులతో విరుచుకుపడి ఆరంభంలోనే ఇరాన్ మత నాయకుడు అయతుల్లా అలీ ఖమేనీతోపాటు ఆయనతో చర్చిస్తున్న కీలకమంత్రులు, రక్షణరంగ బాధ్యులతో సహా దాదాపు 30 మందిని హత మార్చాయి. పర్యవసానంగా యుద్ధం ఆరంభమైన మూడో రోజుకే ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియా దేశాలన్నీ భగ్గున మండుతున్నాయి. అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా సాగుతున్న ఈ దాడులతో కోట్లాదిమంది ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టు కుని ఉన్నారు. మంగళవారం విమాన రాకపోకలు మొదలెడతామని దుబాయ్ అంటు న్నది. సాధ్యాసాధ్యాలపై సంశయాలున్నాయి. సాధారణంగా యుద్ధం తొలి దశలో దేశాధినేతలు, ఇతర కీలక బాధ్యుల జోలికి పోరు. చర్చలకు రప్పించటం, రాజీ తప్ప మరే మార్గమూ లేదన్న అభిప్రాయం కలిగించడం దీని వెనకుండే వ్యూహం. కానీ ట్రంప్, నెతన్యాహూల దుందుడుకుతనం ఆ అవ కాశానికి శాశ్వతంగా తలుపులు మూసింది. అందుకే యుద్ధం ఎడతెగకుండా సాగుతుందన్న అభిప్రాయం బలపడుతోంది. బాలలపై లైంగిక నేరాలకు పాల్పడ్డ ఎప్‌స్టీన్‌తో ఉన్న నీతిబాహ్య సంబంధాలు బట్టబయలు కావటం, స్వీయ తప్పిదాలతో అమెరికా ఆర్థిక వ్యవస్థ దివాలా స్థితికి చేరుకుని సాధారణ ప్రజానీకం దుర్భరమైన స్థితిలో బతుకీడ్వటంవంటి పరిణామాల నేపథ్యంలో వచ్చే నవంబర్ మధ్యంతర ఎన్నికల్లో ఓటమి ఖాయమని తెలిసి ట్రంప్ ఈ దుస్సాహసానికి తెగించారు. అటు పీకల్లోతు అవినీతి ఆరోపణల్లో కూరుకుపోయి పదవీభ్రష్టత్వం, జైలు తప్పవని బెంగటిల్లుతున్న నెతన్యాహూ సరిజోడీ అయ్యారు. ఇద్దరికిద్దరూ ప్రపంచాన్ని ప్రమాదపుటంచుల్లోకి నెట్టారు. అంతక్రితం మాటెలా ఉన్నా పశ్చిమాసియాకు సంబంధించి అమెరికా మూడున్నర దశాబ్దాలుగా కట్టుకథలతో కాలక్షేపం చేస్తోంది. అకారణంగా దాడులకు దిగుతూ, జనహననానికి పాల్పడుతూ తప్పుడు సాకులు వెదుకుతోంది. మొదట ఇరాక్‌కువైట్‌ల మధ్య చిచ్చురగిల్చి, ఆ తర్వాత ఇరాక్‌ను అదుపు చేయడానికంటూ 1990–91లో 'ఆపరేషన్ డిజర్ట్ స్టార్మ్' పేరిట అమెరికా విరుచుకుపడింది. కనీసం అప్పుడు భద్రతా మండలి అనుమతి తీసుకుంది. 35 దేశాలను తోడుతెచ్చుకుంది. అసత్యాలే చెప్పినా దేశ ప్రజలనుద్దేశించి సీనియర్ బుష్ నాలుగు దఫాలు ప్రసంగించారు. కానీ చివరకు అదంతా అమెరికా మాయోపాయం వల్లే జరిగిందని ఆలస్యంగా గ్రహించిన చాలా దేశాలు సీనియర్ బుష్ కుమారుడు జార్జి డబ్ల్యు బుష్ ఆధ్వర్యంలో సాగిన 2003 నాటి 'ఆపరేషన్ ఇరాకీ ఫ్రీడమ్' యుద్ధానికి మొహం చాటేశాయి. 'జీవ రసాయన ఆయుధాల' సాకుతో జరిపిన ఆ యుద్ధానికి బ్రిటన్, పోలెండ్, ఆస్ట్రేలియాలు మాత్రమే సహకరించాయి. భద్రతామండలి ఆమోదం దక్కలేదు. 2015 నాటికి 'జీవ రసాయన ఆయుధాలు' కూడా బూటకమని తేలింది.అందుకే కావొచ్చు... ట్రంప్ భద్రతామండలి సంగతలా ఉంచి, కనీసం చట్ట ప్రకారం అమెరికా ప్రతినిధుల సభ అనుమతి సైతం తీసుకోకుండా ఇప్పుడు చిచ్చు రగిల్చారు. ప్రపంచంలో జరిగే ఏ యుద్ధంలోనూ తలదూర్చబోనని హామీ ఇచ్చి ట్రంప్ గద్దెనెక్కారు. తీరా అందుకు విరుద్ధమైన పోకడలుపోతున్నారు. వాస్తవానికి అమెరికాఇరాన్‌లు ఒప్పందానికి చేరువలోవున్నాయని మధ్యవర్తి ఒమన్ ప్రకటించింది. కానీ 24 గంటలు గడవకుండానే ఏకపక్షంగా ట్రంప్ ఈ దుస్సాహసానికి తెగబడ్డారు.ఇరాన్‌తో స్నేహం నటిస్తూనే సౌదీ ద్రోహం చేసిందనీ, ఖమేనీపై దాడి వెనక దాని పాత్ర ఉన్నదనీ మీడియా కథనం. తమ సైనిక స్థావరాలుంటే ఇరుగుపొరుగు కన్నెత్తి చూడరని చెబుతూ 80వ దశకం నుంచి గల్ఫ్ దేశాలన్నిటా అమెరికా వాటిని నెలకొల్పింది. ఇరాన్ ప్రతీకార దాడులు అదంతా భ్రమగా తేల్చాయి. ఇప్పుడు హోర్ముజ్ జలసంధి మూతబడింది. ట్రంప్ నెతన్యాహూ ద్వయం కదిలించిన ఈ తేనెతుట్టె ఇంకెన్ని పరిణామాలకు దారి తీస్తుందో,ఎంత జన నష్టానికీ, విధ్వంసానికీ కారణమవుతుందో చూడాల్సి ఉంది.

# గోదావరి పుష్కరాల కోసం తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ

**మొదటిపేజీ తరువాయి** –ప్రాంతాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశాలకు పిలవనున్నారు. త్వరలోనే కమిటీ సమావేశమై సిఫార్సులను అందజేయనుంది.2027 జూలై 23న గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈసారి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ కోరాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో సుమారు 560 కిలోమీటర్ల మేర గోదావరి ప్రవహిస్తుండటంతో దాదాపు 74 ఘాట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయి. ముఖ్యంగా బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలం ఆలయాల వద్ద రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో అక్కడ ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం సూచించారు.పుష్కరాల ఏర్పాట్లు తాత్కాలికంగా కాకుండా, శాశ్వత ప్రాతిపదికన ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఆలయాల అభివృద్ధి, పర్మనెంట్ పుష్కర ఘాట్లు, రోడ్లు, వసతి సముదాయాలు నిర్మించాలని ఆదేశించారు. రోజుకు రెండు లక్షల మంది భక్తులు వచ్చినా ఇబ్బంది లేకుండా ట్రాఫిక్, పార్కింగ్, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# తెలంగాణలో భానుడి భగభగ

**మొదటిపేజీ తరువాయి** –తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగతో పగటిపూట ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. మార్చి మొదటి వారంలోనే ఎండలు తీవ్రస్థాయికి చేరుకుంటున్నాయి. గురువారం ములుగు జిల్లా మంగపేటలో అత్యధికంగా 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్, ఖమ్మం, జగిత్యాలలో 38.9 డిగ్రీలు, మంచిర్యాలలో 38.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వృద్ధులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ములుగు, ఆదిలాబాద్, జగిత్యాల, ఖమ్మం, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, కుమురంభీమ్, నాగర్ కర్నూలు, నిజామాబాద్ తదితర జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, సిద్దిపేట తదితర జిల్లాల్లో 37 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

# తిరుపతిలో కవిత నోట 'జై ఆంధ్ర' నినాదం

**మొదటిపేజీ తరువాయి** –తెలంగాణ రాజకీయాల్లో తనకంటూ ఒక నూతన ప్రస్థానాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్న కల్వకుంట్ల కవిత తిరుపతి పర్యటనలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రెండు రాష్ట్రాల్లోనూ చర్చనీయాంశంగా మారాయి. కొత్త పార్టీని ప్రకటించబోతున్నట్లు ఇప్పటికే సంకేతాలిచ్చిన ఆమె... తిరుమల శ్రీవారి మొక్కు తీర్చుకోవడానికి కుటుంబ సభ్యులు, జాగృతి నాయకులతో కలిసి తిరుపతికి చేరుకున్నారు.రేణిగుంట విమానాశ్రయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్న సమయంలో ఆమె 'జై ఆంధ్ర' అని నినాదం చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. తన రాక సందర్భంగా ఏపీలోని శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికారని కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో తాము ప్రారంభించబోతున్న రాజకీయ పార్టీకి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆశీస్సులు ఉంటాయని నమ్ముతున్నానని అన్నారు.మరోవైపు, తనను ఇబ్బంది పెట్టిన కేసుల నుంచి కోర్టు క్లీన్ చిట్ ఇవ్వడంపై కవిత హర్షం వ్యక్తం చేశారు. సత్యం తన వైపు ఉన్నందునే దైవకృపతో కేసుల నుంచి విముక్తి లభించిందని, ఆ మొక్కు తీర్చుకునేందుకే అలిపిరి నుంచి కాలినడకన తిరుమలకు వెళుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా తాను స్థాపించబోయే కొత్త రాజకీయ పార్టీకి శ్రీవారి ఆశీస్సులు ఉంటాయని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ అస్తిత్వం ప్రాతిపదికగా తన రాజకీయ ప్రయాణం ఉంటుందని చెబుతున్న కవిత, ఏపీలో 'జై ఆంధ్ర' అనడం వెనుక వ్యూహాత్మక కారణాలు ఏమైనా ఉన్నాయా అనే చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది.ముఖ్యంగా హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న ఏపీ సెటిలర్ల ఓట్లు ఏ ఎన్నికల్లోనైనా కీలకంగా మారుతుంటాయి. ఈ నేపథ్యంలో, వారిని ఆకట్టుకోవడానికి కవిత ఈ నినాదాన్ని వాడుకున్నారా? అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఆమె కుటుంబ సభ్యులతో కలిసి అలిపిరి మెట్ల మార్గం ద్వారా తిరుమలకు వెళుతున్నారు. రేపు ఉదయం స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ పర్యటన ముగిసిన వెంటనే తన కొత్త పార్టీ పేరు మరియు విధివిధానాలను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

# శంకుస్థాపన చేసింది నేనే పూర్తి చేసి నీళ్లిచ్చేది నేనే

**మొదటిపేజీ తరువాయి** – జిల్లాలోని పశ్చిమ ప్రాంతం తీవ్ర కరవు కాటకాలతో, కనీసం తాగడానికి నీళ్లు లేక అల్లాడుతున్న పరిస్థితి ఉందన్నారు. ఆ ప్రజల కష్టాలు తీర్చేందుకు 30 ఏళ్ల క్రితం ముఖ్యమంత్రిగా తానే ఈ ప్రాజెక్టుకు తొలి అడుగు వేశానని గుర్తుచేసుకున్నారు. శ్రీశైలం జలాశయం ఫోర్‌షోర్ నుంచి 43.50 టీఎంసీల నీటిని మళ్లించి... ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని 4.38 లక్షల ఎకరాలకు సాగునీరు, 15 లక్షల మందికి తాగునీరు అందించాలనే బృహత్తర లక్ష్యంతో నాడు వెలిగొండకు భూమిపూజ చేశామని తెలిపారు.అయితే, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి 2014–19 మధ్య తమ ప్రభుత్వ హయాంలో రూ.1,414 కోట్లు ఖర్చు చేసి పనులను వేగవంతం చేశామన్నారు. కానీ, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం అరకొర పనులతో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, ప్రాజెక్టు పూర్తి కాకుండానే ప్రారంభోత్సవాలంటూ



ప్రజలను మోసం చేసి నవ్వులపాలైందని విమర్శించారు.2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెలిగొండ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చామని చంద్రబాబు తెలిపారు. గతంలో పెండింగ్ ఉన్న రూ.140 కోట్ల బిల్లులను వెంటనే క్లియర్ చేశామని, ప్రాజెక్టు నిర్మాణంపై ఇప్పటివరకు రూ.585 కోట్లు ఖర్చు చేశామని వివరించారు. ప్రస్తుతం పనులు శరవేగంగా జరుగుతున్నాయని, హెడ్ రెగ్యులేటర్‌కు సంబంధించి 2,200 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. అలాగే రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులు చురుగ్గా సాగుతున్నాయని పేర్కొన్నారు.రైతుల కలను సాకారం చేసే దిశగా అడుగులు వేస్తున్నామని, ఈ ఏడాది (2026) జులై నాటికి వెలిగొండ తొలి దశ (ఫేజ్–1) పనులు పూర్తి చేసి కృష్ణా జలాలను తీసుకొస్తామని సీఎం హామీ ఇచ్చారు. అలాగే 2027–28 నాటికి ఫేజ్–2 నిర్మాణం కూడా పూర్తి చేస్తామన్నారు. కరవు ప్రాంతంలో ప్రతి ఎకరానికి నీళ్లిచ్చి, హార్టికల్చర్ సాగును ప్రోత్సహించి రైతన్నల జీవితాల్లో వెలుగులు నింపుతామని చంద్రబాబు స్పష్టం చేశారు.

# 'వందేళ్లకు పైబడిన చెట్లు కొట్టేయడం ఆవేదన కలిగిస్తోంది'

**మొదటిపేజీ తరువాయి** – కోసం అసెంబ్లీలో పవన్ కల్యాణ్ ప్రతిపాదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణమూర్తి, పంచకర్ల రమేశ్ మాట్లాడారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, అటవీశాఖల్లో పవన్ కల్యాణ్ తీసుకొచ్చిన మార్పులు, జరుగుతున్న అభివృద్ధి గురించి వారి వివరించారు. కొన్ని సూచనలు చేశారు.రీ లొకేషన్ కోసం ప్రత్యేక పాలసీ: ఆ తర్వాత రోడ్ల విస్తరణ సమయంలో అడ్డంగా ఉన్నాయంటూ వందేళ్లకు పైబడిన చెట్లను కొట్టేయడం ఆవేదన కలిగిస్తోందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అసెంబ్లీలో చర్చ సందర్భంగా ప్రస్తావించారు. వృక్షాలను కొట్టేయకుండా వేరే దగ్గర వాటిని మళ్లీ నాటితే చిగురిస్తాయని ఈ విధంగా తన నియోజకవర్గంలో చేశామని తన అనుభవాన్ని పంచుకున్నారు. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ రహదారుల విస్తరణ కోసం వందేళ్లకు పైగా వయసున్న వృక్షాలు తొలగించాల్సి రావటం తనను బాధిస్తుందన్నారు. అందుకే వాటిని సురక్షితంగా వేరే ప్రాంతానికి తరలించేందుకు ప్రత్యేక పాలసీ తీసుకు రానున్నట్లు వెల్లడించారు.వందల ఏళ్ల వయసున్న చెట్లను తొలగించడం నాకు కూడా చాలా బాధగా అనిపిస్తుంది. రోడ్డు పునరుద్ధరణలో అటువంటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు చేపడతాం. గౌరవ సభ్యులు ప్రస్తావించిన జిల్లా పరిషత్‌ల ఏర్పాటు వచ్చే ఎన్నికల నాటికి పూర్తి చేస్తాం. అలాగే మొక్కలకు జియో టాగ్‌లు పెట్టే ఏర్పాటు చేస్తున్నాం. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ దిశగా తీసుకునే చర్యల గురించి పూర్తి వివరాలు మీకు తెలియజేస్తాం.వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి: నెలరోజుల్లోనే దీనిపై సానుకూల నిర్ణయం వెలువడుతుందన్నారు. స్థానిక ఎన్నికల లోపే కొత్త జిల్లాల్లో జిల్లా పరిషత్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. మొక్కలు నాటిన తర్వాత వాటి సంరక్షణపైన కూడా



దృష్టి పెడతామని అన్నారు. జియో ట్యాగింగ్ ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పారు.

# జగన్ జీతం తీసుకోవడం లేదు



**మొదటిపేజీ తరువాయి** – ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాలకు వైసీపీ ఎమ్మెల్యేలు గైర్హాజరవుతుండటంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్రంగా స్పందించారు. ఈరోజు అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యల గురించి గళం విప్పుతారని ఓట్లు వేసి గెలిపిస్తే, సభకు రాకుండా పారిపోవడం ప్రజాస్వామ్యాన్ని పరిహసించడమేనని మండిపడ్డారు. సభకు హాజరుకాకుండా కేవలం బయట ఉంటూ జీతభత్యాలు తీసుకోవడం నైతికంగా సరికాదని అన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలంతా జీతాలు తీసుకుంటున్నారని, ఆ పార్టీ అధినేత జగన్ మాత్రం జీతం తీసుకోవడం లేదని చెప్పారు.కేవలం గవర్నర్ ప్రసంగం రోజున వచ్చి కాసేపు నిరసన తెలిపి వెళ్లినంత మాత్రాన అది పూర్తిస్థాయి హాజరు అనిపించుకోదని స్పీకర్ స్పష్టం చేశారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం వరుసగా 65 రోజుల పాటు సభకు అనుమతి లేకుండా గైర్హాజరైతే ఆ సభ్యులపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని, వారికి నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే ప్రజా ప్రతినిధులను 'రీకాల్' చేసే హక్కు ప్రజలకు ఉండాలని, దీనిపై చట్ట సవరణలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమస్య కేవలం ఏపీకే పరిమితం కాదని, దేశవ్యాప్తంగా చట్టసభల గౌరవాన్ని కాపాడటానికి లోక్‌సభ స్పీకర్‌ను కలిసి చర్చిస్తానని తెలిపారు.ప్రస్తుతం అసెంబ్లీలో ప్రతి ఎమ్మెల్యే సీటు వద్ద ఏర్పాటు చేసిన ఏఐ ఆధారిత ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా సభ్యుల హాజరును కచ్చితంగా నమోదు చేస్తున్నామని, దీని ద్వారా ఎవరు ఎంతసేపు సభలో ఉన్నారో రికార్డు అవుతుందని స్పీకర్ వివరించారు. నిబంధనల ప్రకారం కనీసం 10 శాతం సీట్లు (18 మంది ఎమ్మెల్యేలు) ఉన్న పార్టీకి మాత్రమే ప్రతిపక్ష హోదా లభిస్తుందని, కేవలం 11 సీట్లు ఉన్న వైసీపీకి ఆ హోదా ఇవ్వడం సాధ్యం కాదని అయ్యన్న పాత్రుడు మరోసారి తేల్చిచెప్పారు.

# రాజ్యసభ బరిలో కాంగ్రెస్

**మొదటిపేజీ తరువాయి** – మంత్రి డి. శ్రీధర్ బాబు నాయకత్వంలో వీరు తెలంగాణ అసెంబ్లీలో రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డికి తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు.అంతకుముందు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఈ ఇద్దరి పేర్లను అధికారి కంగా ప్రకటించింది. జాతీయ స్థాయిలో పార్టీకి న్యాయపరమైన అంశాల్లో కీలకంగా వ్యవహరిస్తున్న సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీకి కాంగ్రెస్ అధిష్ఠానం మరోసారి అవకాశం కల్పించింది. ఆయన వాగ్ధాటి, పార్లమెంటులో చురుకైన పాత్ర పార్టీకి ఆస్తిగా భావిస్తోంది. ఇక, రెండో అభ్యర్థిగా పలువురు సీనియర్ నేతల పేర్లు ప్రచారంలో ఉన్నప్పటికీ, అధిష్ఠానం మాత్రం సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, ఆయన సలహాదారుగా ఉన్న వేం నరేందర్ రెడ్డి వైపు మొగ్గు చూపింది. ప్రస్తుతం సిట్టింగ్ సభ్యులుగా ఉన్న అభిషేక్ మను



సింఘ్వీ, కేఆర్ సురేశ్ రెడ్డిల పదవీకాలం ఏప్రిల్ 9తో ముగియను ండటంతో ఈ ఎన్నికలు అనివార్యమయ్యాయి. 2024లో కాంగ్రెస్‌లో చేరిన కె. కేశవరావు రాజీనామాతో ఖాళీ అయిన స్థానానికి సింఘ్వీ ఎన్నికైన విషయం తెలిసిందే. ఇక, కేఆర్ సురేశ్ రెడ్డి ప్రస్తుతం బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతగా ఉన్నారు.ఈ నెల 16న రాజ్యసభ ఎన్నికల పోలింగ్ జరగనుండగా, నామినేషన్ల దాఖలుకు ఇవాళే చివరి రోజు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపకపోవడంతో కాంగ్రెస్ అభ్యర్థులు ఇద్దరూ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. 119 మంది సభ్యులున్న తెలంగాణ అసెంబ్లీలో రెండు స్థానాలను గెలుచుకోవడానికి అవసరమైన సంఖ్యాబలం అధికార కాంగ్రెస్ పార్టీకి ఉంది. కాంగ్రెస్‌కు 66 మంది ఎమ్మెల్యేలు ఉండగా, మిత్ర పక్షం సీపీఐకి ఒక సభ్యుడు ఉన్నారు. కాంగ్రెస్‌కు మిత్రపక్షంగా భావించే ఎంఐఎంకు ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. మరోవైపు బీఆర్ ఎస్‌కు అధికారికంగా 37 మంది సభ్యులు ఉన్నప్పటికీ, వారిలో దాదాపు 10 మంది 2024లోనే కాంగ్రెస్‌కు మద్దతు పలికారు. బీజేపీకి 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ సంఖ్యాబలం దృష్ట్యా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు లాంఛనప్రా యమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# 'భారత అతిథి నౌక'పై అమెరికా దాడి చేసింది!

**మొదటిపేజీ తరువాయి** –

విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ స్పందిస్తూ, ఇరాన్ తీరానికి సుమారు రెండు వేల కిలోమీటర్ల దూరంలో సముద్రంలో అమెరికా దారుణానికి పాల్పడిందని అన్నారు. తమ దేశానికి చెందిన ఈ నౌకను అన్యాయంగా పేల్చివేశారని మండిపడ్డారు. 130 మంది సిబ్బందితో ఉన్న భారతీయ నౌకాదళ అతిథిని అంతర్జాతీయ జలాల్లో ఎలాంటి హెచ్చరికలు లేకుండా పేల్చివేశారని ఆరోపించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు.ఇరాన్‌కు చెందిన ఈ నౌకను 'భారత నావికాదళ అతిథి' అని ఇరాన్ మంత్రి పేర్కొనడం పట్ల భారత అధికార వర్గాలు స్పందించినట్లు ఇంగ్లీష్ మీడియాలో కథనాలు వచ్చాయి. ఇది దురదృష్టకర సంఘటన అయితే ఈ యుద్ధ నౌక ఆపద సమయంలో తమ సహాయం కోరలేదని వెల్లడించాయి. ఫిబ్రవరి 16 నుంచి 25 వరకు విశాఖలో జరిగిన ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూలో ఇరాన్‌కు చెందిన ఐరిస్ దేనా పాల్గొన్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. ఆ తర్వాత ఆ నౌక ఇక్కడి నుంచి బయలుదేరి వెళ్లిందని, ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించిందని గుర్తు చేశాయి.ఫిబ్రవరి 25న ఈ ఓడ తిరిగి బయలుదేరి భారత సముద్ర జలాలను దాటి అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించిందని అధికారిక వర్గాలు వెల్లడించినట్లు ఇంగ్లీష్ మీడియాలో కథనాలు వచ్చాయి.

ఫిబ్రవరి 16 నుండి 25 వరకు మాత్రమే ఆ నౌక భారత అతిథి అని, అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించిందని ఆ వర్గాలు తెలిపాయి. అదే సమయంలో ప్రమాదక సమయంలో ఆ నౌక ఎలాంటి సహాయాన్ని కోరలేదని వెల్లడించాయి.

# సమస్యలకు సైనిక చర్యలు పరిష్కారం కాదు

**మొదటిపేజీ తరువాయి** – ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో గురువారం ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో కలిసి నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రస్తుతం ప్రపంచం అస్థిరత, అనిశ్చితి దశలో ఉంది. ఉక్రెయిన్ నుంచి పశ్చిమాసియా వరకు అనేక ప్రాంతాల్లో ఘర్షణలు కొనసాగుతున్నాయి. చట్టపరమైన వ్యవస్థ, సంభాషణ, రాజనీతిపై భారత్, ఫిన్లాండ్ నమ్మకం ఉంచుతున్నాయి" అని తెలిపారు.ఏ సమస్యకూ సైనిక ఘర్షణలతో పరిష్కారం రాదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ యుద్ధమైనా, పశ్చిమాసియా సంక్షోభమైనా వీలైనంత త్వరగా ముగియాలని, శాంతి నెలకొల్పే ప్రతి ప్రయత్నానికి భారత్ మద్దతు ఇస్తుందని మోదీ తెలిపారు. అంతర్జాతీయ చట్టాలు, పరస్పర గౌరవం, శాంతియుత జీవనం ఆధారంగా పరిష్కారాలు కనుగొనాలని సూచించారు ప్రధాని.అదే సమయంలో భారత్ ఫిన్లాండ్ ద్వైపాక్షిక సంబంధాలను కొత్త దశకు తీసుకెళ్తున్నట్టు వెల్లడించారు మోదీ. డిజిటలైజేషన్, సస్టైనబిలిటీ రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 6జీ టెలికాం, క్లీన్ ఎనర్జీ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి అత్యాధునిక రంగాల్లో కలిసి పనిచేయనున్నట్టు



తెలిపారు. ఆ భాగస్వామ్యం రెండు దేశాల మధ్య సాంకేతిక, ఆర్థిక సహకారానికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు.వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక మార్పిడి పెరగడానికి తాజా ఒప్పందాలు దోహదపడతాయని ప్రధాని పేర్కొన్నారు. ఫిన్లాండ్ కంపెనీలు భారత అభివృద్ధిలో ఇప్పటికే కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. ముఖ్యంగా నోకియా మొబైల్ ఫోన్లు, టెలికాం నెట్‌వర్క్‌లు కోట్లాది భారతీయులను అనుసంధానించాయని చెప్పారు. అదేవిధంగా ఫిన్లాండ్ ఆర్కిటెక్ట్‌ల సహకారంతో చెనాబ్ నది పై ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన నిర్మించామని వివరించారు. అసోంలోని నుమాలిగఢ్‌లో బాంబూ నుంచి బయోఇథనాల్ తయారు చేసే అతిపెద్ద రిఫైనరీని కూడా రెండు దేశాల భాగస్వామ్యంతో నిర్మించామని తెలిపారు. ఇవి గ్రీన్ టెక్నాలజీ రంగంలో సహకారానికి నిదర్శనాలని చెప్పారు.పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఈ ఏడాది వరల్డ్ సర్క్యులర్ ఎకానమీ ఫోరమ్‌ను భారత్‌లో ఫిన్లాండ్‌తో కలిసి నిర్వహించనున్నట్టు ప్రకటించారు. దీని ద్వారా సస్టైనబిలిటీపై కొత్త ఆలోచనలు, పెట్టుబడులు ఆకర్షించవచ్చని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ సవాళ్లను ఎదుర్కోవాలంటే గ్లోబల్ సంస్థల్లో సంస్కరణలు అత్యవసరమని కూడా ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లో నిర్మూలించేందుకు దేశాలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు.ఫిన్లాండ్ అధ్యక్షుడు స్టబ్ కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ వ్యవస్థ మార్పు దశలో ఉందని, గ్లోబల్ సౌత్ దేశాలు భవిష్యత్ దిశను నిర్ణయిస్తాయని తెలిపారు. భారత్‌కు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించాలంటూ బహిరంగ మద్దతు ప్రకటించారు. ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో భారత్‌కు స్థానం అత్యంత అవసరమని అన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

## కలెక్టర్ ప్రతిమా సింగ్

**, మెదక్ జిల్లా:** మార్చి 6వ తేదీ నుంచి రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మక ంగా చేపట్టనున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజాపాలన... ప్రగతి ప్రణాళికలు కార్యాచరణ అమలుపై రెవెన్యూ, పంచాయతీరాజ్, ప్రణాళిక, ఇరిగేషన్, హోం, రవాణా, వ్యవసాయం, ఉద్యానవన, విద్య, వైద్య, మహిళా శిశు సంక్షేమ, హౌసింగ్, తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అయిదు దశల్లో అమలు చేయనున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ క్షుణ్ణంగా వివరించారు. ఆయా శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించడం, సేవలను సమర్థవంతంగా అందించడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. మార్చి 6 నుంచి మార్చి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ అంశంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడిపొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృత ంగా చేపట్టాలని సూచించారు.ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 11 వరకు ఆరోగ్యం ఆరోగ్యకరమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తుల అంశంపై ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, గర్భిణీలు, చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు.ఏప్రిల్ 13 నుంచి ఏప్రిల్ 18 వరకు సురక్షితంగా చేరుకోండి కార్యక్రమం హోం, రవాణా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు.





రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు, హెల్మెట్‌సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 25 వరకు సంక్షేమం అంశంపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు స్థితిపై సమీక్షలు నిర్వహించి, లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 27 నుంచి మే 2 వరకు పిల్లల భద్రత , రక్షణ డ్రగ్స్‌కు నో కార్యక్రమం పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాల రూపంలో అమలు చేయబడుతుందని చెప్పారు. మే 4 నుంచి మే 9 వరకు రైతులు (వ్యవసాయం (అంశంపై వ్యవసాయ, రెవెన్యూ, నీటిపారుదల, విద్యుత్ శాఖలు సమన్వయంతో రైతులకు సాగు సలహాలు, ఎరువులువిత్తనాల లభ్యత, సాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ సరఫరా అంశాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మే 11 నుంచి మే 16 వరకు విద్య అంశంపై పాఠశాలల మౌలిక వసతులు, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, బోధన నాణ్యతపై సమీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు.మే 18 నుంచి మే 23 వరకు యువత, క్రీడలు అంశంపై క్రీడా పోటీలు, యువజనోత్సవాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు చేపట్టాలని సూచించారు. మే 25 నుంచి మే 30 వరకు మహిళలు అంశంపై మహిళా సాధికారత, స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం, రుణాల సద్వినియోగంపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జూన్ 1 నుంచి జూన్ 12 వరకు పర్యావరణం అంశంపై వృక్షారోపణ, ప్లాస్టిక్ నియంత్రణ, పచ్చదనం పెంపు కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. మార్చి 6 నుంచి 16 వరకు నిర్వహించనున్న పరిశుభ్రత కార్యక్రమాలపై ప్రత్యేక దిశానిర్దేశం చేస్తూ ప్రతి గ్రామం, మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, రహదారుల వెంట పిచ్చి మొక్కల తొలగింపు, చెత్త నిర్మూలన, తడిపొడి చెత్త వేరు సేకరణను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మున్సిపాలిటీలలో 100 శాతం పన్ను వసూళ్ల లక్ష్య సాధనకు చర్యలు తీసుకోవాలని అన్నారు . మహిళా సంఘాల రుణాల పంపిణీ లక్ష్యాలను పూర్తిగా సాధించాలని, తక్కువ వసూళ్లు ఉన్న మండలాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల స్థాపన, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, శ్రీనిధి రుణాల 100 శాతం వసూళ్లపై కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను నిరంతర పర్యవేక్షణలో ఉంచి వసతి గృహాల్లో భోజన నాణ్యత, పారిశుద్ధ్య పరిస్థితులను ప్రతిరోజూ తనిఖీ చేయాలని ఆదేశించారు. పాఠశాలల పర్యవేక్షణ పూర్తి బాధ్యత సంబంధిత అధికారులపైనే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాల పూర్తి వివరాలను రోజువారీ ప్రగతి నివేదికల రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా పురోగతి, సమస్యలు, తీసుకున్న చర్యలు తదితర వివరాలు సమగ్రంగా నివేదికలో పొందుపరచాలని సూచించారు. కార్యక్రమం అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, అదనపు ఎస్పీ మహేందర్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నే పురోగతికి సోపానం: మోహన్ రావు




**హైదరాబాద్:** ప్రశ్నించే స్ఫూర్తి, ఉత్సుకత శాస్త్రీయ పురోగతికి సోపానాలని బిట్స్ పిలాని-హైదరాబాదు బయోలాజికల్ సైన్సెస్ విభాగాధిపతి, సీనియర్ ప్రొఫెసర్ ఎమెరిటస్,హైదరాబాదులోని సెల్యులార్, మాలిక్యులర్ బయాలజీ కేంద్రం(సీసీఎంబీ) పూర్వ డైరెక్టర్ సీహెచ్. మోహన్ రావు అన్నారు.హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో జాతీయ సైన్స్‌దినోత్సవాన్ని గురువారం ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన కీలకోపన్యాసంచేశారు. సర్ సి.వి. రామన్ వారసత్వాన్ని ప్రతిబింబిస్తూ, భారతదేశ ం అపారమైన జ్ఞానం, ప్రతిభను కలిగి ఉన్నప్పటికీ, వాస్తవ ప్రపంచ సమస్యలకు జ్ఞానాన్ని అనుసంధానించడంలో విఫలమవుతున్నా మని ఆవేదన వెలిబుచ్చారు. పరిశీలన, విమర్శనాత్మక ఆలోచన, ఆవిష్కరణలను విద్యార్థులు పెంపొందించుకోవాలని ప్రోత్సహించారు. దేశం యొక్క శాస్త్రీయ వృద్ధికి అర్థవంతంగా దోహదపడటానికి పరిశోధన అవకాశాలు, ఫెలోషిప్ లు, డాక్టోరల్ అధ్యయనాలను చురుకుగా చేపట్టాలని డాక్టర్ మోహన్ రావు హితవు పలికారు. 'సైన్స్ లో భారతీయ మహిళలు వికసిత్ భారత్ ను ఉత్ప్రేరకపరచడం' అనే స్ఫూర్తిదాయకమైన ఇతివృత్తంతో, దేశ శాస్త్రీయ పురోగతిని రూపొందించడంలో పరివర్తనాత్మక పాత్ర పోషించిన మార్గదర్శక భారతీయ మహిళా శాస్త్రవేత్తల విశేష కృషిని గౌరవించేందుకు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.మొక్కల సైటోజెనెటిక్స్ లో తన మార్గదర్శక కృషికి పేరుగాంచిన ప్రముఖ వృక్షశాస్త్రజ్ఞురాలు ఎడవలేత్ కక్కట్ జానకి అమ్మాళ్; 19వ శతాబ్దంలో, సామాజిక అడ్డంకులను ఛేదించి మనదేశపు భారతదేశపు మొట్టమొదటి మహిళా వైద్యురాలిగా నిలిచిన ఆనందిబాయి గోపాల్ రావ్ జోషి; సేంద్రీయ రసాయన శాస్త్రానికి చేసిన అద్భుతమైన కృషికి భారతీయ విశ్వవిద్యాలయం నుంచి సైన్స్ డాక్టరేట్ పొందిన తొలి మహిళ అసిమా ఛటర్జీ; భారతదేశంలో వాతావరణం, వాతావరణ పరిశోధనలను గణనీయంగా అభివృద్ధి చేసిన అన్నా మణి వంటి విశిష్ట మహిళా శాస్త్రవేత్తలకు ఈ వేడుకలలో నివాళులర్పించారు. తొలుత, ప్రొఫెసర్ మోహన్ రావు గీతంలోని ప్రతిష్టాత్మక మూర్తి ల్యాబ్ (అనువాద చొరవలపై బహుళ విభాగ పరిశోధనా విభాగం)ను సందర్శించారు. సహకార పరిశోధన ద్వారా ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ సవాళ్లను పరిష్కరించే క్రాస్-డిసిప్లినరీ థింక్ ట్యాంక్ గా పనిచేయడం దీని లక్ష్యం. ఈ సందర్శనలో భాగంగా, డాక్టర్ మోహన్ రావు బయోటెక్నాలజీ, ఫుడ్ ఇంజనీరింగ్ లాబొరేటరీని కూడా ప్రారంభించారు. ఆ తరువాత లైఫ్ సైన్సెస్, కెమిస్ట్రీ, ఫార్మసీ విభాగాల అధ్యాపకులతో ముఖాముఖి చర్చించారు. ఈ కార్యక్రమంలో గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, గీతం విశిష్ట ఆచార్యులు డాక్టర్ ఎస్.చంద్రశేఖర్, డాక్టర్ బి.వి.ఆర్.టాటా, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు. సెయింట్ అన్స్, సెయింట్ జోసెఫ్, స్ఫూర్తి, ప్రగతి డిగ్రీ కళాశాలల నుంచి 500 మంది డిగ్రీ విద్యార్థులు ఈ జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. భారతదేశపు మార్గదర్శక మహిళా శాస్త్రవేత్తల వారసత్వాన్ని ప్రతిబింబించడానికి, అభివృద్ధి చెందిన, స్వావలంబన భారతదేశం యొక్క దార్శనికతకు దోహదపడటానికి, వారి నిబద్ధతను పునరుద్ఘాటించడానికి ఈ వేడుకలు విద్యార్థులకు ఒక శక్తివంతమైన వేదికను అందించాయి. స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రెజా వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.

# 'గాంధీ విగ్రహంపై దాడిచేసిన దుండగులను అరెస్ట్ చేయాలి'



**, మెదక్ జిల్లా:** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని తాతపాపన్‌పల్లిలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహంపై జరిగిన దాడిని ఖండిస్తూ గురువారం తూప్రాన్ పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయక లు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుల కోవూరి శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో సంఘ సభ్యులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకం ప్రకారమే దాడి జరిగిందా..? అనే కోణంలో విచారిస్తున్నారు. ఈ సందర్భంగా లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త మాట్లాడుతూ... దేశ ానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ విగ్రహంపై దాడి జరగడం సమాజాన్ని కలవరపరిచే ఘటన అని పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో కొన్ని ప్రాంతాల్లో మహాత్మా గాంధీ విగ్రహాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరుగుతున్న నేపథ్యంలో తాతపాపన్‌పల్లి ఘటన కూడా ఒక పథకం ప్రకారం జరిగి ఉండవచ్చనే అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ వంటి మహనీయుల విగ్రహాలపై దాడులు జరగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వారు పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని, దాడి చేసిన దుండగులను వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ఆర్యవైశ్య సంఘం నాయకులు అనంతరం తూప్రాన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి అధికారికంగా ఎస్సై జ్యోతికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. మహాత్మా గాంధీ విగ్రహంపై జరిగిన దాడికి పాల్పడిన నిందితులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు పల్లెర్ల రవీందర్ గుప్త, ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉప్పల నర్సింలు గుప్తా, ఆర్యవైశ్య మహాసభ జిల్లా నాయకులు బుక్క అశోక్, పల్లెర్ల బాలేష్ గుప్తా, పెద్దిగారి నగేష్ గుప్త, దేవత శ్రావణ్ కుమార్, బుక్క విజయ్ కుమార్, నేతి సాగర్, ఉప్పల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనులపై అన్నారంలో సోషల్ ఆడిట్



ర్,

**సూర్యాపేట జిల్లా:** తుంగతుర్తి మండలం అన్నారం గ్రామపంచా యతీలో 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీ పనులపై గురువారం సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఈ



కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ రీసెర్చ్ పర్సన్ బి.ప్రకాష్ ముఖ్య అతిథిగా ఎ ాజరయ్యారు. సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆడిట్లో పంచాయతీ సెక్రెటరీ రమేష్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. డిస్టిక్ రీ ఎర్చ్ పర్సన్ బి.ప్రకాష్ మాట్లాడుతూ.. ఉపాధి హామీ పనులు నిరంతరంగా చేపట్టాలని ఉపాధి హామీ కూలీలకు ఎ ని కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలియజేశారు. పనుల అమలు తీర ను పరిశీలించి, లోపాలను సరిదిద్దేందుకు ఈ ఆడిట్ చేపట్టారు.

# బాలికల భవిష్యత్ ఆరోగ్యానికి హెచ్‌పీవీ టీకా: డా.సురేష్ మ



**హబూబాబాద్ జిల్లా:** బాలికల భవిష్యత్ ఆరోగ్యం కోసం హెచ్‌పీవీ (హ్యూమన్ పాపి లోమా వైరస్) టీకా వేయించుకోవాల ని ఇనుగుర్తి మండల మెడికలాఫీసర్ డా.సురేష్ గురువారం ఒక ప్ర కటనలో తెలిపారు. హెచ్‌పివి అంటే హ్యూమన్ పాపిలోమా వైరస్ అని దీనివలన గర్భాశయ క్యాన్సర్ సోకే ప్రమాదం ఉంటుందని పేర్కొన్నారు. భవిష్య త్తులో బాలికలు ఆరోగ్యంగా ఉండడానికి హెచ్ పి వి టీకా వేసుకోవడం తప్పనిస ి అన్నారు. సంబంధితకి వ్యాక్సిన్ ను 14వ సం.పూర్తయి ఇంకా 15 సంవత్సరాలు పూర్తికాని బాలికలు, 90 రోజుల్లో పూర్తయ్యే వారు కూడా టీకా వేయించుకోవచ్చని సూచించారు. మార్చి 8 నుంచి మూడు నెలల పాటు పూర్తిగా ఉచితంగా సాధారణ టీకా దినాలలో పి.హెచ్.సి, ఆయుష్మాన్ మ ందిర్, సిహెచ్సి లలో వేస్తారని పేర్కొన్నారు. టీ కాను ఎడమ చేతి భుజంపై కండరానికి వేస్తారని తె లిపారు. సద్వినియోగం చేసుకుని విధంగా చూడాలని బాలికలకు వారి తల్లిదండ్రులకు సూచించారు.

# పూజా కార్యక్రమంలో పాల్గొన్న బండారి గంగాధర్

**, మెదక్ జిల్లా :** నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట్ మండలంలో శ్రీ శ్రీ శ్రీ విశ్వ యోగి విశ్వం జి మహారాజు వారి 82వ జన్మదినం పురస్కరించుకొని గూడూరు గ్రామంలో శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమలు నిర్వహించారు. శ్రీ దత్తాత్రేయ మహాస్వామి, షిరిడి సాయిబాబాదేవాలయంలో అంగరంగ వైభవంగా స్వామీజీ పంచయతనం, పాదాభిషేకం, అష్టోత్తర అర్చనలు, ప్రత్యేక హారతులు నిర్వహించారు. కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన మెదక్‌జిల్లా కాంగ్రెస్ నాయకులు, ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ దత్తాత్రేయ స్వామివారిని సాయిబాబాని దర్శించుకున్నారు. అలాగే మేడ్చల్ ఉమామహేశ్వరి ఫంక్షన్ హాల్ లో బంధుమిత్రుల కర్మకొండ, ప్రియాంక, గణేష్ పెళ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించార ు.





**, మెదక్ జిల్లా:** రామాయంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ (ఆర్) గ్రామానికి చెందిన నడిపోళ్ల రేఖయ్య ఇటీవల ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు వెంకుగారి రాజిరెడ్డి మృతుని కుటుంబానికి తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగా ఢ సానుభూతి తెలిపారు. ఇలాంటి కష్టసమయంలో సమాజం అంతా బాధిత కుటుంబానికి అండగా నిలవాలని ఆయ ఁన తెలిపారు. గ్రామస్తులు కూడా మృతుని కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేస్తూ, అవసరమైన సహాయం అందించేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లేశ ం, నరేష్, ఎల్లయ్య, యాదయ్య, నాగమల్లయ్య, రాములు, సునీల్ తదితరులు పాల్గొన్నారు .

# 'వేం'కు రాజ్యసభ ఖరారు.. కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**, మహబూబాబాద్ జిల్లా:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారు వేంనరేందర్ రెడ్డికి రాజ్యసభకు కాంగ్రెస్ పార్టీ ఖరారుచేయడంతో మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు,ఇనుగుర్తి మండల కేంద్రాలలో ఆ పార్టీ మండలశాఖ ఆధ్వర్యాలలో కాంగ్రెస్ శ్రేణులు గురువారం బాణాసంచా పేల్చి సంబరాలు జరుపు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఈప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మనప్రాంత నేతక ు రాజ్యసభ సభ్యుని కోసం కాంగ్రెస్‌పార్టీ ఖరారు చేయడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. నెల్లికుదురులో గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,హెచ్.వెంకటేశ్వర్లు, గుగులోత్ బాలాజీ నాయక్,సర్పంచ్ పులివెంకన్న, దేవేందర్ రెడ్డి, మధు,సాంబమూర్తి, గోగుల మల్లయ్య, పెరుమాండ్ల జగన్, బాబు, యాకన్న ఆగి రెడ్డి త దితరులు పాల్గొనగాఇనుగుర్తిలో సర్పంచి తమ్మడపల్లి కుమార్, కూరెల్లి సతీష్, బైరు అ శోక్ గౌడ్, బాబురావు, రాజేందర్‌రెడ్డి, కట్టయ్య, చెడపాక యాకయ్య, తుమ్మనపల్లి సతీష్, కదిర జ గన్, బైరు శ్రీనివాస్, మునిగంటి రాజు,రామాచారి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో మహిళా దినోత్సవ సంబరాలు



**భారత్ సమాచార్, మహబూబాబాద్ జిల్లా:** ఐసిడిఎస్ అంగన్వాడి నెల్లికుదురు సెక్టార్ సర్కిల్ మీటింగ్ లో మహిళా దినోత్సవం పురస్కరించుకొని ముందస్తుగా సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రం నెల్లికుదురు అంగన్వాడీ సెంటర్లో జరిగిన కార్యక్రమానికి ఐసిడిఎస్ సిడిపిఓ కమలాదేవి హాజరు కాగా ఆమెను సూపర్వైజర్లు మల్లేశ్వరి, సరిత మొక్కను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించా రు. అంతకుముందు సిడిపిఓ కమలాదేవి మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ తనదై న ముద్ర వేస్తూ దేశాభివృద్ధిలో కీలకంగా మారారని చెప్పారు. ఈ క్రమంలో అంగన్వాడీ టీచర్లుగా మీ వి ధులను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారని అభినందిస్తూ బహుమతులను అందజేశారు. వస్త్రాం తం డా పరిధి లాలు తండాకు చెందిన అంగన్వాడి టీచర్ తొట్ల వెంకటలక్ష్మి జానపద కళాకారిణిగా, క వయిత్రిగా రాణిస్తూ పలు వేదికలపై సన్మానాలు, అవార్డులు పొందుతున్నారని, ఇటీవల మహిళా క ీర్తిరత్న పురస్కారం అందుకో వడం పట్ల అభినందించారు. కార్యక్రమంలో సెక్టార్ కు చెందిన అంగన్వా డీ టీచర్లు పాల్గొన్నారు.

# ఆశాలకు ఉద్యోగ భద్రత కల్పించాలి: జల్లె జయరాజ్



**మహబూబాబాద్ జిల్లా:** ఆశావర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియూ మండలం కార్యదర్శి జల్లె జయరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆశా వర్కర్ల డే పురస్కరించుకుని గురువారంఆయన స్థానిక పిహెచ్సి ని సందర్శించి ఆశావర్కర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడ ుతూ.. దేశవ్యాప్తంగా 10 లక షలమంది ఆశా వర్కర్లు 20 ఏళ్లుగా ప్రజల ఆరోగ్య సంరక్షణ, సురక్షిత ప్రసవాలకు విశేష సేవలు అందిస్తున్నారని, ప్రభుత్వం వీరి సమస్యలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశాల యూని యన్ మండలాధ్యక్షురాలు ఎడ్ల స్వరూప, బి.సుజాత, జి.లలిత, మహేశ్వరి, బుజ్జి, ఎస్.సునీత, పి.విజయ, శోభ, జి.జ్యోతి, వి.సునీత, కే.మంజుల, జ్యోతి, బి.కవిత, ఎం.రమ, ఎం.సుజాత తదితరు లు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డకు పుస్తే మెట్టలు అందజేసిన శివగోని పెంటాగౌడ్,

**మెదక్ జిల్లా:** మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేట్ గ్రామ సర్పంచ్ గా శివగోని పెంటాగౌడ్ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నందున స్థానిక ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. సర్పంచ్ శివగోని పెంటాగౌడ్ ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధి లక్ష్యంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ గ్రామంలో మంచి పేరు సంపాదించుకున్నారు. ఈ నేపథ్యంలో పెంజర్ల అశోక్ నాగమణి దంపతుల కుమార్తె నవనీత (రేఖ) వివాహ వేడుకలో రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు శివగోని పెంటా గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు పు స్తె మెట్టెలు అందజేసి ఆశీర్వదించారు. వివాహ కార్యక్రమంలో సర్పంచ్ శివగోని పెంటాగౌడ్ తో పాటు సురేందర్ రెడ్డి, వెంకట్ చారి మరియు పలువురు గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొని నూతన దంపతులకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు వెంకట్ చారి, స ురేందర్ రెడ్డి లు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ అభివృద్ధి దిశగా ముంద ుకు తీసుకెళ్తున్న లింగారెడ్డిపేట్ సర్పంచ్ శివగోని పెంటాగౌడ్ సేవలను అభినందించారు. ప్రజల మద్దతుతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు.






# టెన్త్ విద్యార్థులకు వాట్సప్‌లోనే హాల్ టికెట్లు!

**భారత్ సమాచార్.నెట్, మెదక్ జిల్లా:** రాష్ట్రంలో ఈనెల 14 నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకుడు బండారి గంగాధర్ విద్యార్థులకు వివరాలు వెల్లడించారు. ఇకపై విద్యార్థులు తమ హాల్ టికెట్లను వాట్సప్ ద్వారా సులభంగా పొందవచ్చు. ఇందుకోసం 8096958096 నంబర్‌కు 'హాయ్' అని మెసేజ్ పంపాలి. వెంటనే వచ్చే రిప్లైలో అని టైప్ చేస్తే ఒక లింక్ వస్తుంది. ఆ లింక్ ద్వారా జిల్లా, మండలం, పాఠశాల వివరాలతో పాటు విద్యార్థి పేరు, పుట్టిన తేదీ నమోదు చేసి హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. వీటిని మీ సేవా కేంద్రాల్లో ప్రింట్ తీసుకోవచ్చని, అలాగే ప్రభుత్వ పరీక్షల విభాగం వెబ్‌సైట్ ద్వారా కూడా పొందవచ ్చని అధికారులు తెలిపారు.




# వెల్దుర్తి పాఠశాలలో సంగీత శిక్షణ తరగతుల ప్రారంభం




**భారత్ సమాచార్.నెట్, మెదక్ జిల్లా :** వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సంగీత శిక్షణ కార్యక్రమా న్ని ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య ఉత్సాహంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ విద్యార్థులకు చదువుతో పాటు లలిత కళలపై అవగాహన కల్పించే ందుకు తబల, డోలక్, హార్మోని యం, వయోలిన్ వంటి వాయిద్యాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపా రు. సంగీత విద్వాంసుడు నవీందర్ ఆధ్వర్యంలో ఈ తరగతులు రోజూ కొనసాగుతాయని, విద్యార్థుల ు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంగీతం నేర్చుకోవడం వల్ల మానసి క ప్రశాంతత లభించడమే కాకుండా, మనసు, శరీరం మధ్య సమన్వయం ఏర్పడి ఆరోగ్యం మెం ెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయసుధ, చార్లీస్, శ్రీనివాస్, పద్మ జ, సునీత, రాముపాల్గొన్నారు.

Crime News ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

# డీఎస్పీ ఆధ్వర్యంలో

## వాహనదారులకు డీఎస్పీ అవగాహన



నర్సీపట్నం :
నర్సీపట్నం డీఎస్పీ కార్యాలయం గేటు ముందు డీఎస్పీ పీ.శ్రీనివాసరావు బుధవారం వాహన తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాల తనిఖీలలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిపై మొత్తం 9 కేసులు నమోదు చేశ్యారు. అనంతరం వాహనదారులకు డీఎస్పీ అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించి సురక్షితంగా వాహనాలు నడపాలని సూచించారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదం జరిగితే ప్రాణాపాయం నుంచి బయట పడవచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై రమేష్ పాల్గొన్నారు.

# నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ ఆధ్వర్యంలో

# ఫాస్ట్ ఫుడ్ సెంటర్

గొలుగొండ మండలంలో తేదీ 05 మార్చి 2026 గురువారం నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో జోగంపేట కూడలి వద్ద గుడ్డుతో తయారు చేసే ఆహార పదార్థాల ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను టిడిపి అనకాపల్లి జిల్లా పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు ప్రారంభించారు.



నేషనల్ ఎగ్ కో ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ యొక్క ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను మంజూరు చేసినట్లు డి పి ఎం జీవనోపాదుల అధికారి సత్యనారాయణ తెలిపారు. ప్రజలు రోజు గుడ్డు తినేలాగా ప్రోత్సహించేందుకు ఈ సెంటర్ ను ఏర్పాటు చేశారన్నారు. ప్రజలకు గుడ్డు ద్వారా లభించే పౌష్టిక ఆహార కేంద్రంగా ఈ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. శ్రీరాంపురం గ్రామానికి చెందిన ఒక నిరుద్యోగికి ఈ అవకాశం కల్పించారు. ఈ పాస్ట్ ఫుడ్ సెంటర్ సెంటర్ కు సరిపడే సామాగ్రి మొత్తం నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ సమకూర్చిందన్నారు. దీనిద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలని సూచించారు. ప్రజలు గుడ్డు ద్వారా లభించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాత మల్లంపేట సర్పంచ్ గద్దం ఆదిలక్ష్మి ఆనంద్, జోగంపేట మాజీ సర్పంచ్ సుర్ల బాబ్జి, ఏపీఎం కరుణానిధి,ఎఫ్ పి ఓ సీసీ యూ అమ్మాజీ, వెలుగు సీసీలు, సి ఏ లు, డ్వాక్రా సంఘం సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# పాత్రికేయ దిగ్గజం హెచ్.కె.దువా కన్నుమూత

దిల్లీ: పాత్రికేయ దిగ్గజం, మాజీ రాయబారి, రాజ్యసభ మాజీ సభ్యుడు హెచ్.కె.దువా(88) కన్నుమూశారు. అనారోగ్యంతో దిల్లీలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం దువా తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన 2009-2015 మధ్య రాజ్యసభ సభ్యుడిగా వ్యవహరించారు. ది హిందుస్థాన్ టైమ్స్ ఎడిటర్‌గా, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ట్రిబ్యూన్ పత్రికలకు ఎడిటర్ ఇన్ చీఫ్‌గా, టైమ్స్ ఆఫ్ ఇండియా ఎడిటోరియల్ అడ్వైజర్‌గా పని చేశారు.

డెన్మార్క్‌లో 2001 నుంచి 2003 వరకూ భారత రాయబారిగా సేవలు అందించారు. 1937 జులై 1న జన్మించిన దువా మాజీ ప్రధానమంత్రులు వాజ్‌పేయీ, దేవెగౌడలకు మీడియా సలహాదారుగా ఉన్నారు. పాత్రికేయ రంగానికి అందించిన సేవలకుగానూ పంజాబ్, కురుక్షేత్ర విశ్వవిద్యాలయాలు ఆయనకు డాక్టరేట్‌ను ప్రదానం చేశాయి. పద్మభూషణ్, దుర్గా రతన్ పురస్కారాలతో పాటు బాల గంగాధర్ తిలక్ అవార్డును సొంతం చేసుకున్నారు.



# రాజ్యసభకు వెళ్తున్నా..

## నీతీశ్ కుమార్ కీలక ప్రకటన



బిహార్ : జేడీయూ అధ్యక్షుడు, బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ రాజ్యసభకు వెళ్తున్నారు. ఈ విషయాన్ని స్వయంగా తన ఎక్స్ పోస్టులో ధ్రువీకరించారు. దీంతో సీఎం పదవికి ఆయన రాజీనామా చేయనున్నారని స్పష్టమవుతోంది. 'రెండు దశాబ్దాలుగా మీరు నన్ను నమ్మి నాకు మద్దతు ఇచ్చారు. అంకితభావంతో నా విధుల్ని నిర్వర్తించాను. మీ మద్దతు, నమ్మకం వల్లే బిహార్ అభివృద్ధిలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. నా పార్లమెంటరీ జీవితాన్ని ప్రారంభించినప్పటి నుంచే మనసులో ఒక కోరిక ఉండేది. రాష్ట్ర స్థాయిలో రెండు చట్టసభలకు, పార్లమెంట్‌లో రెండు సభలకు ప్రాతినిధ్యం వహించాలని అనుకున్నాను. అందుకే త్వరలో జరగనున్న ఎన్నికల్లో రాజ్యసభ ఎంపీగా నా ప్రయాణాన్ని ప్రారంభించాలని అనుకుంటున్నాను. కొత్త బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా బిహార్‌తో నా బంధం కొనసాగుతుందని హామీ ఇస్తున్నాను. కొత్త ప్రభుత్వానికి నా పూర్తి మద్దతు అందిస్తాను" అని తన పోస్టులో నీతీశ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బిహార్‌కు కొత్త సీఎం రానున్నారు. ఈ ముఖ్యమంత్రి పదవి భాజపాకే దక్కొచ్చని వార్తలు వస్తున్నాయి.

దేశవ్యాప్తంగా 37 రాజ్యసభ స్థానాలకు మార్చి 16న ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రోజే నీతీశ్ నామినేషన్ వేయనున్నట్లు తెలుస్తోంది. ఇక, బిహార్ కొత్త ముఖ్యమంత్రి పదవికి పలువురు పోటీపడుతున్నారు. ఆ జాబితాలో డిప్యూటీ సీఎంలు సామ్రాట్ చౌధరీ, విజయ్‌కుమార్ సిన్హా, బిహార్ మంత్రి దిలీప్ జాయస్వాల్, దిఘా భాజపా ఎమ్మెల్యే సంజీవ్ చౌరాసియా, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ పేర్లు వినిపిస్తున్నాయి. కాగా.. నీతీశ్ నాలుగు నెలల క్రితమే బిహార్ ముఖ్యమంత్రిగా పదోసారి బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే.

# దాడికి ప్రతీకారం తీర్చుకుంటాం..

## యుద్ధనౌక ధ్వంసంపై ఇరాన్ హెచ్చరికలు

ఇరాన్ : ఇరాన్‌పై చేస్తున్న పోరులో భాగంగా.. ఆ దేశ యుద్ధనౌక ఐరిస్ దేనాపై అమెరికా దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ దాడిని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ తీవ్రంగా ఖండించారు. దీనికి తగిన బదులు తీర్చుకుంటామని హెచ్చరించారు. ఇరాన్‌కు 2000 మైళ్ల దూరంలో సముద్రంలో అమెరికా దారుణానికి పాల్పడిందని అరాగ్చీ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. దాదాపు 130 మంది సిబ్బందితో కూడిన నౌక భారతదేశానికి వెళ్లిన విషయాన్ని గుర్తుచేశారు. అక్కడినుంచి తిరిగివెళ్తుండగా అంతర్జాతీయ జలాల్లో ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా దేనాపై దాడి చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. దీనికి అగ్రరాజ్యం తీవ్రంగా పశ్చాత్తాపపడాల్సిన సమయం త్వరలోనే వస్తుందని హెచ్చరించారు. ఐరిస్ దేనా-75పై అమెరికా జలాంతర్గామితో దాడి చేసి ముంచేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో నౌకలో 180 మంది సిబ్బంది ఉన్నారు. శ్రీలంక భద్రతా దళాలు కొందరిని రక్షించగా, 87 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నాయి.



### దద్దరిల్లిన బందర్ అబ్బాస్ పోర్టు

ఇరాన్‌లోని బందర్ అబ్బాస్ పోర్టులో భారీ పేలుళ్లు వినిపించాయి. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ నేవీ స్థావరంపై దాడి జరిగినట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇది అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధికి అత్యంత సమీపంలో ఉంటుంది. పేలుళ్ల కారణంగా జరిగిన నష్టం గురించి ఇంకా తెలియరాలేదు.

# జిల్లా కేంద్రంలో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**భూపాలపల్లి, మార్చి 5 :(క్రైమ్ న్యూస్):** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ విధానం, భద్రతా ఏర్పాట్లు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేసిన సీటింగ్ వ్యవస్థ, సీసీ కెమెరాలు, ఇన్విజిలేటర్ల విధులు, విద్యార్థుల హాజరు వివరాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కలెక్టర్ సూచించారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, వైద్య సదుపాయం, భద్రత వంటి అవసరమైన సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో నిబంధనలు కచ్చితంగా పాటించడంతో పాటు ఎలాంటి మాల్ప్రాక్టీసులకు తావు లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులను నిశితంగా పరిశీలించిన తదుపరి మాత్రమే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని సూచించారు. ఈ కేంద్రంలో ఎంతమంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని సీఎస్ ను అడిగి తెలుసుకున్నారు. మొదటి సంవత్సరం పరీక్ష జరుగుతుందని 228 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 10 మంది గైర్హాజరు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ హరికృష్ణ, పరీక్షల విభాగం చీఫ్ సూపరింటెండెంట్ సదానందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన మీసేవ సెంటర్ల కొరకు పరీక్ష తేదీ ఈనెల 29



**భూపాలపల్లి, మార్చి 5 (క్రైమ్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నూతన మీసేవ సెంటర్ల కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు తేదీ 29 /3 /2026 నాడు సమయం ఉదయం 11 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 1:00 వరకు సమీకృత జిల్లా కార్యాలయాల సమాచారం ఐడి ఓసి జయశంకర్ భూపాలపల్లి యందు రాత పరీక్ష నిర్వహించబడును, కావున అభ్యర్థులు తేదీ 29 /3 /2026 నాడు ఉదయం 10:30 గంటలకు పరీక్ష కేంద్రమునకు వచ్చి తమకు కేటాయించిన రోల్ నెంబర్ ను పరిశీలించుకోవాలని మరియు మీ యొక్క ఆధార్ కార్డు కాపీని తప్పక వెంట తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

## శ్రీనివాస్ నగర్‌లో "కాటమయ్య కిట్ల" పంపిణీ





**మానకొండూర్, మార్చి 5(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం శ్రీనివాస్ నగర్లోని 69మంది గీతా కార్మికులకు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, ఆబ్కారి శాఖ ద్వారా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న "కాటమయ్య కిట్ల"ను అధికారులు గురువారం అందజేశారు. వృత్తిరిత్యా తాటి చెట్టు ఎక్కేటప్పుడు కిట్లను తప్పనిసరిగా వాడాలని సూచించారు. బిసి సంక్షేమ శాఖ అధికారులు నల్ల నవీన్, సునీల్, వరుణ్, ఆబ్కారి ఎస్ఐ భారతి, స్థానిక సర్పంచ్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పీటీసి తాళ్ళపల్లి శేఖర్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు బండి చంద్రయ్య,నాగుల వెంకన్న, నాయకులు, గౌడ కులస్తులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగించే నాయకులను సస్పెండ్ చేయాలి

● మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమికి కారణమయ్యారు



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్‌లో కొనసాగుతున్నట్లు నటిస్తూ బీఆర్ఎస్ పార్టీతో చీకటి స్నేహం చేస్తున్న నాయకులను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు డిమాండ్ చేశారు. డివిజన్ కేంద్రంలోని డాక్టర్ సోమేశ్వరరావు నివాసంలో గురువారం కాంగ్రెస్ మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో బరిలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థులు వారి ఓటమికి గల కారణాలను వెల్లడించారు. ఈ సందర్భంగా డాక్టర్ సోమేశ్వర రావు మాట్లాడుతూ... తొర్రూరు మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులుగా బరిలో నిలిచి శక్తి వంచన లేకుండా పోరాడామని, ఇరువురు పార్టీ ద్రోహులు బీ ఆర్ ఎస్ తో కుమ్మక్కై పార్టీ అభ్యర్థుల ఓటమికి కారణమయ్యారన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీ పీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిలు దృష్టి సారించడంతో నియోజకవర్గంలో ఎలాంటి భూ, ఇసుక, పోలీస్ సెటిల్మెంట్లు, ఇతర దందాలు జరగడంలేదన్నారు. దందాలకు, అక్రమ వసూళ్లకు, సెటిల్మెంట్లకు కేరాఫ్ గా నిలిచే ఇరువురు నాయకులకు అది మింగుడు పడలేదన్నారు. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ఎలాగైనా కాంగ్రెస్ పార్టీని బలహీనపరిస్తేనే తమకు అడ్డు ఉండదని భావించి ప్రతిపక్షంతో చేతులు కలిపి ఎన్నికల్లో అభ్యర్థుల ఓటమికి కారణమయ్యారని స్పష్టం చేశారు. ముమ్మాటికీ కాకిరాల హరిప్రసాద్, రామ సహాయం కిషోర్ రెడ్డిలది ద్రోహ చరిత్ర అని, అడుగడుగునా వెన్నుపోట్లు.. అనుక్షణం అబద్ధాలు.. వారి రాజకీయ ప్రస్థానమే ద్రోహాల పుట్ట అని దుయ్యబట్టారు. ద్రోహ బుద్ధి అనేది వారి డీఎన్ఏలోనే ఉందన్నారు. బీ ఆర్ ఎస్ కు కొమ్ముకాస్తూ, కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి కుట్రలు చేసినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయన్నారు. తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో తొమ్మిది స్థానాల్లో, పంచాయతీ ఎన్నికల్లో 7 స్థానాల్లో పార్టీ అభ్యర్థుల ఓటమికి కాకిరాల, కిషోర్ రెడ్డి లే కారణమన్నారు. వారికి బాధ్యత అప్పగించిన వార్డుల్లో, ఇతర వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించారన్నారు. వారి తీరు వల్ల పార్టీకి జరుగుతున్న నష్టం పై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిలకు వివరించామన్నారు. పలు గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను సర్పంచులుగా నిలిపి గెలిపించారని, వారిని కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులుగా చూపించే ప్రయత్నం చేశారన్నారు. మున్సిపల్ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి కారణమైన రామ సహాయం కిషోర్ రెడ్డి, కాకిరాల హరిప్రసాద్ లను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. దీనిపై కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. వారు పార్టీలో ఉండటం వల్ల పార్టీకి లాభం జరగకపోగా నష్టం ఎక్కువగా జరుగుతోందని, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తో హరి ప్రసాద్, కిషోర్ రెడ్డిలకు సంబంధాలు ఉన్నాయన్నారు. వీరు పెట్టిన అభ్యర్థులకు దయాకర్ రావు మద్దతు పలికాడని, దానికి సంబంధించిన వీడియో ఆధారాలు మా దగ్గర ఉన్నాయన్నారు. కాంగ్రెస్ మహిళ నాయకురాలు పంజా కల్పన మాట్లాడుతూ కాకిరాల,కిషోర్ రెడ్డిలు కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచారని, అలాంటి నమ్మకద్రోహులను పార్టీ నుండి తరిమి కాంగ్రెస్ ను కాపాడుకోవాలన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు నిలబెట్టిన అభ్యర్థులను ఓడిస్తామని తమతో పలుసార్లు చెప్పారని, వారు ఈనాడు పార్టీ కోసం పనిచేయలేదని, ఇలాంటి చీడపురుగులను పార్టీ నుండి తరిమివేయాలని అధిష్టానాన్ని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు జలగం శ్రీనివాస్, ం చెవిటి సధాకర్, చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి రమేష్ గౌడ్, సురేందర్ రాజు, జాటోత్ రవి నాయక్, వెంకన్న యాదవ్, వెన్నెం సోమిరెడ్డి, గూడెల్లి రామచంద్రయ్య, మోకాటి వెంకన్న, ధర్మారపు కిరణ్, వెంకట్ రెడ్డి, జిలుకర సురేందర్, తూర్పాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు..

## ఉచిత ఎక్స్-రే మిషన్ సదుపాయాన్ని వినియోగించుకోవాలి

**- సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు**



**రామగిరి, మార్చి 05(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ లో శుక్రవారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత ఎక్స్-రే మిషన్ సదుపాయాన్ని గ్రామస్థులు వినియోగించుకోవాలని సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు అన్నారు. వారానికి మించిన దగ్గు, జ్వరం, ఆకలి మందగించి ఉండటం , బరువు తక్కువ అయిన వారు, ఛాతీ లో నొప్పి, దమ్ము ఉన్న వారు, సిగరెట్, మందు తాగే వారు, షుగర్ ఉన్నవారు, 5 సంవత్సరాలు పైబడిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఎక్స్-రే తీయించుకోవాలన్న వారు ఆధార్ కార్డు, సెల్ నెంబర్ తీసుకుని శుక్రవారం ఉదయం 09.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో రావాలని కోరారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

● **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**





**భూపాలపల్లి, మార్చి - 5:(ది క్రైమ్ న్యూస్):** పారిశుద్ధ్య కార్యక్రమాలు, పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. 6వ తేదీ నుండి ప్రారంభం కానున్న ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు నేపథ్యంలో గురువారం వివిధ శాఖల అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, పారిశుద్ధ్య కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాలు, పట్టణాలలో స్వచ్ఛత కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు శుభ్రమైన వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు సేవలను వేగవంతంగా అందించాలన్నారు. ప్రతి శాఖ తమ పరిధిలో ఉన్న పనుల పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షిస్తూ నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, డీపీఓ శ్రీలత, మున్సిపల్ కమిషనర్ జోనా, డీఎల్పీఓ మల్లికార్జున రెడ్డి అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డికి కవ్వంపల్లి అభినందనలు



**తిమ్మాపూర్, మార్చి 5(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ నుండి రాజ్యసభ కాంగ్రెస్ అభ్యర్థులుగా ఖరారైన సిట్టింగ్ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డిని టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. హైదరాబాదులో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసిన కార్యక్రమంలోనూ మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లతో పాటు ఎమ్మెల్యే కవ్వంపల్లి పాల్గొన్నారు.

## కరపత్రం ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్



**జమ్మికుంట మార్చి 5 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణంలో అసంఘటిత కార్మిక మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న సభకు సంబంధించిన కరపత్రాన్ని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ఆవిష్కరించారు. సంఘం ప్రతినిధులు చైర్మన్‌కు కరపత్రాన్ని అందజేసి సభ లక్ష్యాలను వివరించారు. మహిళా కార్మికుల హక్కులు, సంక్షేమం మరియు సమస్యల పరిష్కారంపై ఈ సభలో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న మహిళలు సమాజానికి కీలక శక్తి అని పేర్కొన్నారు. వారి సమస్యలను వెలుగులోకి తీసుకురావడం అత్యంత అవసరమని అన్నారు. సంఘం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని ఆయన తెలిపారు. మహిళలు ఐక్యంగా ముందుకు వస్తే మరింత బలంగా నిలబడగలరని సూచించారు. రాబోయే సభకు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అసంఘటిత కార్మిక మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. ఆ పథకాల ప్రయోజనాలను మహిళలు వినియోగించుకోవాలని సూచించారు. సంఘం నాయకులు మాట్లాడుతూ ఈ సభ ద్వారా మహిళల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి మహిళలు పాల్గొనేలా సంఘ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారని వెల్లడించారు. సంఘం కార్యకర్తలు మహిళలను ఆహ్వానిస్తూ ప్రచారం చేపట్టారు. సభ తేదీ, సమయం మరియు స్థల వివరాలను కరపత్రంలో పేర్కొన్నారు. మహిళల హక్కుల పరిరక్షణే సంఘం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. సంఘటిత శక్తితోనే మార్పు సాధ్యమని స్పష్టం చేశారు. ఈ సభ విజయవంతం కావాలని స్థానిక ప్రజలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసంఘటిత కార్మిక మహిళా సంఘం కన్వీనర్ అరికిల్ల స్రవంతి, కో కన్వీనర్ శనిగరం స్వప్న తదితరులు పాల్గొన్నారు..

## పెసర పిండితో ఇలా చేస్తే ముఖంపై జిడ్డు, మృతకణాలు మాయం..! అదిరి పోయే అందం మీ సొంతం..

మన వంటింట్లో లభించే సహజ సిద్ధమైన పదార్థాలు మన చర్మ సౌందర్యాన్ని పెంచడమే, చర్మం ఎంతో ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. ఇందులో పెసలు మన చర్మ సౌందర్యాన్ని పెంచడంలో చక్కగా పని చేస్తుందని చెబుతున్నారు. చర్మానికి ఇది చేసే మేలు అంతా ఇంతా కాదు. చర్మాన్ని మృదువుగా చేయడంలోనూ, చర్మానికి మెరుపును ఇవ్వడంలోనూ, చక్కటి రంగు తేలేలా చేయడం లోనూ పెసర్లు చక్కగా పని చేస్తాయి. ఇందుకోసం కొద్దిగా పెసరపప్పు తీసుకుని బాగా ఎండబెట్టి పొడిలా చేసుకుని నిలువ చేసుకోవాలి. రెండు టీ స్పూన్ల పెసరపప్పు పొడిని తీసుకొని అందులో కాస్త పసుపు వేసుకోవాలి. అందులో కావాల్సినంతా మోతాదులో పచ్చిపాలను కలుపుకుంటూ మెత్తటి పేస్ట్ లా తయారు చేసుకోవాలి. ఇపుడు ఆ మిశ్రమాన్ని ఫేస్ ప్యాక్‌లా ముఖానికి అప్లై చేసుకోవాలి. ఆ తర్వాత పదిహేను ఇరవై నిమిషాలకు ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి... మూడు టీ స్పూన్ల పెసరపిండి, ఒక టీ స్పూను బియ్యప్పిండి, కొద్దిగా పసుపు వేసి దానికి రోజ్ వాటర్ కలిపి మెత్తని పేస్ట్ లా చేసుకోవాలి. తర్వాత ఆ పేస్ట్ ను ముఖానికి అప్లై చేసుకుంటూ బాగా మసాజ్ చేయాలి. ఇలా చేయడం వలన చర్మ రంధ్రాలోని మురికి, బ్యాక్టీరియా పోయి చర్మం కాంతి వంతంగా కనిపిస్తుంది. చర్మం బరకగా కనిపిస్తుంటే ఇబ్బందిగా ఉంటుంది. అలాంటప్పుడు కప్పు పెసర పిండిలో చెంచా నిమ్మరసం, చెంచా ఆలివ్ నూనె కలిపి ఆ మిశ్రమాన్ని ఒంటికి పట్టించి నలుగులా రుద్దుకోవాలి. ఇలా రోజూ చేస్తుంటే మృతకణాలు తొలగి చర్మం నునుపుగా మారుతుంది.

# కష్టంతో కాదు ఇష్టంతో చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలి

## ● పదో తరగతి విద్యార్థులకు దిశనిర్దేశం చేసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్

**రామగిరి, మార్చి 05(ది క్రైమ్ న్యూస్):-** కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్ పేర్కొన్నారు. గురువారం మంథని పట్టణం బాలికల ఉన్నత పాఠశాలలో ధార్మిక యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, పెన్నులు, వాటర్ బాటిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్ పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. కష్టపడి జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని, జీవితంలో ఏదైనా సాధించాలంటే ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. జీవితంలో లక్ష్యం ఏర్పరచుకొని లక్ష్యాన్ని సాధించేలా ముందుకెళ్లాలని ఆయన తెలిపారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు త్వరలో పరీక్షలు ప్రారంభం కానున్నాయని, గురువులు బోధించినటువంటి విద్యను ఒక క్రమ పద్ధతిలో నేర్చుకొని పరీక్షలో మంచి ఫలితాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ధార్మిక యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు చేస్తున్నటువంటి సామాజిక కార్యక్రమాలను అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకొని ధార్మిక యూత్ అసోసియేషన్ మాదిరి సేవా కార్యక్రమాలు చేపట్టేలా ఎదగాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులకు, చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా



విద్యార్థులకు సూచించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ధార్మిక యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏల్పుల వేణు, బాలికలు ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం భరత్ రెడ్డి, ధార్మిక యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సాయి విశాల్, ప్రధాన కార్యదర్శి ఆకాష్, జాయింట్ సెక్రెటరీ ప్రకాష్, సభ్యులు రిత్విక్, రవికుమార్, శ్రీనివాస్ రెడ్డి, రాకేష్, గౌస్ ఖాన్, మనోజ్, ఓం ప్రకాష్, పవన్, ఆదిత్య, సాయి కృష్ణ, అరుణ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ భర్త పై చర్యలు తీసుకోవాలి



**రామగిరి, మార్చి 05(ది క్రైమ్ న్యూస్):-** మంథని మండలం గద్దలపల్లి (ధర్మారం) గ్రామానికి చెందిన అద్దూరి సంపత్ అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన సర్పంచ్ భర్త పంచాయతీ పెట్టి 2వేల రూపాయలను అక్రమంగా వసూలు చేసి క్షమాపణ చెప్పించి తనను అవమాననికి గురి చేసిన అతని పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసినందుకు చదువుకున్న వ్యక్తికి ఓటు వేయాలని గ్రామములో ప్రచారం చేసినందుకు కక్ష కట్టి తనను ఊరు ప్రజల ముందుకు పిలిపించి తనను తన చదువు గురించి అవమానపరచడమే గాక విద్యను కూడా వెటకారం చేసి మాట్లాడినట్టు ఆరోపించారు.నన్ను క్షమాపణ చెప్పించి 2000 రూపాయలను అక్రమంగా జరిమానను విధించి నా యొక్క కిరాణా షాపును తొలగించాలని ఆదేశించారు. గ్రామంలో ఉన్న సర్పంచ్ గ్రామ సమస్యలను పరిష్కరించాల్సింది పోయి గ్రామంలో వ్యక్తిగత సమస్యలను ప్రోత్సహిస్తూ పంచాయతీలకు కారణమవుతున్నాడు. గ్రామంలో గుడుంబా బెల్ట్ షాపుల్లో మద్యం విచ్చలవిడిగా ఎరులై పారుతుంది.యువకులు మద్యానికి, మత్తుకు బానిసై రోడ్ల మీద తిరుగుతున్నారు. ప్రభుత్వ పాఠశాలను పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా సర్పంచ్ వీటిపై దృష్టి పెట్టి గ్రామ అభివృద్ధికి సహకరించాల్సిందిగా కోరారు.

# గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## ● ఎంపీడీవో సాదినేని ప్రియాంక

**రామగిరి, మార్చి 05(ది క్రైమ్ న్యూస్):-** గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీడీవో సాదినేని ప్రియాంక అన్నారు. గురువారం కమాన్ పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్పంచులచే ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వం ఇటీవలే ప్రకటించిన 99 రోజుల ప్రభుత్వ కార్యాచరణ అమలుపై ప్రతి ఒక్క సర్పంచ్ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. దీని గ్రామస్థాయిలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాల ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. మార్చి 6 నుండి 16 వరకు పెండింగ్లో ఉన్న పూర్తి ఫైలు క్లియరెన్స్ చేయాలని ఆయా గ్రామాల కార్యదర్శులపై ఉందని ఆమె అన్నారు. అలాగే గ్రామాల్లో పారిశుద్ధ్యం తప్పకుండా చేయించాలని మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని అలాగే త్రాగునీటిలో క్లోరినేషన్ చేయాలని పేర్కొన్నారు. వేసవికాలంలో త్రాగునీటి సమస్య లేకుండా చూసే బాధ్యత ప్రతి సర్పంచ్ పై ఉందని తమ దృష్టికి తీసుకువస్తే దాన్ని అమలు చేస్తామని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలయ్యేలా చూడాలని సర్పంచ్లను కోరారు. నర్సరీలో పనులు చక చక అయ్యేలా చూడాలని ఆమె సూచించారు. ఇంటి పన్నులు 100% వసూలయ్యేలా చూడాలని ఆమె అన్నారు. ఈ సమావేశంలో ఎం పి ఓ సౌమ్య, ఏపీవో లావణ్య, సర్పంచులు రంగు సత్యనారాయణ గౌడ్, (కమాన్ పూర్) షీలారపు మల్లయ్య (గొల్లపల్లె), జంగిలిపోచాలు (గుండారం), పోల్ దాసరి వనిత( జూలపల్లి), పల్లె మాధవి( పెంచికలపేట), గుమ్మడి శ్రీనివాస్( రొంపి కుంట) పొన్నగంటి కుమార్ (నాగారం )బొంగోని సదయ్య (పేరా పల్లి )బంగారు కళ్యాణి,(, సిద్ది పల్లె) తోబాటు కార్యదర్శిలు సూది రెడ్డి ప్రవళిక , ఝాన్సీ,అమీనా భాను, సాయి శ్రీ ఉపాధి హామీ సిబ్బంది మల్యాల కుమార్, రాజయ్య, పోల్ దాసరి రవి తదితరులు పాల్గొన్నారు.





# ఆరోగ్యానికి మేలు చేసే సోంపు షర్బత్..

## శరీర ఉష్ణోగ్రతను ఐసులా కరిగించే సూపర్ డ్రింక్ మీ కోసం..

ఎండ వేడిమి రోజురోజుకూ పెరుగుతోంది. ఏసీలు, కూలర్లు, శీతల పానీయాల వినియోగం పెరిగింది. ఐస్‌క్రీమ్‌ల నుండి స్మూతీస్ వరకు, లస్సీ నుండి ఇంట్లో తయారుచేసిన నిమ్మరసం, మజ్జిగ వరకు అందరూ ఆరోగ్యకరమైన, శరీరానికి చలువ చేసే ఆహారాన్ని కోరుకుంటున్నారు.. బాటిల్, రిఫ్రిజిరేటెడ్ పానీయాలు కెమికల్ ఆధారంగా తయారు చేస్తారు. కాబట్టి అవి వాటి ప్రత్యేక రుచిని కలిగి ఉంటాయి. కానీ, ఇంట్లో తయారుచేసిన జ్యూస్‌లు మరింత రుచిని కలిగి ఉంటాయి. అలాంటిదే వేసవిలో మనకు చలువు చేసే ఒక పానీయం ఉంది. ఇంట్లోనే ఈజీగా తయారు చేసుకోగల ఈ షర్బత్ ఎండవేడిమి, మంటను తగ్గించి మిమ్మల్నీ కూల్‌గా ఉంచుతుంది. అదేంటో ఇక్కడ తెలుసుకుందాం. సాధారణంగా మనమందరం సోంపును మౌత్ ఫ్రెషనర్‌గా ఉపయోగిస్తాము. చాలా మంది దీనిని వివిధ డెజర్ట్‌లకు కూడా కలుపుతారు. సోంపు షర్బత్ అనేది ప్రజలందరికీ ఎంతగానో నచ్చే చల్లని జ్యూస్. ఇది సాధారణంగా పసుపు రంగులో ఉంటుంది. దాని ప్రత్యేకమైన రుచి, వాసనకు పేరుగాంచింది. ఇది వేసవిలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీన్ని తయారు చేయడానికి ఎక్కువ శ్రమపడాల్సిన అవసరం కూడా ఉండదు. ఇది శరీరంలోని వేడి నుండి ఉపశమనాన్ని అందజేయడమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. సోంపు షర్బత్‌ను తయారు చేయడానికి ప్రధాన పదార్థాలు సోంపు గింజలు, నిమ్మకాయ రసం, చక్కెర, నీరు. ఇకపోతే, ముందుగా ఈ సోంపు ఆరోగ్య ప్రయోజనాలను పరిశీలించినట్టయితే.. 1. జీర్ణక్రియలో.. ఇది జీర్ణక్రియను ప్రోత్సహించడానికి వేసవి కాలంలో శరీరాన్ని చల్లబరచడానికి సహాయపడుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో సహాయపడే లక్షణాలను కలిగి ఉన్నాయి. ఇవి జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. ఇవి మంచి జీర్ణక్రియకు సహాయపడతాయి. అందుకే మనం ఎప్పుడు హొటల్ కి డిన్నర్ కి వెళితే భోజనం అయ్యాక సోంపు అందిస్తారు. 2 . ఫ్రెషెన్స్ బ్రీత్ .. యాంటీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉన్నాయి. దీని కారణంగా సోంపు నమలడం వల్ల శ్వాసను తాజాగా ఉంచుతుంది. ఇది లాలాజల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఇది నోటిలోని బ్యాక్టీరియాను తొలగించేందుకు సహాయపడుతుంది. 3. మలబద్ధకం కోసం ప్రయోజనకరమైన.. సోంపు తేలికపాటి భేదిమందు లక్షణాలను కలిగి ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల ఇది ప్రేగు కదలికను ప్రేరేపిస్తుంది. ఇది మలబద్ధకం నుండి ఉపశమనాన్ని అందించడంలో సహాయ పడుతుంది. 4. కడుపులో మంటను తగ్గిస్తుంది.. కడుపులో గ్యాస్‌ను తొలగించడంలో సహాయపడే కార్మినేటివ్ లక్షణాలను కలిగి ఉంటుంది. జీర్ణాశయంలోని కండరాలను సడలించడం, గ్యాస్ ఉత్పత్తిని తగ్గించడం ద్వారా ఉబ్బరం, కడుపులో అసౌకర్యాన్ని తగ్గించడంలో సోంపు బాగా సహాయపడుతుంది. 5. యాంటీ ఆక్సిడెంట్ గుణాలు.. సోంపు శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తటస్థం చేయడంలో సహాయపడే ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్స్ వంటి యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఇది మంటను తగ్గిస్తుంది. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. మీరు క్రమం తప్పకుండా సోంపును తీసుకుంటే అది మీ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. సోంపుతో షర్బత్ తయారీకి కావాల్సిన పదార్థాలు, ఎలా తయారు చేయాలో ఇక్కడ తెలుసుకుందాం.. 2 టేబుల్ స్పూన్లు సోంపు 1/2 కప్పు చక్కెర మీరు కావాలంటే చక్కెరకు బదులుగా తేనెను కూడా ఉపయోగించవచ్చు. 1 నిమ్మకాయ రసం 1 లీటరు నీరు తాజా పుదీనా ఆకులు మరింత రుచి కోసం, రోజ్ వాటర్ ను కొద్దిగా కలుపుకోవచ్చు. సోంపు షర్బత్ ఆరోగ్య ప్రయోజనాలు: సోంపు షర్బత్ జీవక్రియను పెంచి, కొవ్వు కరుగుటకు సహాయపడుతుంది. శరీర ఉష్ణోగ్రతను చల్లబరుస్తుంది. వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరిగి, డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది. సోంపు షర్బత్ చల్లగా ఉండటం వల్ల శరీరాన్ని చల్లబరుస్తుంది. డీహైడ్రేషన్‌ను నివారిస్తుంది. తిన్న తర్వాత తీసుకుంటే, నోటి దుర్వాసనను తొలగిస్తుంది. సోంపు గింజల్లో యాంటి బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇవి నోటిలోని బ్యాక్టీరియా పెరుగుదలను నిరోధించి, నోటి దుర్వాసనను తొలగిస్తాయి. సోంపు షర్బత్‌ను ఎక్కువగా తీసుకోవడం వల్ల కడుపు నొప్పి, విరేచనాలు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి ఏదైనా సరే మోతాదుకు మించి తీసుకోవటం మంచిది కాదు.

# ఫిర్యాదుదారుడి పైనే కేసు ఎట్లా పెడుతారు...?

## ● అక్రమ కేసులు పెట్టి జైలుకి పంపించారు ● అట్రాసిటీ కేసు తప్పించుకునేందుకే పిటిషన్ ఇచ్చిన మా భర్తమీదే కేసు పెట్టారు ● సీపీఎం పెద్దపల్లి మండల కార్యదర్శి కల్లెపల్లి ఆశోక్ భార్య సౌజన్య ఆరోపణ

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** సోలార్ ప్లాంట్ నిర్మించవద్దని నిరసన వ్యక్తం చేస్తున్నా సీపీఎం నాయకుడు కల్లెపల్లి ఆశోక్‌ను అక్రమం కేసులు నమోదు చేసి జైలుకు పంపిచారని భార్య సౌజన్య ఆరోపించారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో సీపీఎం, సీపీఐ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడతూ మాజీ సర్పంచ్ ఆడెపు వెంకటేష్ కుట్ర చేసి అక్రమ కేసు పెట్టించి నా భర్తతో పాటు, సీపీఎం మండల కమిటీ సభ్యుడు కుమ్మరి నవీన్‌ను జైలుకు పంపించారని మండిపడ్డారు. గత ఆరు రోజులుగా సోలార్ ప్లాంట్ నిర్మించవద్దని శాంతియుత మార్గంలో రిలే నిరహార దీక్షలు చేస్తున్నా క్రమంలో, బుధవారం రాత్రి మా భర్తను ఆడెపు వెంకటేష్, అతని అనుచరులు తీవ్రంగా దూషించటం జరిగింది. దీంతో బుధవారం రాత్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం. దీంతో మాజీ సర్పంచ్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాల్సిన పరిస్థితి నెలకొనటంతో, ఎటువంటి సమాచారం ఇవ్వకుండా, ఫిర్యాదు చేసిన మా భర్త పై రివర్స్‌లో సోలార్ ప్లాంట్ నిర్వహకుల వద్ద డబ్బులు డిమాండ్ చేశాడని అక్రమంగా కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారన్నారు. ఉదయం నుంచి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా, స్టేషన్ బెయిల్ తీసుకునే అవకాశం లేకుండా సాయంత్రం నేరుగా కోర్టులో ప్రవేశపెట్టి పోలీసులు మా భర్తను జైలుకు




పంపిచారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. దీని పై న్యాయ పోరాటం చేయటంతో మాజీ సర్పంచ్ పై అట్రాసిటీ కేసు నమోదు చేయించేందుకు జాతీయ, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు, సీపీఎం జిల్లా కౌన్సిల్ సభ్యుడు సీపెల్లి రవీందర్, కేవీపీఎస్ జిల్లానాయకుడు మోదుంపల్లి శ్రవణ్, కుమ్మరి సందీప్, మదనపల్లి ప్రణయ్, కల్లెపల్లి రవి, కుమ్మరి స్వర్ణ ప్రకాష్, కుమ్మరి సిద్ధూ, కల్లెపల్లి సూరజ్, కల్లెపల్లి సన్నీలు పాల్గొన్నారు.

# బాదం పప్పు నానబెట్టి తింటే మంచిదా? లేదంటే పచ్చిగా తింటే మంచిదా?

చాలా మందికి రోజూ ఉదయాన్నే నానబెట్టిన బాదంపప్పు తినడం అలవాటు. అయితే బాదంపప్పు నానబెట్టి తింటే మంచిదా.. లేదంటే అలాగే పచ్చిగా తింటే మంచిదా అనే సందేహం కూడా చాలా మందిలో ఉంటుంది. బాదంపప్పు తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. కానీ మీరు సరైన పద్ధతిలో తింటేనే ప్రయోజనాలు పొందవచ్చు. కాబట్టి బాదంపప్పును పచ్చిగా తినాలా? నానబెట్టి ఎలా తినాలా అనే విషయం ఇప్పుడు తెలుసుకుందాం.. బాదంలో విటమిన్లు, ఖనిజాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అంతేకాకుండా బాదంలో కాల్షియం, ఫాస్పరస్ కూడా ఉన్నాయి. ఇవి శరీరానికి పోషకాలను అందిస్తాయి. బాదం పప్పును ఉదయాన్నే పరగడుపున తీసుకుంటే ప్రయోజనాలు పొందవచ్చు. ఇందుకోసంరాత్రి పడుకునే ముందు కొన్ని బాదంపప్పులను నీళ్లతో వేసి నానబెట్టాలి. తర్వాతవాటిని తొక్క తీసి ఉదయం పూటా ఖాళీ కడుపుతో తినాలి. అలాగే బాదంపప్పును స్నాక్‌గా కూడా తినవచ్చు. పచ్చి వాటి కంటే నానబెట్టిన బాదం శరీరానికి ఎక్కువ మేలు చేస్తుంది. అలాగే బాదం షేక్ చేసి కూడా తాగొచ్చు. కానీ బాదంలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. అందువల్ల బరువు పెరగడానికి దారితీయవచ్చు. అందుకే వీటిని పరిమితంగా మాత్రమే తీసుకోవాలి.నట్‌ఎలర్జీ ఉన్నవారు వాటిని తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మర్చిపోకూడదు. ఎలర్జీ ఉన్న వారు వీటికి దూరంగా ఉండటం బెటర్.



# కొబ్బరి నీళ్లు ఏ టైమ్‌లో తాగాలి..? డాక్టర్లు ఏం చెబుతున్నారంటే



సమ్మర్ సీజన్‌లో ఇష్టమైన పండ్లు తింటే ఆ మజాయే వేరు. మామిడి పండ్లు, ముంజలను తినడానికి చాలామంది ఇష్టం చూపుతారు. అయితే వేసవిలో శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోవడం చాలా ముఖ్యం కూడా. అందుకే బాడీని కూల్ చేసే వాటిని తీసుకోవాలి. అందులో మొదటిది కొబ్బరినీళ్లు. ఒక కొబ్బరి బోండం నీళ్లు తాగితే రోజంతా హుషారుగా ఉండవచ్చు. అదే సమయంలో బాడీని కూల్ చేస్తుంది కూడా. కొబ్బరి నీళ్లలో కాల్షియం, మాంగనీస్ లాంటివి ఉంటాయి. సమ్మర్‌లో కొబ్బరి నీళ్లు తాగడం వల్ల అనేక రకాల బెనిఫిట్స్ ఉన్నాయి. అయితే చాలామంది సమయ పాలన లేకుండా కొబ్బరి నీళ్లు తాగుతుంటాయి. అయితే సమయంలో తాగడం అనేది కూడా తెలుసుకోవాలి. కొబ్బరినీళ్లు ఏ సమయంలో తాగాలి అనే ప్రశ్న చాలమంది ఉంది. కొంతమంది ఖాళీ కడుపుతో తీసుకుంటే.. మరికొందరు మధ్యాహ్నం తాగడం మంచిదని భావిస్తుంటారు. ఈ విషయమై జైపూర్‌కు చెందిన డైటీషియన్ మాట్లాడుతూ భోజనంతో లేదా తర్వాత అసలు తాగకూడు. గుండెల్లో మంట సమస్య ఉన్నవారు ఖాళీ కడుపుతో కొబ్బరి నీటిని తాగాలి. అయితే, ఖాళీ కడుపుతో ఈ హెల్తీ డ్రింక్ తాగడం వల్ల అనేక ఇతర ప్రయోజనాలు ఉన్నాయి. ఉదయాన్నే తాగడం వల్ల జీవక్రియ పెరుగుతుంది. అంతేకాదు బరువును తగ్గిస్తుంది కూడా. కడుపు ఆరోగ్యంగా ఉంటే శరీరం అనేక వ్యాధులు, ఇతర అనారోగ్య సమస్యల నుండి రక్షించబడుతుంది. అయితే సమస్యలతో భాధపడేవారు నిపుణుల సలహా మేరకు మధ్యాహ్నం కూడా తాగవచ్చు. సమ్మర్ సీజన్ కాబట్టి కొబ్బరి నీరు తీసుకోవడం ముఖ్యం. కానీ కిడ్నీ సంబంధిత ఆరోగ్య సమస్యలతో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఇది అధిక మొత్తంలో పొటాషియం ఉంటుంది కాబట్టి మూత్రపిండాలు దెబ్బతినే ప్రమాదం పెరుగుతుంది. అలాంటివారు డాక్టర్ల సలహా తీసుకోవాల్సి ఉంటుంది.

# ఈ ఐదుగురు మెంతులకు దూరంగా ఉండాలి.. లేకుంటే ప్రమాదమే..!



అనేక ఆరోగ్య సమస్యలను అధిగమించడానికి, అద్భుతమైన ప్రయోజనాలను పొందడానికి మెంతి గింజలను తీసుకుంటారు. మెంతి గింజల వల్ల కలిగే ప్రయోజనాల గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. అయితే ఆహారం రుచిని పెంచేందుకు ఈ గింజలను రకరకాలుగా ఉపయోగిస్తాం. మెంతి గింజలను సాధారణంగా ఔషధంగా లేదా ఆహారంతో తీసుకుంటారు. ఇవి చాలా ఆరోగ్యకరమైనవి. కానీ కొంతమంది మెంతి గింజలను తీసుకోవడం ద్వారా సమస్యలను ఎదుర్కోవచ్చు. మీ శరీరంలో కింద పేర్కొన్న కొన్ని సమస్యలు ఉంటే, మీరు మెంతులు తినకూడదని నిపుణులు సూచిస్తున్నారు. మెంతులను ఎవరు తీసుకోకూడదు డయాబెటిస్: మెంతి గింజలు చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడేందుకు ఎంతగానో ఉపయోగపడతాయి. అయితే కొన్ని సందర్భాల్లో దీని వినియోగం మధుమేహాన్ని మరింత పెంచే అవకాశం ఉంది. మధుమేహ రోగులు మెంతి గింజలను తీసుకునే ముందు వారి వైద్యుడిని సంప్రదించాలి. అలర్జీ: కొందరికి మెంతి గింజల వల్ల అలర్జీ రావచ్చు. అందువల్ల మీరు మెంతులు వైద్యపరమైన ప్రతిచర్య ఏదైనా సూచనను కలిగి ఉంటే, మీరు దానిని నివారించాలి. అల్సర్: మెంతుల వినియోగం అల్సర్ రోగులకు హానికరం. ఈ రోగులు మెంతి గింజలను తీసుకోవడం ద్వారా సమస్యలను ఎదుర్కొంటారు. హార్మోన్ల అసమతుల్యత: కొన్ని సందర్భాల్లో మెంతి గింజల అధిక వినియోగం హార్మోన్ల స్థాయిలను భంగం చేస్తుంది. అందుకే హార్మోన్ల అసమతుల్యత లక్షణాలు ఉన్న వ్యక్తులు మెంతి గింజలను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి. శరీర ఉష్ణోగ్రత అసమతుల్యత: కొంతమందికి మెంతులను తీసుకోవడం వల్ల శరీర ఉష్ణోగ్రతలో అసమతుల్యత ఏర్పడవచ్చు. ఇది శారీరక సమస్యలను కలిగిస్తుంది. ఈ సమస్యలన్నీ ప్రతి వ్యక్తికి రావని గమనించండి. అయితే మీకు ఈ సమస్యలు ఏవైనా ఉంటే మీరు మెంతి గింజలను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి.

# వ్యాపారం

## నిమిషాల్లో రూ. 1లక్ష విత్ డ్రా..
# పీఎఫ్ ఖాతాదారులు చేయాల్సిందిదే..

ప్రావిడెంట్ ఫండ్(పీఎఫ్) ఖాతా ప్రతి ఉద్యోగికి ఉంటుంది. ఇది పదవీవిరమణ తర్వాత జీవితానికి ఉపయోగపడేలా రూపొందించిన స్కీమ్. దీనిని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్(ఈపీఎఫ్ఓ) నిర్వహిస్తుంది. ప్రతి నెలా ఉద్యోగి నుంచి అలాగే తను పనిచేసే కంపెనీ నుంచి కొంత భాగం దానిలో జమవుతుంది. సాధారణంగా దీనిలో మొత్తాన్ని పదవీవిరమణ తర్వాత తీసుకోవాల్సి ఉంటుంది. అయితే కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఎంప్లాయీ కంట్రిబ్యూషన్ నుంచి కొంత మొత్తాన్ని తీసుకునే వీలుంటుంది. వైద్య చికిత్స, వివాహాలు, విద్య, గృహ రుణాలు, గృహ నిర్మాణ ఖర్చులు వంటి నిర్దిష్ట ఆర్థిక అవసరాలకు దీని నుంచి నగదును ముందస్తుగా ఉపసంహరించుకునే వీలుంటుంది. అయితే ఎక్కువ శాతం మెడికల్ ఎమర్జెన్సీ వచ్చిన సమయంలోనే దీని నగదు విత్ డ్రా చేసేందుకు ఖాతాదారులు మొగ్గుచూపుతున్నారు. ఈ క్రమంలో అత్యవసర చికిత్సల వేళ పీఎఫ్ నుంచి నగదు ఎలా విత్ డ్రా చేసుకోవచ్చు? తెలియాలంటే ఈ కథనం .. మెడికల్ ఎమర్జెన్సీ వేళ పీఎఫ్ ఉపసంహరణ.. వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు లేదా ప్రాణాంతక పరిస్థితుల కారణంగా ఆస్పత్రిలో చేరిన సందర్భంలో,




ఈపీఎఫ్ఓ ??సభ్యులు రూ. 1 లక్ష వరకు విత్‌డ్రా చేసుకోవచ్చు. గతంలో ఈ అడ్వాన్స్ తీసుకోవాలంటే ఆస్పత్రి నుంచి ఎస్టిమేషన్ సమర్పించాల్సి వచ్చేది. అయితే ఇప్పుడు ఎటువంటి డాక్యుమెంటేషన్ అవసరం లేకుండానే రూ. లక్ష ఏక మొత్తంలో మెడికల్ అడ్వాన్స్ మంజూరు చేస్తున్నారు. ఎందుకంటే ప్రాణాంతకమైన అనారోగ్యాల విషయంలో, రోగిని అతని/ఆమె ప్రాణాలను కాపాడేందుకు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఆసుపత్రిలో చేర్చడం తప్పనిసరి అని, అటువంటి తీవ్రమైన పరిస్థితుల్లో ఆసుపత్రి నుంచి అంచనాను పొందడం సాధ్యం కాదని ఈపీఎఫ్ఓఈ నిర్ణయం తీసుకుంది. కొన్ని షరతులు ఉన్నాయి.. అయితే ఏక మొత్తంలో రూ. లక్ష విత్ డ్రా చేసే సమయంలో వ్యాధి చికిత్సకు సంబంధించి ఈఎస్ఐసీ లేదా సీజీహెచ్ఎస్ ఎంప్యానెల్డ్ హాస్పిటల్ వంటి ప్రభుత్వ లేదా ప్రభుత్వ రంగ విభాగంలో చేరిన వారు ఉపసంహరణలు చేయవచ్చు. ప్రైవేట్ ఆసుపత్రి విషయంలో మాత్రం ఈపీఎఫ్ఓ ప్రాథమికంగా కొన్ని అంశాలు తనిఖీ చేసి అడ్వాన్స్ ఇవ్వవచ్చా లేదా అనేది నిర్ణయిస్తారు. ఈపీఎఫ్ అడ్వాన్స్ క్లెయిమ్ ఇలా.. ఈపీఎఫ్ఓ పోర్టల్‌కి వెళ్లండి. మీ యూనివర్సల్ అకౌంట్ నంబర్ పాస్‌వర్డ్‌ని నమోదు చేయండి. లాగిన్ చేయడానికి క్యాప్చా కోడ్‌ను టైప్ చేయండి. మీకు ఓపెన్ అయిన పేజీలో మీ బ్యాంక్ ఖాతా సమాచారాన్ని నమోదు చేసి, కొనసాగించడానికి "వ్యాలిడేట్" ఎంచుకోండి. ఈ సమాచారం మీ పీఎఫ్ ఖాతాకు లింక్ అవుతుంది. ఇప్పుడు, నిబంధనలు, షరతులను అంగీకరించడానికి "ఎస్"పై క్లిక్ చేయండి. ఆ తర్వాత "ఆన్‌లైన్ సర్వీసెస్" లింక్‌ని క్లిక్ చేసి, అనారోగ్యం కోసం క్లెయిమ్ ఫారమ్-31ని ఎంచుకోండి దీని తర్వాత, 'ప్రొసీడ్ ఫర్ ఆన్‌లైన్ క్లెయిమ్'పై క్లిక్ చేయండి. రోగి ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ అయినట్లయితే, పీఎఫ్ ఉపసంహరణ సౌకర్యాన్ని పొందేందుకు ఒక ఉద్యోగి తప్పనిసరిగా 45 రోజులలోపు మెడికల్ బిల్లులను ఈపీఎఫ్ఓకి సమర్పించాలి. ప్రాసెస్ చేసిన తర్వాత, క్లెయిమ్ ఆమోదం కోసం యజమానికి ఇది వెళ్తుంది. సబ్‌స్క్రైబర్‌లు 'ఆన్‌లైన్ సర్వీస్' విభాగంలో 'క్లెయిమ్ స్టేటస్' ఎంపికను ఎంచుకోవడం ద్వారా మీ క్లెయిమ్ స్థితిని పర్యవేక్షించవచ్చు.

## పర్యాటకులకు శుభవార్త..
### ఈ దేశం భారత్ సహా 35 దేశాలకు వీసా రహిత యాక్సెస్




ఒక దేశం నుంచి మరో దేశానికి వెళ్లాలంటే వీసా తప్పనిసరి కావాల్సిందే. అయితే ఇటీవల కాలం నుంచి కొన్ని దేశాలు ఎలాంటి వీసా లేకుండా అనుమతి ఇస్తున్నాయి. భారత్‌తో పాటు ఇతర దేశాలకు కొన్ని దేశాలు వీసా రహిత సదుపాయాన్ని కల్పిస్తున్నాయి. భారతీయ పాస్‌పోర్ట్ హోల్డర్‌లకు పొరుగు దేశం శ్రీలంక శుభవార్త అందించింది. పొరుగు దేశం భారతదేశంతో సహా అనేక దేశాల నివాసితులకు వీసా రహిత ప్రాప్యతను ప్రకటించింది. ప్రకటన ప్రకారం, భారతీయ ప్రయాణికులు త్వరలో శ్రీలంకకు వీసా రహిత సదుపాయం పొందవచ్చు. 35 దేశాలు 6 నెలల పాటు ప్రయోజనం వార్తా సంస్థ పీటీఐ నివేదిక ప్రకారం, శ్రీలంక 35 దేశాలకు వీసా-రహిత యాక్సెస్ సౌకర్యాన్ని ప్రకటించింది. వాటిలో భారతదేశం, అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు ఉన్నాయి. అక్టోబరు 1 నుంచి ఈ మార్పు అమల్లోకి రానుంది. 6 నెలల పాటు దీన్ని అమలు చేస్తున్నారు. ఈ మార్పును శ్రీలంక ప్రభుత్వ క్యాబినెట్ ఆమోదించింది. భారత్‌తో పాటు ఈ దేశాల నుంచి వచ్చే ప్రయాణికులు ప్రయోజనం శ్రీలంక పర్యాటక మంత్రి హరీన్ ఫెర్నాండోను ఉటంకిస్తూ నివేదిక పేర్కొంది. అక్టోబర్ 1 నుండి 35 దేశాల నుండి వచ్చే ప్రయాణికులకు శ్రీలంకకు వెళ్లడానికి వీసా అవసరం లేదు. ఈ పాలసీ ఆరు నెలలపాటు ఉంటుంది. చైనా, జర్మనీ, నెదర్లాండ్స్, బెల్జియం, స్పెయిన్, ఆస్ట్రేలియా, డెన్మార్క్, పోలాండ్, కజకిస్తాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, నేపాల్, ఇండోనేషియా, రష్యా, థాయిలాండ్‌తోపాటు భారతదేశం, అమెరికా, బ్రిటన్‌లు ఈ సదుపాయాన్ని పొందబోతున్నాయి. ఈ దేశాల పాస్‌పోర్ట్ హోల్డర్‌లకు కూడా సౌకర్యం.. మలేషియా, జపాన్, ఫ్రాన్స్, కెనడా, చెక్ రిపబ్లిక్, ఇటలీ, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, ఇజ్రాయెల్, బెలారస్, ఇరాన్, స్వీడన్, దక్షిణ కొరియా, ఖతార్, ఒమన్, బహ్రెయిన్, న్యూజిలాండ్ వంటి దేశాల పాస్‌పోర్ట్ హోల్డర్లు కూడా వీసా రహిత యాక్సెస్‌ను పొందబోతున్నారు. భారతీయులు వీసా ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు శ్రీలంక ఆర్థిక వ్యవస్థకు పర్యాటకం చాలా ముఖ్యమైనది. ప్రతి సంవత్సరం వివిధ దేశాల నుంచి లక్షలాది మంది పర్యాటకులు శ్రీలంకను సందర్శించేందుకు వస్తుంటారు. కొద్ది రోజుల క్రితమే శ్రీలంకలో వీసా ఆన్ అరైవల్ ఫీజును పెంచి వివాదం సృష్టించారు. శ్రీలంకలో వీసా ఆన్ అరైవల్ సౌకర్యాన్ని ఒక విదేశీ కంపెనీ నిర్వహిస్తోంది. భారతదేశం, చైనా, జపాన్, రష్యా, మలేషియా, థాయ్‌లాండ్, ఇండోనేషియా నుండి ప్రజలు ఎటువంటి రుసుము లేకుండా శ్రీలంకలో పర్యాటక వీసాలు పొందుతారు.

## ఏజెంట్లతో జాగ్రత్త సుమా? పెట్టుబడి పెట్టేముందు ఈ విషయాలు తెలుసుకోకపోతే నష్టపోతారు..

పెట్టుబడి పథకాలు మార్కెట్లో చాలానే ఉంటాయి. వాటిల్లో బెస్ట్ ఎంపిక చేసుకోవడం, దానిలో పెట్టుబడి పెట్టడం అనుకున్నంత సులభం కాదు. జాతీయ స్థాయిలో చాలా పథకాలు మనకు అందుబాటులో ఉంటాయి. వాటిని నేషనల్ సేవింగ్స్ స్కీమ్స్(ఎన్ఎస్ఎస్) అని పిలుస్తారు. వీటిల్లో పెట్టుబడి పెట్టేందుకు కొంత మంది ఏజెంట్ల ఆశ్రయిస్తారు. వారి ద్వారా తమ పెట్టుబడులను డైవర్సిఫై చేస్తుంటారు. అయితే మీ ఆర్థిక లక్ష్యాలను చేరుకోడానికి మీరు చేసే ఈ ప్రయత్నంలో మీరు విజయం సాధించాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి.. ముఖ్యంగా ఏజెంట్ ద్వారా పెట్టుబడులు పెట్టే వారు ఈ విషయాన్ని తప్పక తెలుసుకోవాలి. అందుకే నేషనల్ సేవింగ్స్ ఇన్‌స్టిట్యూట్ వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్న టాప్ సేవింగ్స్ స్కీమ్స్, ఏజెంట్ ద్వారా వాటిల్లో పెట్టుబడులు పెట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. నేషనల్ సేవింగ్స్ స్కీమ్స్ రకాలు ఇవి.. నేషనల్ సేవింగ్స్ ఇన్‌స్టిట్యూట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, నేషనల్ సేవింగ్స్ స్కీమ్‌లలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న పథకాలు ఇవి.. పోస్ట్ ఆఫీస్ సేవింగ్ అకౌంట్ నేషనల్ సేవింగ్ రికరింగ్ డిపాజిట్ అకౌంట్ నేషనల్ సేవింగ్ టైమ్ డిపాజిట్ అకౌంట్ జాతీయ పొదుపు నెలవారీ ఆదాయ ఖాతా సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ కిసాన్ వికాస్ పత్ర పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ సుకన్య సమృద్ధి ఖాతా మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ 2023 వీటిల్లో పెట్టుబడులు పెట్టేందుకు మీకు అధీకృత ఏజెంట్లు మీకు సహాయం చేస్తారు. అయితే వారిపై పూర్తిగా ఆధారపడటం మంచిది కాదు. ఏదైనా నిర్ణయాలు తీసుకునే ముందు మీ పరిశోధన చేయండి లేదా ఆర్థిక సలహాదారుని సంప్రదించండి నేషనల్ స్మాల్ సేవింగ్స్ స్కీమ్స్ లో ఏదైనా ఖాతా ను మీరు వ్యక్తిగతంగా పోస్టాఫీసు/బ్యాంక్ బ్రాంచ్‌ను సందర్శించడం ద్వారా డబ్బును స్వయంగా జమ చేయవచ్చు. కిసాన్ వికాస్ పత్ర, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, సుకన్య సమృద్ధి ఖాతా వంటి నిర్దిష్ట పథకాలకు ఆన్‌లైన్ డిపాజిట్లు చేసే సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. ఇప్పుడు ఏజెంట్ల ద్వారా పెట్టుబడి పెట్టే ముందు చేయాల్సిన, చేయకూడని అంశాలను పరిశీలిద్దాం. మొదటిగా ఏజెంట్ల సర్టిఫికెట్ ఆఫ్ అథారిటీ, ఏజెన్సీ చెల్లుబాటు తేదీని తనిఖీ చేయడం ద్వారా అధీకృత ఏజెంట్ల గుర్తింపును తెలుసుకోండి. దరఖాస్తు ఫారమ్‌ను మీరే పూరించండి. అయితే, ఏజెంట్ సహాయం/మార్గనిర్దేశం పొందవచ్చు. ఖాతా తెరవడం లేదా డిపాజిట్ చేయడం కోసం ఏజెంట్‌కు డబ్బు/పరికరాలు, పత్రాలను అందజేసేటప్పుడు ఏజెంట్ పూర్తి చేసిన అధీకృత రసీదులను అడగండి. ఈ రసీదు పుస్తకాలను ప్రభుత్వం ఏజెంట్లకు సరఫరా చేస్తుంది. ఖాతా మెచ్యూరిటీ అయ్యే వరకు కౌంటర్‌ఫాయిల్‌లను భద్రపరచండి. రసీదు ఇవ్వడానికి ఏజెంట్ తిరస్కరిస్తే ఆ విషయాన్ని పోస్టల్/జిల్లా అధికారులకు నివేదించండి. పెట్టుబడి పెట్టిన తేదీ నుంచి 10 రోజులలోపు ఏజెంట్ నుంచి పాస్‌బుక్ అందినట్లు నిర్ధారించుకోండి. పెట్టుబడి పెట్టిన తేదీ నుంచి 10 రోజులలోపు ఏజెంట్ నుంచి పాస్‌బుక్ అందని పక్షంలో, అపాయింటింగ్ అథారిటీకి ఫిర్యాదు చేయండిబీ ప్రాంతీయ డైరెక్టర్, నేషనల్ సేవింగ్స్ ఇన్స్టిట్యూట్‌బీ పోస్ట్‌మాస్టర్ కు ఫిర్యాదు చేయొచ్చు. పాస్‌బుక్‌లో పేర్కొన్న మొత్తం, తేదీ, స్టాంపు, సంతకం మొదలైన వాటి కచ్చితత్వాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత పోస్టాఫీసు నుంచి ధ్రువీకరించుకోండి. అనధికార వ్యక్తికి నగదును అందజేయవద్దు లేదా ఏజెంట్‌కు అనుకూలంగా చెక్కును జారీ చేయవద్దు. రూ. 10,000, అంతకంటే ఎక్కువ పెట్టుబడులకుబీ సంబంధిత పోస్ట్‌మాస్టర్‌కు అనుకూలంగా మాత్రమే చెక్కును జారీ చేయండి. మెచ్యూరిటీకి ముందు ఉపసంహరణ ఫారమ్‌ను పూరించవద్దు/సంతకం చేయవద్దు.



## దేశంలోని 540 నగరాల్లో టాటా ఛార్జింగ్ స్టేషన్లు.. ఈ కంపెనీలతో ఒప్పందం



టాటా మోటార్స్ తన ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ సదుపాయాలను మరింత మెరుగుపరచడానికి డెల్టా ఎలక్ట్రానిక్స్ ఇండియా, థండర్‌ప్లస్ సొల్యూషన్స్ అనే రెండు ప్రముఖ కంపెనీలతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలను మరింత సౌకర్యవంతంగా, అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యం పెట్టుకుంది టాటా. భారతదేశంలోని ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీలలో ఒకటైన టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో కూడా వేగంగా అభివృద్ధి చెందుతోంది. సంస్థ ఈ భాగస్వామ్యంలో 540 కొత్త ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్లు స్థాపించింది. తద్వారా ఎలక్ట్రిక్ వాహనాల యజమానులు ఛార్జింగ్ కోసం ఆప్షన్లను పొందవచ్చు. అలాగే వారు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎక్కువ దూరం ప్రయాణించవచ్చు. 50కి పైగా నగరాల్లో ఛార్జింగ్ స్టేషన్లు: టాటా మోటార్స్ ఈ ఛార్జింగ్ పాయింట్ 50 కంటే ఎక్కువ నగరాల్లో ఇన్‌స్టాల్ కానున్నాయి. ఈ నగరాల్లో 540కి పైగా ఛార్జింగ్ స్టేషన్లు నిర్మించనున్నారు. టాటా మోటార్స్ ప్రకారం, ఈ ఛార్జింగ్ స్టేషన్ ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, పూణె, కొచ్చి వంటి నగరాల్లో ఏర్పాటు కానున్నాయి. అలాగే, ఎక్కువగా ఉపయోగించే రూట్లలో ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను విస్తరించనున్నట్లు టాటా మోటార్స్ తన ప్రకటనలో తెలిపింది. తద్వారా కస్టమర్లు మరింత సౌలభ్యాన్ని పొందుతారు. ఈవీ వాహనాలకు మరింత ప్రోత్సాహాన్ని పొందుతారు. మీరు ఈ విధంగా ప్రయోజనం పొందుతారు. ఛార్జింగ్ సౌకర్యాలు సులభంగా అందుబాటులో ఉంటే, ఎక్కువ మంది ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలను అవలంబిస్తారు. ఇది కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా దేశ ఇంధన భద్రతను కూడా పెంచుతుంది. అదనంగా, టాటా మోటార్స్ రాబోయే సంవత్సరాల్లో కొత్త ఈవీ మోడళ్లను విడుదల చేయడానికి తన ఈవీ పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరింపజేస్తుందని, ఇది భారతీయ కస్టమర్ల అవసరాలు, ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడుతుందని స్పష్టం చేసింది. ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను ప్రోత్సహించడానికి ప్రాధాన్యత ఈ భాగస్వామ్యం ద్వారా టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను ప్రోత్సహించడమే కాకుండా, స్థిరమైన, పర్యావరణ అనుకూల రవాణా వ్యవస్థను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దశ భారతదేశ ఈవీ పరిశ్రమ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, దేశం క్లీన్, గ్రీన్ ఎనర్జీ వైపు పయనించడంలో సహాయపడుతుందని కంపెనీ విశ్వసిస్తోంది.

## ఇకపై జొమాటోలో ఆ సేవలు కూడా.. పేటీఎంతో రూ. 2వేల కోట్ల డీల్..

ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ జొమాటో తన సేవలను విస్తరిస్తోంది. కేవలం ఫుడ్ డెలివరీకి మాత్రమే పరిమితం కాకుండా ఇతర సేవలను సైతం యూజర్లకు అందిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే జొమాటో యూపీఐ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. జొమాటో నుంచి ఫుడ్ ఆర్డర్ చేసుకొని పేమెంట్ కోసం ఇతర పేమెంట్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించుకునే పనిలేకుండా నేరుగా జొమాటోలోనే పేమెంట్ చేసేందుకు గాను ఈ సేవలను తీసుకొచ్చినట్లు కంపెనీ ప్రకటించింది. ఇదిలా ఉంటే తాజాగా మరో కొత్త సర్వీస్‌ను జొమాటో పరిచయం చేసింది. జొమాటోలో ఇకపై టికెట్లు, ఈవెంట్ టికెట్లు బుక్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా పేటీఎంతో జొమాటో డీల్ చేసుకుంది. పేటీఎంకు చెందిన మూవీ, ఈవెంట్స్ టికెటింగ్ వ్యాపారాలను కొనుగోలు చేయనున్నట్టు జొమాటో ఓ ప్రకటన విడుదల చేసింది. ఎంటర్‌టైన్‌మెంట్ సెగ్మెంట్‌లోనూ సత్తా చాటేందుకు జొమాటో ఈ నిర్ణయం తీసుకుంది. మూవీ, ఈవెంట్స్ టికెటింగ్ వ్యాపారాలను 244.2 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేయనున్నట్లు జొమాటో ప్రకటించింది. మన కరెన్సీలో చెప్పాలంటే సుమారు రూ. 2వేల కోట్లకు పైమాటే. కాగా ప్రస్తుతం ఈ రంగంలో బుక్‌మై షో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. అయితే లు, లైవ్ ఈవెంట్ల కోసం భారతదేశ ఆన్‌లైన్ టికెటింగ్ మార్కెట్‌లో పోటీనిచ్చేందుకే జొమాటో ఈ నిర్ణయం తీసుకుంది. టికెట్లను విక్రయించే 'టికెట్ న్యూ' ప్లాట్‌ఫామ్‌తో పాటు లైవ్ ఈవెంట్లకు టికెట్లను నిర్వహించే 'ఇన్‌సైడర్' ప్లాట్‌ఫామ్‌ని విక్రయించడం ద్వారా తన మార్కెట్ వాటాను పేటీఎం జొమాటోకు అప్పగించనుంది. ఈ కొనుగోలుతో వచ్చే రెండేళ్లలో నాన్ కోర్ వ్యాపారాల్లో ఆదాయం మూడు రెట్లు పెరుగుతుందని తమ షేర్ హోల్డర్స్‌కి లెటర్‌లో పేర్కొంది.




## ఉచితంగా నెట్‌ఫ్లిక్స్ సేవలు పొందే అవకాశం.. స్పెషల్ రీఛార్జ్ ప్లాన్స్

టెలికం కంపెనీల మధ్య నెలకొన్న పోటీ నేపథ్యంలో యూజర్లను ఆకర్షిస్తున్నాయి. ఇటీవల టెలికం కంపెనీలు రీఛార్జ్ ధరలను పెంచిన తర్వాత యూజర్లను అట్రాక్ట్ చేసే పనిలో పడ్డాయి. ఇందులో భాగంగానే రకరకాల ఆఫర్లను అందిస్తున్నాయి. ముఖ్యంగా ఓటీటీ ప్లాట్‌ఫామల వినియోగం పెరిగిన తర్వాత వారిని టార్గెట్ చేసుకొని రీఛార్జ్ ప్లాన్స్‌ను తీసుకొస్తున్నారు. ఇందులో భాగంగానే పలు టెలికం సంస్థలు నెట్‌ఫ్లిక్స్‌ను ఉచితంగా అందించే ప్లాన్స్‌ను అందిస్తున్నాయి. జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాల్లో నెట్‌ఫ్లిక్స్ ఉచితంగా లభిస్తున్న కొన్ని బెస్ట్ రీఛార్జ్ ప్లాన్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. నెట్‌ఫ్లిక్స్ ఉచితంగా లభిస్తున్న రీఛార్జ్ ప్లాన్స్‌లో రూ. 1299 ఒకటి. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే నెట్‌ఫ్లిక్స్‌ను ఉచింగా యాక్సెక్ చేసుకోవచ్చు. 84 రోజుల వ్యాలిడిటీ లభించే ఈ ప్లాన్ ద్వారా అన్‌లిమిటెడ్ కాల్స్ పొందొచ్చు. రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. మొత్తం 168 జీబీ డేటా పొందొచ్చు. రోజుకు 2 జీబీ డేటా పొందొచ్చు. ఇక జియో అందిస్తోన్న మరో బెస్ట్ రీఛార్జ్ ప్లాన్స్‌లో రూ. 1799 ఒకటి. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 84 రోజులు వ్యాలిడిటీ లభిస్తుంది. రోజూ 3 జీబీ డేటా పొందొచ్చు. అలాగే అన్‌లిమిటెడ్ కాల్స్, రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లతో పాటు నెట్‌ఫ్లిక్స్ ఉచితంగా యాక్సెస్ చేసుకోవచ్చు. నెట్ ఫ్లిక్స్ ఉచితంగా పొందేలా వొడాఫోన్ ఐడియా రూ. 1198 రీఛార్జ్ ప్లాన్‌ను అందిస్తోంది. ఈ ప్లాన్ మొత్తం 70 రోజుల పాటు 2 జీబీ డేటా పొందొచ్చు. మొత్తం 140 జీబీ పొందొచ్చు. అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. వొడాఫోన్ ఐడియా అందిస్తోన్న మరో బెస్ట్ ప్లాన్ రూ. 1599. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 84 రోజులపాటు వ్యాలిడిటీ లభిస్తోంది. ప్రతీ రోజూ 2.5 జీబీ డేటా పొందొచ్చు. మొత్తం 210 జీబీ డేటా లభిస్తుంది. ఇక ఉచిత నెట్‌ఫ్లిక్స్‌తో పాటు.. అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. ఇక ఎయిర్ కూడా ఇలాంటి ఒక ప్లాన్‌ను అందిస్తోంది.ఎయిర్‌టెల్ తీసుకొచ్చిన రూ.1798 ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 84 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. ప్రతీ రోజూ 3 బీబీ డేటా చొప్పున మొత్తం 252 జీబీ డేటా పొందొచ్చు. అన్‌లిమిటెడ్ కాల్స్‌తో పాటు, రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లుపొందొచ్చు. అన్‌లిమిటెడ్ 5జీ డేటా లభిస్తుంది.



# బ్రేక్‌ఫాస్ట్‌లో మొలకెత్తిన పెసర్లు తింటే

# ఈ వ్యాధులన్నీ పరార్..!



పెసర పప్పుల్లో మన శరీరానికి అవసరమైన అమైనో ఆమ్లాలు, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అంతేకాదు వీటిలో ప్రోటీయోలైటిక్ ఎంజైమ్స్ కూడా ఉంటాయి. అలసటను పోగొట్టేందుకు, హాయిగా నిద్రపోయేందుకు పెసరపప్పు ఎంతగానో సహాయపడుతుంది. వీటితో పాటుగా మొలకెత్తిన పెసరపప్పును కూడా తినొచ్చు. ఉదయం బ్రేక్



ఫాస్ట్ లో మొలకెత్తిన పెసర్లను తినటం వల్ల ఆరోగ్యం బేషుగ్గా ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మొలకెత్తిన పెసర్లలో యాంటీ ఆక్సిడెంట్లు, క్లోరోఫిల్, విటమిన్-సి లు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. మొలకెత్తిన పెసర్లను బ్రేక్‌ఫాస్ట్‌లో తినటం వల్ల మన రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అంతేకాదు ఇది మన శరీరాన్ని నిర్విషీకరణ చేయడానికి కూడా సహాయపడుతుంది. అలాగే, జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది. మొలకెత్తిన పెసర్లలో ఐరన్ కూడా మెండుగా ఉంటుంది. శరీరంలో హిమోగ్లోబిన్ పరిమాణం పెరుగుతుంది. దీంతో రక్తహీనత సమస్య పోతుంది. మొలకెత్తిన పెసర్లలో ఫైబర్ కంటెంట్ మెండుగా ఉంటుంది. ఇది మన జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడానికి సహాయపడతాయి. ఎసిడిటీ, కడుపు నొప్పి, పుల్లని త్రేన్పులు వంటి జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది. ఇది జీవక్రియను కూడా పెంచుతుంది. అంతేకాదు, చర్మానికి కూడా మేలు చేస్తుంది. మొలకెత్తిన పెసర్లతో రక్తప్రసరణ మెరుగ్గా ఉంటుంది. రక్తం గడ్డకట్టే సమస్య తొలగిపోతుందని నిపుణులు చెబుతున్నారు. మొలకెత్తిన పెసర్లు చర్మ సంరక్షణలో కూడా మేలు చేస్తాయి. ప్రతి రోజూ ఉదయం బ్రేక్ ఫాస్ట్ లో మొలకెత్తిన పెసర్లను తింటే మన చర్మం కూడా ఆరోగ్యంగా ఉంటుంది. మొలకెత్తిన పెసర్లను తినటం వల్ల వృద్ధాప్య ఛాయల్ని దూరం చేస్తుంది. మన చర్మాన్ని యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. మొలకెత్తిన పెసరలో విటమిన్ ఎ ఉంటుంది. ఇది మన కళ్లకు మేలు చేస్తుంది. దీన్ని మన రోజువారీ ఆహారంలో భాగం చేసుకుంటే కంటిచూపు పెరుగుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు మొలకెత్తిన పెసర్లు చాలా మంచిది. రక్తంలో చక్కెర స్థాయిని సమతుల్యం చేయగల సామర్థ్యం వీటికి ఉంది. ప్రతిరోజు గుప్పెడు తింటే గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. మొలకెత్తిన పెసర్లను తింటే సంతానోత్పత్తికి ఉపయోగపడుతుంది. శరీర లోపలి భాగాలను శక్తివంతం చేస్తుంది. మొలకెత్తిన పెసర్లు గర్భిణీలకు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటాయి. అధిక బరువుతో ఇబ్బంది పడేవారికి మొలకెత్తిన పెసర్లు బరువు తగ్గడానికి తోడ్పడుతాయి. శరీరంలో కొవ్వు పెరగకుండా చేస్తుంది.

## మీకు డయాబెటిస్ ఉందా..?

### రోజుకు రెండుసార్లు ఇలాంటి టీ తాగండి చాలు..!



పాలు, చక్కెర కలిపి తయారు చేసిన టీ తాగటం మానేస్తే మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్న మాట. కానీ, డయాబెటిక్ పేషెంట్లు టీ ఎలా తాగాలో ప్రత్యేకించి చెబుతున్నారు. మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ డైట్ విషయంలో ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు. షుగర్ లెవల్స్ మెయింటెయిన్ చేయడం తప్పనిసరి అంటున్నారు. షుగర్ బాధితులు దూరంగా ఉండాల్సిన ఆహారాల్లో టీ కూడా ఒకటి. ఇందులో పాలు, పంచదార ఉన్నందున దీనిని నివారించడం మంచిదని చెబుతున్నారు.. కానీ, డయాబెటిక్ పేషెంట్లు ఎలాంటి టీ తాగితే మేలు చేస్తుందో ఇక్కడ తెలుసుకుందాం.. 1. గ్రీన్ టీ మధుమేహ వ్యాధిగ్రస్తులకు అత్యంత ఆరోగ్యకరమైన టీలలో గ్రీన్ టీ ఒకటి. గ్రీన్ టీలోనిపాలీఫెనాల్స్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. అంతే కాదు, గ్రీన్ టీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. 2.దాల్చిన చెక్క టీ దాల్చిన చెక్క టీ మధుమేహాన్ని నియంత్రించడంలో ఉత్తమమైనది. దాల్చినచెక్క రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడానికి, ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దాల్చిన చెక్క టీ చేయడానికి, ఒక కప్పు నీటిలో దాల్చిన చెక్క చిన్న ముక్క వేసి కాసేపు మరగనివ్వాలి. ఆ తర్వాత టీకి బదులుగా తాగేయాలి. 3. మెంతి టీ డయాబెటిక్ బాధితులకు మెంతి టీ మరొక గొప్ప ఎంపిక. మెంతులలో ఫైబర్ ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర శోషణను తగ్గిస్తుంది. మెంతి టీ చేయడానికి, ఒక కప్పు వేడి నీటిలో ఒక చెంచా మెంతులు వేసి 10 నిమిషాలు అలాగే పక్కన పెట్టి తాగేయండి. రుచి కోసం కావాలంటే మీరు నిమ్మరసం కూడా యాడ్ చేసుకోవచ్చు. 4. వాముతో తయారు చేసిన టీ వాము జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. వాము టీ తయారు చేయడానికి ఒక గ్లాస్ నీటిలో పావు చెంచా వాము వేసి 5 నిమిషాలు మరిగించండి. కాస్త ఆ తర్వాత వడకట్టి తాగాలి. 5. తులసి టీ తులసి టీలో యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచే గుణాలు కూడా ఇందులో ఉన్నాయి. తులసి ఆకులు హైపోగ్లైసీమిక్ ప్రభావాలను కలిగి ఉన్నాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. దీని కోసం, ఒక కప్పు వేడి నీటిలో కొన్ని తులసి ఆకులను వేసి 5 నిమిషాలు మూత పెట్టి పక్కన పెట్టుకోవాలి. ఆ తర్వాత రుచి కోసం కొంచెం తేనె కలుపుకుని తాగేయొచ్చు. చివరగా, మధుమేహులు ఇలాంటి టీ తాగుతున్నప్పుడు దానికి చక్కెర, లేదా తేనె కలుపుకోవడం మంచిదికాదు. రుచి కోసం కావాలంటే మీరు దాల్చినచెక్క పొడి లేదా ఏలకుల పొడి వేసుకుని తాగొచ్చు. మరీ ముఖ్యంగా ఇలాంటి ఇంటి చిట్కాలు, ఆయుర్వేద మందులు వాడే ముందు..మీరు మీ వైద్యుడిని సంప్రదించండి. దీనితో పాటు, ఆరోగ్యకరమైన ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, వైద్యుల సలహాలను అనుసరించడం చాలా ముఖ్యం.

### గుండె సమస్యలకు దానిమ్మ రసం దివ్యౌషధం..

## రోజుకి గ్లాసుడు తాగితే చాలు!



ఫైబర్, విటమిన్లు, ఖనిజాలతో నిండిన దానిమ్మ పండు శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నందున్న శరీర కణాలను రక్షించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. ఇది దీర్ఘకాలిక మంటను తగ్గించడంలో, టైప్-2 మధుమేహం వంటి వ్యాధులను నివారించడంలో కూడా ప్రభావవంతంగా పనిచేస్తుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు వ్యతిరేకంగా ప్రతిఘటించే సామర్థ్యం దానిమ్మపండులోని కొన్ని భాగాల్లో ఉంటాయని అధ్యయనాలు చెబుతున్నాయి. దానిమ్మపండులో పాలీఫెనోలిక్ అనే ప్రయోజనకరమైన సమ్మేళనం ఉంటుంది. ఈ పండు గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. దానిమ్మ రసం తాగితే ఛాతీ నొప్పి తీవ్రత తగ్గుతుందని నిపుణులు అంటున్నారు. కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా దానిమ్మ రసం నివారిస్తుంది. అందుకే ఈ జ్యూస్‌ని రెగ్యులర్‌గా తాగితే కిడ్నీలు బాగుంటాయని నిపుణులు సూచిస్తుంటారు. దానిమ్మ రసం నోటి దుర్వాసనను తగ్గిస్తుంది. నోటిలోని బ్యాక్టీరియాను తగ్గించడం ద్వారా దంత క్షయాన్ని నివారిస్తుంది. క్రమం తప్పకుండా దానిమ్మ రసాన్ని తింటే జీర్ణశక్తి మెరుగుపడుతుంది. దానితో పాటు ప్రేగులలో ఉండే ప్రయోజనకరమైన బ్యాక్టీరియా సంఖ్య కూడా పెరుగుతుంది. ఫలితంగా గ్యాస్-గుండె మంట సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. దానిమ్మలో ఉండే ఎల్లాగిటానిన్ అనే యాంటీఆక్సిడెంట్ అల్జీమర్స్, పార్కిన్సన్స్ వ్యాధులను నివారించడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తుంది.



## ఇలాంటి ఛాతీ నొప్పిని నమ్మితే డేంజర్..!

### అది ప్రాణాంతక గుండె జబ్బులకు సంకేతం కావొచ్చు..!



హార్ట్ ఎటాక్, గుండెపోటు ప్రస్తుతం ఇలాంటి ప్రజల్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ రోజుల్లో చాలా మంది గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. కానీ, మన శరీరంలో ఈ గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించిన కొన్ని సంకేతాలు ముందుగానే కనిపిస్తాయని, వాటిని మనం పెద్దగా పట్టించుకోకపోవటం వల్లే గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాలు, మరణాలు సంభవిస్తున్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. కానీ, గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాలకు ముందు కనిపించే లక్షణాలు, సంకేతాలలో ఛాతీ నొప్పి ఒకటి. అయితే, మనలో చాలా మందికి ఛాతీ నొప్పి అనిపిస్తుంది.. కానీ, కొన్ని రకాల చాతీ నొప్పి ప్రమాదం అంటున్నారు నిపుణులు. ఇలాంటి చాతి నొప్పి కొన్నిసార్లు అకస్మాత్తుగా చాలా తీవ్రంగా మారుతుంది. ఆ తర్వాత తగ్గిపోతుంది. అలాగే, కొన్నిసార్లు ఇది తక్కువ వ్యవధిలో జరుగుతుంది. తేలికపాటిగా వచ్చిపోతుంది.. నొప్పితో పాటు, కొందరికి ఛాతీలో మంటగా అనిపిస్తుంది. అయితే, కొన్ని రకాల ఛాతీ నొప్పి గుండె జబ్బులకు సంకేతం కావచ్చు.. దానిని విస్మరిస్తే అది ప్రాణాలకే ప్రమాదం అవుతుంది. ప్రస్తుతం గుండె సంబంధిత వ్యాధుల కేసులు వేగంగా పెరుగుతున్నాయి. గుండె జబ్బుల విషయంలో శరీరంలో కొన్ని సంకేతాలు కనిపిస్తాయి. ఈ సంకేతాలను గుర్తించడం ద్వారా సమయానికి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చునని నిపుణులు చెబుతున్నారు.. అందులో భరించలేనంతగా వచ్చే ఛాతీ నొప్పి చిన్నదే. దీంతో పెద్దగా ముప్పు ఏమీ ఉండదు. కానీ కొన్ని సందర్భాల్లో నొప్పి మెడ, దవడకు, తరువాత వెనుకకు లేదా కిందకి, ఒకటి లేదా రెండు చేతులకు వ్యాపిస్తుంది. మీరు ఈ రకమైన నొప్పిని అనుభవిస్తున్నట్లయితే, దానిని అస్సలు విస్మరించకూడదని వైద్య ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే ఈ నొప్పి గుండె సంబంధిత సమస్యలకు ప్రత్యక్ష కారణం కావచ్చునని చెబుతున్నారు. వీటిని నిర్లక్ష్యం చేయడం వల్ల గుండెపోటు, పక్షవాతం వచ్చే ప్రమాదం ఉంది. అటువంటి పరిస్థితిలో, వివిధ రకాల ఛాతీ నొప్పి, దానితో సంబంధం ఉన్న వ్యాధుల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. గుండె సంబంధిత ఛాతీ నొప్పి.. నిపుణుల ప్రకారం.. ఛాతీ నొప్పి సాధారణంగా గుండె జబ్బులతో ముడిపడి ఉంటుంది. అయితే గుండె జబ్బులు ఉన్న చాలా మంది వ్యక్తులు తేలికపాటి అసౌకర్యాన్ని అనుభవిస్తుంటారు. వారు వాస్తవానికి నొప్పిని వర్ణించలేరు. అటువంటి పరిస్థితిలో గుండెపోటు లేదా ఏదైనా ఇతర గుండె సమస్య కారణంగా ఛాతీ అసౌకర్యానికి గురవుతుంటారు. ఈ క్రింది లక్షణాలు ఉంటే విస్మరించకండి.. వికారం లేదా వాంతులు చల్లని చెమట శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. గుండె వేగంగా కొట్టుకుంటుంది మైకము లేదా బలహీనత ఛాతీలో ఒత్తిడి, భారం, దహనం లేదా బిగుతు వెన్ను, మెడ, దవడ, భుజాలు, ఒకటి లేదా రెండు చేతులను నలిపివేస్తున్నట్టుగా, కత్తితో పొడిచేస్తున్నట్టుగా నొప్పి నొప్పి కొన్ని నిమిషాల కంటే ఎక్కువ ఉంటుంది. చర్యతో మరింత తీవ్రమవుతుంది, కొంతకాలం తర్వాత వెళ్లి తిరిగి వస్తుంది. ఇతర రకాల ఛాతీ నొప్పి.. ఛాతీలో నొప్పి గుండెకు సంబంధించినదా లేక మరేదైనా కారణమా అని చెప్పడం కష్టం. అటువంటి పరిస్థితిలో మీరు దానిని గుర్తించడం ద్వారా నొప్పిని గుర్తించవచ్చు. సాధారణంగా, మీరు ఈ క్రింది లక్షణాలను అనుభవిస్తే గుండె సమస్య కారణంగా ఛాతీ నొప్పి వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది. మింగడానికి ఇబ్బందిగా ఉంటుంది. నొప్పి ఎక్కువ సమయం ఉంటుంది. మీరు మీ శరీర స్థితిని మార్చినప్పుడు తగ్గిపోవటం గానీ, లేదంటే మరింత తీవ్రంగా గానీ, మారుతుంది. పుల్లని రుచి లేదా ఆహారం నోటిలోకి తిరిగి రావడం గుండెల్లో మంట క్లాసిక్ లక్షణాలు రొమ్ము ఎముక వెనుక బాధాకరమైన, మండే అనుభూతి కలుగుతుంది. గుండె లేదా కడుపు సమస్యల వల్ల సంభవించవచ్చు.

## మాంసాహారం ఎక్కువగా తినేవారిలో ఈ క్యాన్సర్ ముప్పు ఎక్కువ!

మాంసం తినేవారికి కొలొరెక్టల్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని తాజా అధ్యయనంలో వెల్లడైంది. కొలొరెక్టల్ క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలను ప్రభావితం చేసే ఒక ముఖ్యమైన సవాలు, వైద్య పరిశోధకులు ఆందోళన చెందుతున్నారు. పెద్దప్రేగు క్యాన్సర్ జీర్ణవ్యవస్థలోని ప్రధాన అవయవాలను ప్రభావితం చేస్తుంది. ఇది పోషకాలను గ్రహించడంలో, కడుపు నుండి వ్యర్థాలను తొలగించడంలో జోక్యం చేసుకుంటుంది. కొన్ని ప్రమాద కారకాలు ఈ క్యాన్సర్‌తో సంబంధం కలిగి ఉంటాయి. మాంసాహారం ఎక్కువగా తినడం వల్ల పెద్దపేగు క్యాన్సర్ కూడా వస్తుంది. తగినంత వ్యాయామం చేయకపోవడం, స్థూలకాయంగా ఉండటం, ఆల్కహాల్ లేదా పొగాకు తాగడం, పండ్లు, కూరగాయలు తక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం, ఫైబర్, కొవ్వు అధికంగా ఉన్న ఆహారం తీసుకోవడం వంటివి పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. ముఖ్యంగా రెడ్ మీట్ లేదా ప్రాసెస్ చేసిన మాంసాన్ని దీర్ఘకాలికంగా తీసుకోవడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మాంసాలను అధిక ఉష్ణోగ్రతల వద్ద వండినప్పుడు, అవి క్యాన్సర్ కారక రసాయనాలను ఉత్పత్తి చేస్తాయి. సమతుల్య ఆహారం, వ్యాయామం, ఆరోగ్యకరమైన శరీర బరువును నిర్వహించడం, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటం వంటి ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా పెద్దప్రేగు క్యాన్సర్‌ను నివారించవచ్చు. పెద్దప్రేగు క్యాన్సర్ లక్షణాలు: మలబద్ధకం, విరేచనాలు, మలంలో రక్తం, మలవిసర్జన సమయంలో కడుపునొప్పి, రక్తహీనత, అలసట, బరువు తగ్గడం వంటివి పట్టించుకోవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పెద్దప్రేగు క్యాన్సర్ లక్షణాలను అర్థం చేసుకోవడం ద్వారా, వ్యాధిని ముందస్తుగా గుర్తించి చికిత్స చేయడం ద్వారా ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చు.



## పుచ్చగింజల్ని వృద్ధాగా పారేస్తున్నారా? ఈ విషయం తెలిస్తే భద్రంగా దాచేస్తారు..

వేసవిలో పుచ్చకాయలు పుష్కలంగా అందుబాటులో ఉంటాయి. రుచితోపాటు వేసవి తాపాన్ని నివారించడంలో పుచ్చకాయలు ఉపయోగపడతాయి. అయితే పుచ్చ కాయ విత్తనాలు వృద్ధాగా పారేస్తున్నారా? ఇకపై అలా చేయకండి. ఎందుకంటే పుచ్చకాయ మాదిరిగానే దాని గింజల్లో కూడా ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. పుచ్చకాయ గింజలను బయటకు తీసి నీటితో బాగా శుభ్రం చేయాలి. తర్వాత వీటిని పొట్టు తీసి ఎండలో బాగా ఆరబెట్టాలి. ఒలిచిన పుచ్చకాయ గింజలు కూడా మార్కెట్‌లో దొరుకుతాయి. జర్నల్ ఆఫ్ ఫార్మాకోగ్నోసి అండ్ ఫైటోకెమిస్ట్రీలో ప్రచురించబడిన పరిశోధన ప్రకారం.. పుచ్చకాయ విత్తనాలను (క్షయవ్యాధి) చికిత్సలో ఉపయోగిస్తారు. ఊపిరితిత్తులలో బ్యాక్టీరియా చేరడం వల్ల దగ్గు సంభవిస్తుంది. మీకు కూడా దగ్గు ఉంటే ఈ గింజలు తీసుకోవచ్చు. మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా పుచ్చ విత్తనాలు ఎంతో మేలు చేస్తాయి. పుచ్చకాయ గింజలు మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచడంలోనూ సహాయపడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. కిడ్నీలలో ఏర్పడే రాళ్లను నియంత్రిస్తుంది. మూత్రపిండాలపై ఒత్తిడిని నివారిస్తుంది. పుచ్చకాయ గింజల్లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది నరాల, కండరాల సంకోచంలో సహాయపడుతుంది. ఈ పండు గింజలు గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి కూడా సహాయపడతాయి.

Crime News ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

6 మార్చి 2026

## అలీబాబా క్వెన్ ఎఐ విభాగం అధిపతి రాజీనామా




చైనా టెక్ దిగ్గజం అలీబాబా గ్రూప్ కు చెందిన క్వెన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం అధిపతి లిన్ జున్యాంగ్ బుధవారం తన పదవికి రాజీనామా చేశారు. ”బై నా ప్రియమైన క్వెన్,” అని ఆయన సోషల్ మీడియా వేదిక ఎక్స్ లో సంక్షిప్తంగా పోస్టు చేశారు. అయితే ఆయన కారణాలను వెల్లడించలేదు. ఈ ఏడాది క్వెన్ విభాగాన్ని వీడిన మూడవ సీనియర్ అధికారి లిన్. క్వెన్ పోస్ట్-ట్రైనింగ్ విభాగానికి నాయకత్వం వహించిన యు బోవెన్ కూడా రాజీనామా చేసినట్లు చైనీస్ మీడియా సంస్థ లేట్‌పోస్ట్ తెలిపింది.జనవరిలో కోడింగ్ పరిశోధన శాస్త్రవేత్త హుయ్ బిన్యువాన్ నిష్క్రమించారు. నిష్క్రమణలపై స్పందించేందుకు అలీబాబా అధికారులు స్పందించలేదు. ఇదే సమయంలో హాంకాంగ్ మార్కెట్‌లో అలీబాబా షేర్లు 2.8% తగ్గి ముగిశాయి. మధ్యాహ్న ట్రేడింగ్‌లో 4% వరకు పతనమయ్యాయి. ఇటీవల క్వెన్ నవీకరించిన ఉత్పత్తులను విడుదల చేసిన రెండు రోజులకే ఈ రాజీనామా చోటుచేసుకుంది. క్వెన్ మొబైల్ యాప్ నెలవారీ క్రియాశీల వినియోగదారులు జనవరిలో 31.05 మిలియన్ల నుంచి ఫిబ్రవరిలో 203 మిలియన్లకు పెరిగినట్లు ఎఐసిపిబి వెల్లడించింది. ప్రస్తుతం ఇది ఓపెన్ ఎఐ యొక్క 'చాట్ బాట్' మరియు బైట్ డాన్స్ డౌబావో యాప్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా మూడవ స్థానంలో ఉంది. 2023 నుంచి అలీబాబా 400కు పైగా ఓపెన్ సోర్స్ 'క్వెన్' మోడళ్లను విడుదల చేసింది. ఈ మోడళ్లు ఇప్పటివరకు ఒక బిలియన్ సార్లు డౌన్‌లోడ్ చేయబడ్డాయని సంస్థ పేర్కొంది.

## చాట్‌జిపిటికి పెంటాగన్‌తో ఒప్పందం దెబ్బ




అమెరికా రక్షణ శాఖ (పెంటాగన్)తో ఓపెన్ ఎఐ కుదుర్చుకున్న వివాదాస్పద ఒప్పందంపై యూజర్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రత్యర్థి సంస్థ ఆంత్రోపిక్ తమ ఎఐ సాంకేతికతను సామూహిక నిఘాకు లేదా అటానమస్ ఆయుధాలకు ఉపయోగించకూడదని నిబంధన విధించడంతో పెంటాగన్ ఆ సంస్థను పక్కన పెట్టింది. ఆ వెంటనే చాట్‌జిపిటి మాతృసంస్థ ఓపెన్ ఎఐ రంగంలోకి దిగి ఈ ఒప్పందాన్ని సొంతం చేసుకోవడంపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీని ఫలితంగా అమెరికాలో చాట్‌జిపిటి యాప్ తొలగింపులు (అన్‌ఇన్‌స్టాల్) ఒక్కసారిగా 295 శాతం పెరగగా, వన్‌స్టార్ రేటింగ్‌లు 775 శాతం పెరిగాయి. ఎఐ సాంకేతికతను అమెరికన్లపై నిఘా పెట్టడానికి, యుద్ధాల్లో ఉపయోగించడానికి ఓపెన్ ఎఐ అంగీకరించడంతో నిరసన వ్యక్తం అవుతోంది. రక్షణ ఒప్పందాలకు దూరంగా ఉంటామని ప్రకటించిన ప్రత్యర్థి సంస్థ ఆంత్రోపిక్‌కి చెందిన క్లాడ్ యాప్ డౌన్‌లోడ్లు 88 శాతం పెరిగి, అమెరికా యాప్ స్టోర్‌లో నంబర్ వన్ స్థానానికి చేరుకుంది.ఈ వివాదంపై ఓపెన్ ఎఐ సిఇఒ శామ్ ఆల్ట్‌మాన్ స్పందిస్తూ.. పెంటాగన్ ఒప్పందం జరిగిన తీరు అస్తవ్యస్తంగా ఉందని అంగీకరించారు. ఆంత్రోపిక్‌తో పెంటాగన్‌కు విభేదాలు వచ్చిన వెంటనే ఈ ఒప్పందం చేసుకోవడం వల్ల యూజర్లకు తప్పుడు సంకేతాలు వెళ్లాయన్నారు. తమ ఎఐ సాంకేతికతను అమెరికన్లపై నిఘా పెట్టడానికి లేదా అటానమస్ ఆయుధాల తయారీకి ఉపయోగించకూడదనే నిబంధనలను స్పష్టం చేసినాకే తాము రక్షణ శాఖతో కలిసి పనిచేస్తున్నామని ఆయన వివరించారు.

## ఫిబ్రవరిలో రూ.1.83 లక్షల కోట్లకు చేరిన స్థూల జీఎస్‌టీ వసూళ్లు




జీఎస్‌టీ వసూళ్లు ఫిబ్రవరి నెలలో భారీగా నమోదయ్యాయి. 2026 ఫిబ్రవరి నెలకు గాను రూ.1.83 లక్షల కోట్ల స్థూల జీఎస్‌టీ వసూలైనట్లు కేంద్రం ఆదివారం విడుదల చేసిన అధికారిక గణాంకాలు వెల్లడించాయి. అంతకుముందు నెలతో పోలిస్తే ఇది 8.1 శాతం అధికం కావడం విశేషం.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో ఫిబ్రవరి 28 నాటికి మొత్తం స్థూల జీఎస్‌టీ ఆదాయం రూ.20.27 లక్షల కోట్లకు చేరింది. వార్షిక ప్రాతిపదికన చూస్తే ఇది 8.3 శాతం వృద్ధిని సూచిస్తోంది. ఇక ఫిబ్రవరిలో రూ.22,595 కోట్ల రీఫండ్లు చెల్లించారు. రీఫండ్లు సర్దుబాటు చేసిన తర్వాత నికర జీఎస్‌టీ ఆదాయం రూ.1.61 లక్షల కోట్లుగా నమోదైంది.దేశీయ లావాదేవీల ద్వారా వచ్చిన ఆదాయం 5.3 శాతం వృద్ధితో రూ.1.36 లక్షల కోట్లుగా ఉండగా.. దిగుమతుల ద్వారా వచ్చిన రాబడిలో మాత్రం 17.2 శాతం భారీ వృద్ధి కనిపించింది. దిగుమతుల ద్వారా రూ.47,837 కోట్లు సమకూరాయి. అయితే, సెస్ వసూళ్లు మాత్రం ఆందోళనకరంగా తగ్గాయి. గతేడాది ఫిబ్రవరిలో రూ.13,481 కోట్లుగా ఉన్న నికర సెస్.ఈసారి రూ.5,063 కోట్లకు పడిపోయింది.రాష్ట్రాల వారీగా చూస్తే మిశ్రమ ఫలితాలు కనిపించాయి. పారిశ్రామిక రాష్ట్రాల్లో వృద్ధి నమోదు కాగా, వనరుల ఆధారిత రాష్ట్రాల్లో వసూళ్లు తగ్గాయి. మహారాష్ట్ర రూ.10,286 కోట్ల వసూళ్లతో దేశంలోనే అగ్రస్థానంలో నిలవగా.. కర్ణాటక, గుజరాత్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, రాజస్థాన్, బీహార్ వంటి రాష్ట్రాల్లో సానుకూల వృద్ధి నమోదు కాగా.. పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, ఒడిశా, ఝార్ఖండ్ వంటి రాష్ట్రాల్లో ఆదాయం తగ్గింది.జీఎస్‌టీ 2.0 తర్వాత వసూళ్లు స్థిరంగా పెరుగుతున్నాయని, ఆర్థిక వ్యవస్థలో డిమాండ్ బలంగా ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. దిగుమతుల రాబడి పెరగడం అంతర్జాతీయ వాణిజ్య కార్యకలాపాల జోరును సూచిస్తోందని పేర్కొన్నారు.

# భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



పశ్చిమాసియాలో బాంబుల వర్షం కురుస్తోంది. మరోవైపు ప్రపంచ ఇంధన సరఫరాకు జీవనాడి అయిన హర్మూజ్ జలసంధిని ఏ నౌక దాటాలని చూసినా నిప్పుపెడతామని ఇరాన్ చేసిన హెచ్చరికలతో చమురు ధరలు పెరుగుతున్నాయి. ఈ అంతర్జాతీయ పరిణామాలు రానున్న రోజుల్లో దేశీయంగా ఎలాంటి ప్రభావం చూపుతాయో తెలియని అనిశ్చితి మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీస్తోంది. దీంతో బుధవారం దేశీయ మార్కెట్లు భారీ నష్టాల్లో ప్రారంభమయ్యాయి. ట్రేడింగ్ ప్రారంభంలో సెన్సెక్స్ 1,700 పాయింట్ల మేర క్షీణించింది. నిఫ్టీ 24,400 దిగువున కదలాడుతోంది. ఉదయం 9.30 గంటల సమయంలో సెన్సెక్స్ 1,670 పాయింట్ల మేర పతనమై 78,565 వద్ద ఉంది. నిఫ్టీ 513 పాయింట్లు కోల్పోయి 24,351 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ సూచీలో ఇన్ఫోసిస్, కోల్ ఇండియా, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టీసీఎస్, ఓఎన్‌జీసీ షేర్లు లాభాల్లో ఉండగా.. లార్సెన్, టాటా స్టీల్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, శ్రీరామ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు నష్టాల్లో కదలాడుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లు కూడా భారీ నష్టాల్లో ఉన్నాయి. మంగళవారం అమెరికా మార్కెట్లు నష్టాల్లో ముగియగా.. నేటి ట్రేడింగ్‌లో ఆసియా మార్కెట్లు కూడా అదే బాటలో ఉన్నాయి. దక్షిణ కొరియా కొస్పి 12 శాతం మేర పడిపోయింది. దాంతో ట్రేడింగ్‌ను నిలిపివేయాల్సిన పరిస్థితి తలెత్తింది. కాగా.. భారత్ చమురు అవసరాల్లో 85 శాతం దిగుమతుల వల్లే తీరుతున్నాయి. ఇప్పటికే పశ్చిమాసియాలో ఘర్షణలు మొదలై ఐదు రోజులు అవుతుండగా.. ఇంకా ఎన్ని రోజులు కొనసాగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. యుద్ధం తీవ్రమవుతుండటంతో ముడిచమురు ధరలు పెరుగుతున్నాయి. ఇవన్నీ మదుపర్లను అనిశ్చితిలోకి నెట్టేస్తున్నాయి. భారత్‌లో ద్రవ్యోల్బణం, ఆర్థికవృద్ధిపై ఈ ప్రభావం గురించి ఆందోళనలు నెలకొన్నాయి. యుద్ధం ముదురుతూ ఉంటే.. వాణిజ్యలోటు పెరుగుతుందని, రూపాయి బలహీనపడుతుందని, కార్పొరేట్ ఆదాయాలపై ఒత్తిడి ఉంటుందని జియోజిట్ ఇన్వెస్ట్‌మెంట్స్‌లో చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్స్ స్ట్రాటజిస్ట్ వీకే విజయ్ కుమార్ అంచనా వేశారు. ట్రేడింగ్ ప్రారంభంలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. నిఫ్టీలో లార్సెన్ అండ్ టర్బో స్టాక్ 7 శాతం మేర కుంగింది. ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ 3.5 శాతం క్షీణించింది. వార్ ఎఫెక్ట్‌తో అంతర్జాతీయ విపణిలో దేశీయ కరెన్సీ రూపాయి క్షీణించి, జీవనకాల కనిష్ఠాలకు పడిపోయింది. నేటి సెషన్‌లో 69 పైసలు కోల్పోయి, ఏకంగా 92.18 మార్క్‌ను తాకింది.

# 2 రోజులుగా పతనం.. మళ్లీ తగ్గిన బంగారం ధర



పసిడి ప్రియులకు అదిరే శుభవార్త. అమెరికా- ఇరాన్ యుద్ధం వేళ బంగారం ధరలు భారీగా పెరుగుతాయన్న అంచనాలను తలకిందులు చేస్తూ దేశీయ మార్కెట్ల పసిడి ధరలు వరుసగా రెండో రోజూ తగ్గాయి. గల్ఫ్ దేశాలపైన ఇరాన్ మిసైల్స్ దాడి చేస్తోంది. అమెరికా భీకర దాడులు ఉంటాయని ప్రకటించింది. దీంతో సురక్షితమైన పెట్టుబడి మార్గంగా బంగారాన్ని ఎంచుకుంటారు. గత రెండు రోజుల వరకు ఇదే జరిగినా ఇప్పుడు చాలా మంది ఇన్వెస్టర్లు ప్రాఫిట్ బుకింగ్స్ చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఆల్ టైమ్ హై స్థాయి నుంచి బంగారం ధరలు పతనమవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు 5400 డాలర్ల గరిష్టాన్ని తాకి ఆ తర్వాత వెనక్కి తగ్గుతోంది. ఇక హైదరాబాద్ మార్కెట్లో పసిడి ధరలు ఈ రెండు రోజుల్లోనే తులంపై ఏకంగా రూ.3000 వరకు తగ్గాయి. దేశీయ మార్కెట్లో 22 క్యారెట్లబంగారం రేటు క్రితం రోజు తులంపై రూ.2350 మేర తగ్గిన సంగతి తెలిసిందే. అదే ట్రెండ్ కొనసాగిస్తూ ఈరోజు మరో రూ.450 మేర తగ్గింది. దీంతో రెండు రోజుల్లోనే తులం రేటు రూ.2800 వరకు తగ్గింది. ఇక 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర రూ.3170 మేర తగ్గింది.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై కేంద్రం స్పష్టత




వాహనదారులు పెట్రోల్ బంకులకు క్యూ కడుతున్నారు. మిడిల్ ఈస్ట్ కంట్రీస్ లో నెలకొన్ని ఉద్రిక్తతల నేపథ్యంలో మనవద్ద పెట్రోల్ ధరలు పెరుగుతాయన్న వార్తల నేపథ్యంలో వాహనదారులు పెట్రోల్ బంకులకు క్యూ కట్టారు. హైదరాబాద్ లో వాహనదారులు వాహనాల్లోనే కాక.. బాటిల్స్ లోనూ పెట్రోల్ ఫిల్ చేయించుకుంటున్న దృశ్యాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

పశ్చిమాసియా దేశాల్లో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ.. భారత్ లో చమురు నిల్వలపై ఆందోళన వ్యక్తమవుతోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఈ యుద్ధం సుమారు నెలరోజులపాటు కొనసాగవచ్చని చెప్పడంతో.. చమురు నిల్వలపై ఆందోళన మరింత పెరిగింది. ఈ క్రమంలో ప్రస్తుతం ఉన్న పెట్రోల్, డీజిల్ నిల్వలు అయిపోతే ధరలు గణనీయంగా పెరుగుతాయన్న ఊహాగానాలు వ్యక్తమవుతున్న వేళ.. ధరల పెంపుపై కేంద్రప్రభుత్వ వర్గాలు క్లారిటీ ఇచ్చాయి. చమురు, గ్యాస్ నిల్వలపై కీలక ప్రకటన చేశాయి. పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే పెంచే ఆలోచన లేదని అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశంలో చమురు నిల్వలు 45 రోజులకు సరిపడా ఉన్నాయని, చమురు దిగుమతి కోసం ప్రత్యామ్నాయాలు చూస్తున్నామని కేంద్రవర్గాలు తెలిపాయి. ముఖ్యంగా ఎల్ఎన్ జీ, ఎల్ పీజీ దిగుమతుల కోసం ప్రత్యామ్నాయాలు చూస్తున్నట్లు వెల్లడించాయి. ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా చేస్తున్న యుద్ధం నేపథ్యంలో హోర్ముజ్ జలసంధి మూతపడిన విషయం తెలిసిందే. దీంతో వేలాది చమురు షిప్పులు సముద్రంలోనే నిలిచిపోయాయి. హోర్ముజ్ జలసంధి సమీపంలో వేలాది చమురు నౌకలు ట్రాఫిక్ జామ్ లో చిక్కుకున్నాయి. ఇవన్నీ ఎగుమతి కావాలంటే యుద్ధం ఆగాలి. అందుకు కనీసం 40 రోజులు సమయం పడుతుందని అంచనా. అక్కడి నుంచి చమురు రాకపోతే మనదగ్గరి నిల్వలు అయిపోతే ధరలు పెరుగుతాయన్న ఆందోళనతో

## మయామిలో ఎస్టేట్ కొన్న జూకర్‌బర్గ్.. లగ్జరీ ప్రాపర్టీ విలువ రూ.14 వందల కోట్లు!



అమెరికా టెక్ దిగ్గజం మెటా ప్లాట్‌ఫామ్స్ అధినేత మార్క్ జూకర్‌బర్గ్ రియల్ ఎస్టేట్ ప్రపంచంలో మరో సంచలనం సృష్టించారు. తన భార్య ప్రిసిల్లా చాన్‌తో కలిసి మయామిలోని అత్యంత విలాసవంతమైన ఇండియన్ క్రీక్ ఐలాండ్ లో ఒక భారీ వాటర్‌ఫ్రంట్ మాన్షన్‌ను కొన్నారు. వాల్ స్ట్రీట్ జర్నల్ రిపోర్ట్స్ ప్రకారం దీని విలువ ఏకంగా 170 మిలియన్ డాలర్లు. అంటే మన భారతీయ కరెన్సీ లెక్కల ప్రకారం చూస్తే, దీని విలువ దాదాపు రూ.1,418 కోట్లకు పైమాటే. మయామి-డేడ్ కౌంటీ చరిత్రలోనే ఇది అత్యంత ఖరీదైన రియల్టీ లావాదేవీగా సరికొత్త రికార్డును సృష్టించింది. దీనికి ముందు 2025లో నమోదైన 120 మిలియన్ డాలర్ల ప్రాపర్టీ సేల్ రికార్డును జూకర్‌బర్గ్ ఈ కొనుగోలుతో చెరిపివేశారు.ప్రముఖ సెలబ్రిటీ ప్లాస్టిక్ సర్జన్ ఆరోన్ రోలిన్స్, అతని భార్య మెరైన్ రోలిన్స్ నుంచి జూకర్‌బర్గ్ ఈ ఇంటిని కొనుగోలు చేశారు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం దాదాపు రూ.19.2 లక్షల కోట్ల సంపద కలిగిన జూకర్‌బర్గ్, గత కొన్ని వారాలుగా ఈ ప్రాంతంలో తనకు నచ్చిన ఆస్తి కోసం అన్వేషిస్తున్నారు. మార్చి 2వ తేదీన ఈ భారీ డీల్ అధికారికంగా ముగిసింది. కాలిఫోర్నియాలో ప్రతిపాదిత బిలియనీర్స్ ట్యాక్స్ పై చర్చ జరుగుతున్న వేళ.. సిలికాన్ వ్యాలీకి చెందిన దిగ్గజాలు సౌత్ ఫ్లోరిడా వైపుకు వెళ్లటం ఆసక్తికరంగా మారింది. ఈ ఇండియన్ క్రీక్ ఐలాండ్‌ను “బిలియనీర్ బంకర్” అని కూడా పిలుస్తారు. ఎందుకంటే ఇక్కడ నివసిస్తున్న వారందరూ ప్రపంచ స్థాయి ప్రముఖులే. జూకర్‌బర్గ్‌కు పొరుగున ఇవాంకా ట్రంప్, జారెడ్ కుష్నర్ వంటి రాజకీయ, వ్యాపార దిగ్గజాలు ఉండబోతున్నారు. ఇప్పటికే ఆల్ఫాబెట్ కో-ఫౌండర్ లారీ పేజ్ మయామి ప్రాంతంలో రూ.1,568 కోట్లు వెచ్చించి మూడు ప్రాపర్టీలను కొన్న సంగతి తెలిసిందే. అలాగే సెర్గీ బ్రిన్ కూడా రూ.417 కోట్ల విలువైన నివాసాన్ని సొంతం చేసుకునే పనిలో ఉన్నారు. టెక్ ప్రపంచంలోని దిగ్గజాలు వరుసగా మయామికి క్యూ కడుతుండటం అక్కడి రియల్ ఎస్టేట్ మార్కెట్‌కు మరింత జోష్ నింపుతోంది. మార్క్ జూకర్‌బర్గ్‌కు ఇప్పటికే అమెరికా అంతటా అనేక ఖరీదైన ఆస్తులు ఉన్నాయి. కాలిఫోర్నియాలోని పాలో ఆల్టో, లేక్ తాహోతో పాటు వాషింగ్టన్ డీసీ, హవాయిలోని కవాయ్ ద్వీపంలో ఆయనకు భారీ ఎస్టేట్లు ఉన్నాయి. తాజాగా కొనుగోలు చేసిన ఈ మయామి ఇల్లు ఆయన లగ్జరీ పోర్ట్‌ఫోలియోలో ఒకటిగా నిలిచింది. కేవలం నివాసం కోసమే కాకుండా.. పన్ను ప్రయోజనాలు, భద్రత దృష్ట్యా కూడా బిలియనీర్లు ఇలాంటి ప్రాంతాలను ఎంచుకుంటున్నట్లు విశ్లేషకులు అంటున్నారు. రూ.1,400 కోట్లకు పైగా విలువైన ఈ ఇల్లు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

ది క్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక

## సమగ్ర విద్యతోనే సమసమాజం

విద్య అనేది మనిషి జీవితాన్ని మార్చే జ్ఞాన ప్రక్రియ. అది కేవలం పాఠశాలల్లో, కళాశాలలో పుస్తకాలు చదవడం మాత్రమే కాదు, మనస్సును, ఆలోచనలను, ప్రవర్తనను, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే అతి పెద్ద జీవన పద్ధతి. విద్య అనేది మనిషిని లోపల నుంచి మార్చే మహోన్నత మార్గం. నైపుణ్యంతో ముందుకు నడిపిస్తుంది, నీతి విలువలతో సరైన మార్గం చూపిస్తుంది. నవచైతన్యంతో ప్రపంచాన్ని మార్చే ధైర్యం ఇస్తుంది. ఈ మూడు లక్షణాలు కలిసినప్పుడే వ్యక్తి సంపూర్ణంగా ఎదుగుతాడు. సమాజం అభివృద్ధి చెందుతుంది. దేశం ముందుకు సాగుతుంది.విద్య అనేది వ్యక్తి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే శక్తివంతమైన సాధనం. ఇది కేవలం పుస్తకాల జ్ఞానం లేదా పరీక్షల మార్కుల వరకే పరిమితం కాదు. నిజమైన విద్య అంటే మనిషి ఆలోచనా విధానాన్ని మార్చేశక్తి, జీవితాన్ని సార్థకం చేసే మార్గదర్శకం.నేటి వేగవంతమైన ప్రపంచంలో నైపుణ్యాలు, నీతి, నవచైతన్యం వంటి మూడు ముఖ్యాంశాలు ప్రతి ఒక్కరికీ అత్యంత అవసరమైనవి. ఇవన్నీ కలిగినప్పుడు మాత్రమే వ్యక్తి సంపూర్ణ వికాసం సాధ్యమవుతుంది. ఈ పరిపూర్ణతను అందించే మార్గమే సమగ్ర విద్య. కానీ పుస్తకాల్ని కంఠస్థం చేసే విద్యతో ఉద్యోగాలు కూడా రాకపోవడం, ఆత్మవిశ్వాసం తగ్గిపోవడం వంటి సమస్యలు ఏర్పడ్డాయి. కాబట్టే విద్యా వ్యవస్థ నైపుణ్యాల పెంపువైపు మళ్లాలి. పాఠశాల స్థాయినుండే ప్రాజెక్టు ఆధారిత అభ్యాసం, ప్రయోగాలు, ప్రాక్టికల్ శిక్షణ, డిజిటల్ లిటరసీ వంటి అంశాలను బలపరచాలి. నైపుణ్యం ఉన్న విద్యార్థి ప్రపంచంలో ఎక్కడైనా అవకాశాలను సృష్టించగలడు. నీతి వ్యక్తిత్వ వికాసానికి నిత్యావసరం, నైపుణ్యాలు ఉన్నప్పటికీ విలువలు లేకపోతే వ్యక్తి సమాజానికి హానికరుడు అయిపోతాడు. నీతి అనే విలువ మనిషిని లోపలినుంచి మార్చుతుంది. నిజాయితీ, దేశభక్తి, బాధ్యతా భారతం, పరస్పర గౌరవం, కరుణ, సేవాభావం ఇవన్నీ నీతి ద్వారా వచ్చే అంశాలు. ప్రస్తుత కాలంలో విలువలు తగ్గిపోతున్నాయని మనం ప్రతిరోజూ చూస్తున్నాం. సాంకేతికత పెరుగుతున్న కొద్దీ మానవత్వం తగ్గిపోకుండా చూసుకోవడం కూడా విద్యా వ్యవస్థ బాధ్యతే. విలువల పాఠాలు, కథలు, సమాజ సేవా కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణపై అవగాహన, గురుశిష్య సంబంధాలపట్ల గౌరవం ఇవన్నీ విద్యార్థుల్లో నీతిని పెంపొందించగల అంశాలు. మంచి విలువలతో ఉన్న విద్యార్థి భవిష్యత్తులో మంచి పౌరుడిగా మారతాడు. నవ చైతన్యం అభివృద్ధికి కొత్త దారి, భవిష్యత్తు నవ చైతన్యాన్ని కోరుతోంది. కొత్త ఆలోచనలు, కొత్త ప్రయోగాలు, కొత్త పరిష్కారాలే ప్రపంచాన్ని ముందుకు నడిపిస్తున్నాయి. విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనను ప్రోత్సహించడం అనేది సమగ్ర విద్యలో కీలక అంశం. కేవలం పాఠాలు నేర్పించడంసరిపోదు. ఆ పాఠాలపై సందేహాలు అడగడం, కొత్త ప్రయోగాలు చేయడం, వైఫల్యం భయపడకుండా ముందుకుసాగడం వంటి ధైర్యం విద్యార్థికి ఉండాలి. ల్యాబ్‌లు, ఇన్నోవేషన్ క్లబ్‌లు, సైన్స్ ఫెయిర్‌లు, స్టార్టప్ ఆలోచనలకు ప్రోత్సాహం ఇవన్నీ నవచైతన్యాన్ని పెంపొందించే మార్గాలు. నవ చైతన్యంతో ఉన్న విద్యార్థి ఉద్యోగం కోసం వెతకడు, ఉద్యోగాలను సృష్టించే సామర్థ్యం కలిగి ఉంటాడు. సాంకేతిక రంగం నుంచి వ్యవసాయం వరకు ప్రతిచోటా ఈ సృజనాత్మక ఆలోచనకు అవసరం పెరిగింది. సమగ్ర విద్య అనేది విద్యార్థిని ఒకే కోణంలో కాకుండా పలు కోణాలలో ఎదగనిచ్చే ప్రక్రియ. అందులో విద్యా జ్ఞానం, సృజనాత్మకత, నైతికత, సామాజిక బాధ్యత, శారీరక ఆరోగ్యం, భావోద్వేగ పరిపక్వత అన్నీ సమపాళ్లలో ఉండాలి. పుస్తకాల జ్ఞానంతోపాటు జీవితానికి అవసరమైన విలువలను నేర్పడం, నైపుణ్యాలను పెంపొందించడం, సమస్యలను సృజనాత్మకంగా పరిష్కరించే ఆలోచనను పోషించడం ఇవన్నీ సమగ్ర విద్య లక్ష్యాలు. సమగ్ర విద్య ఎందుకు అవసరం అంటే సమాజంలో మార్పులు వేగంగా జరుగుతున్న ఈ యుగంలో సమగ్ర విద్య అనేది చాలా కీలకం. ఎందుకంటే ఇది వ్యక్తిని జ్ఞానం కలిగినవాడిగా, నైపుణ్యం ఉన్నవాడిగా, విలువలు పాటించే పౌరుడిగా, సృజనాత్మక ఆలోచకుడిగా మారుస్తుంది. దేశ అభివృద్ధికి ఇలాంటి పౌరులే అవసరం.

పాఠశాలల నుండి ఉన్నత విద్యా సంస్థల వరకు సమగ్ర విద్యను అమలు చేయడం వల్ల ఆరోగ్యవంతమైన, ఆత్మవిశ్వాసంతో నిండిన, బాధ్యత గల, ఆవిష్కరణాత్మక యువత పెరిగి దేశాన్ని ముందుకు నడిపించగలుగుతుంది. విద్య అనేది వ్యక్తిని మాత్రమే కాకుండా, సమాజాన్ని, దేశాన్ని కూడా మార్చగల మహాశక్తి. నైపుణ్యం, నీతి, నవ చైతన్యం ఈ మూడు అంశాలు ఏ ఒక్కరి జీవితాన్నైనా సార్థకంగా మార్చగలవు. కానీ ఇవన్నీ ఒకే చోట పొందాలంటే సమగ్ర విద్య తప్పనిసరి అవసరం దేశవ్యాప్తంగా విద్యా వ్యవస్థలో మార్పులు వేగం పుంజుకుంటున్నాయి. నూతన యుగ అవసరాలకు అనుగుణంగా పాఠశాలలనుండి ఉన్నత విద్య వరకు సమగ్ర విద్య, నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ అభ్యాసం వంటి అంశాలు ప్రముఖ స్థానం సంపాదిస్తున్నాయి. విద్యా నిపుణుల అభిప్రాయం ప్రకారం, విద్య అంటే కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, విద్యార్థి వ్యక్తిత్వాన్ని అన్ని కోణాల్లో అభివృద్ధి చేసే సమగ్ర ప్రక్రియ కావాలని సూచిస్తున్నారు. ఇటీవలి సంవత్సరాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా విధానాల్లో కూడా ఈ మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పాఠశాలల్లో కొత్త కార్యక్రమాలు, నైపుణ్య ఆధారిత కోర్సులు, సాంకేతిక పరికరాల వినియోగం పెరగడంతో విద్యార్థుల అభ్యాస పద్ధతుల్లో గణనీయమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రాజెక్టు ఆధారిత అభ్యాసం, కమ్యూనికేషన్ స్కిల్స్, జీవన నైపుణ్యాలు, విలువల విద్య వంటి అంశాలను తరగతులలోకి తీసుకువస్తూ పాఠశాలలు విద్యార్థులను భవిష్యత్తు వైపు తీర్చిదిద్దుతున్నాయి. విద్యా నిపుణులు చెబుతున్నదేమిటంటే, నేటి తరం ఉద్యోగాలకే కాదు, జీవితానికి సిద్ధం అవ్వాలి. మొత్తం మీద విద్యా రంగంలో జరుగుతున్న ఈ మార్పులు సమీప భవిష్యత్తులో దేశ యువతకు మరింత బలమైన భవిష్యత్తును అందించనున్నాయి. విద్యార్థులు నైపుణ్యవంతులుగా, విలువలను పాటించే పౌరులుగా, కొత్త ఆలోచనలతో ముందుకు సాగేందుకు ఈ సంస్కరణలు మేలుచేస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కాబట్టి నేటి తరానికి సరైన విద్య అంటే కేవలం పుస్తకాలు కాదు, మంచి విలువలు, జీవిత నైపుణ్యాలు, సృజనాత్మకత, సమస్య పరిష్కరణ, ఆధునిక జ్ఞానం ఇవన్నీ కలగలిపిన బహుముఖ విద్య సమగ్ర విద్యను ప్రతి విద్యా సంస్థలో అమలు చేసినప్పుడే మన దేశం నిజమైన అర్థంలో విజ్ఞానభారతంగా వెలుగొందుతుంది.

# పిల్లలు అతిగా ఫోన్ చూస్తున్నారా?



పిల్లల్లో అధిక మొబైల్ వాడకం వ్యసనంగా మారి, వారి శారీరక, మానసిక ఆరోగ్యం, చదువులు, దినచర్యలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. 'టెక్స్ట్ నెక్', కళ్ల అలసట, నిద్రలేమి వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రస్తుత కాలంలో చాలా మంది ఫోన్ చేతికి ఆరో వేలిగా మారిపోయింది. పెద్దలతో పాటు చిన్న పిల్లలు కూడా ఫోన్‌ను విపరీతంగా వాడుతున్నారు. ఈ అతి వాడకం పెద్దల కంటే పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. శారీరకంగా మానసికంగా వారిని ఇబ్బందికి గురి చేస్తుంది. మీ పిల్లలు కూడా అతిగా ఫోన్ చూస్తుంటే వారిని వెంటనే ఆ అలవాటు నుంచి దూరం చేయడం ఎలాగో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.. పిల్లలో ఫోన్ చూసే అలవాటు క్రమంగా ఒక వ్యసనంగా మారుతుంది. పిల్లల దినచర్య, చదువు, ఆటలు, సామాజిక కార్యకలాపాలపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. మొబైల్ ఫోన్‌లను అధికంగా ఉపయోగించడం వల్ల పిల్లల శ్రద్ధ, నిద్ర, మానసిక ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుంది. అటువంటి పరిస్థితిలో ఈ అలవాటును ఎలా నియంత్రించాలో, పిల్లలను సమతుల్య, ఆరోగ్యకరమైన దినచర్య వైపు ఎలా ప్రేరేపించాలో అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. మొబైల్ ఫోన్‌లను అధికంగా వాడటం వల్ల శారీరక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. మొబైల్ స్క్రీన్‌పై నిరంతరం వేలాడుతూ ఉండటం వల్ల 'టెక్స్ట్ నెక్' వంటి సమస్యలు వస్తాయి, ఇది మెడ, భుజాలు, వెన్నెముకపై చాలా ఒత్తిడిని కలిగిస్తుంది. మొబైల్ ఫోన్‌ల నుండి వెలువడే నీలి కాంతి కళ్ళను అలసటకు గురి చేస్తుంది, వాటిని పొడిగా చేస్తుంది, దృష్టిని బలహీనపరుస్తుంది. రాత్రి ఆలస్యంగా మొబైల్ ఫోన్‌లను వాడటం వల్ల నిద్రలేమి, అలసట మరియు చిరాకు పెరిగే నిద్ర హార్మోన్ 'మెలటోనిన్' ఉత్పత్తి తగ్గుతుంది. గంటల తరబడి ఒకే చోట కూర్చోవడం వల్ల శారీరక శ్రమ తగ్గుతుంది, ఇది ఊబకాయం మధుమేహం వంటి జీవనశైలి వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. మొబైల్ వ్యసనాన్ని అధిగమించాలంటే తల్లిదండ్రులు ముందుగా తమ పిల్లలతో మాట్లాడటం ఉత్తమ మార్గం అని నిపుణులు అంటున్నారు. మొబైల్ ఫోన్‌లను అధికంగా వాడటం వల్ల వారి ఆరోగ్యం, చదువులు, మానసిక అభివృద్ధిపై చెడు ప్రభావం చూపుతుందని పిల్లలకు వివరించడం అవసరం. సమయ పరిమితులను నిర్ణయించడం, మొబైల్ ఫోన్‌ల కోసం ప్రత్యేక సమయాన్ని నిర్ణయించడం, పిల్లలను ఇతర ఆసక్తికరమైన కార్యకలాపాల వైపు ఆకర్షించడం ఉపయోగకరంగా ఉంటుంది. ఆటలు, విహారయాత్రలు, చదువులు, కుటుంబంతో కలిసి చేసే అభిరుచులు మొబైల్ ఫోన్‌ల నుండి దృష్టి మరల్చడానికి సహాయపడతాయి. పిల్లలు మంచి ఉదాహరణను చూడగలిగేలా తల్లిదండ్రులు కూడా మొబైల్ ఫోన్‌ల వాడకాన్ని పరిమితం చేయాలి. క్రమంగా పిల్లలను కొద్దిసేపు మొబైల్ ఫోన్‌లను ఉపయోగించడం అలవాటు చేసుకోండి.

# వీరికి ద్రాక్ష విషంతో సమానం..



ఉతీజీజూవబ ాాతిటవ ఇటటవఞబిబ: ఏదైనా పండు లేదా ఆహారం, రోజూ మితంగా తింటే మంచిది.. అలాంటి దినచర్య అనేక ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తుంది.. అయితే.. అవకాశం దొరికినప్పుడల్లా దానిని ఎక్కువగా తింటే, మీరు దానిని అనుభవించాల్సిందే అంటున్నారు ఆరోగ్య నిపుణులు.. ఈ వ్యాధులు, సమస్యలు ఉన్నవారు ద్రాక్షకు దూరంగా ఉండాలని.. లేకపోతే సమస్యలు తప్పవని సూచిస్తున్నారు. ద్రాక్ష అనేది అందరూ ఇష్టపడే పండు.. తీపి, పులుపు కలగలిపి జ్యూసీగా ఈ చిన్న పండులో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. బ్లాక్, గ్రీన్ ద్రాక్షాలు ఏవైనా.. తినడం ఆరోగ్యానికి చాలా మంచిది.. ఇందులో విటమిన్లు, బీటా కెరోటిన్, యాంటీఆక్సిడెంట్లు, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి.. ఇది గుండె ఆరోగ్యానికి సహాయపడుతుందని.. అందుకే ప్రతి ఒక్కరూ తినాలని డైటీషియన్లు సూచిస్తున్నారు. సాధారణంగా.. మార్కెట్లో ద్రాక్షను చూసినప్పుడల్లా, ఎంత ఖర్చవుతుందని మనం వెంటనే అడుగుతాము. ద్రాక్షకు అంత ఆహ్లాదకరమైన రుచి ఉంటుంది. ద్రాక్ష ఆరోగ్యానికి ఎంత ప్రయోజనకరంగా ఉంటుందో.. అంతే ప్రమాదకరమైనది కూడా కావచ్చు. ఈ వ్యాధులు సమస్యలతో బాధపడేవారు ద్రాక్ష తినకూడదని పేర్కొంటున్నారు. ద్రాక్షలో అధిక స్థాయిలో చక్కెర ఉంటుంది.. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు హానికరం. అందువల్ల, వారు ద్రాక్షను పెద్ద పరిమాణంలో తినకూడదు. మీరు మధుమేహ వ్యాధిగ్రస్తులు, మీ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించాలనుకుంటే, ద్రాక్షను నివారించడం మంచిది.ద్రాక్షలో కరగని ఫైబర్ ఉంటుంది. వీటిని ఎక్కువగా తినడం వల్ల కడుపు నొప్పి, విరేచనాలు వస్తాయి. వాటిలోని చక్కెర కంటెంట్ విరేచనాలకు కారణమవుతుంది. వాటిలోని ఫైబర్ కడుపులో కరగదు కాబట్టి, జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు ద్రాక్షకు దూరంగా ఉండాలి. నల్ల ద్రాక్ష రసం తాగడం వల్ల శరీరంలో పొటాషియం శాతం పెరుగుతుంది. ఇది మూత్రపిండాల సమస్యలు లేదా హైపర్‌కలేమియా ఉన్నవారికి హానికరం. ద్రాక్షలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి.. కాబట్టి ఎక్కువగా తినడం వల్ల బరువు పెరుగుతుంది. జీర్ణ సమస్యలు ఉన్నవారు, బరువు తగ్గాలనుకునేవారు, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు, మధుమేహ వ్యాధిగ్రస్తులు ద్రాక్షకు దూరంగా ఉండాలి. మీరు వాటిని తినాలని భావిస్తే, మీరు వైద్యుడి సలహా తీసుకోవచ్చు. వాటిని ఎక్కువగా తినడం కంటే మితంగా తినడం మీ ఆరోగ్యానికి మంచిది.

# జీడిపప్పు ఎక్కువ తింటే ప్రమాదమా?



ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలిగిన జీడిపప్పును మన ఆహారంలో తరచూ తీసుకుంటూ ఉంటాం. అయితే, జీడిపప్పును ఎక్కువగా తీసుకోవడం పలు సమస్యలకు దారితీస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు జీడిపప్పును ఎక్కువగా తీసుకోకపోవడం మంచిందని అంటున్నారు. జీడిపప్పును మితంగా తీసుకుంటేనే ఆరోగ్యానికి మంచిదంటున్నారు. జీడిపప్పు, బాదం, పిస్తా, కిస్మిస్ లాంటి డ్రైఫ్రూట్స్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వైద్యులు చెబుతుంటారు. డ్రైఫ్రూట్స్ రుచికరంగా ఉండటంతోపాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఈ కారణంగానే వీటి ధరలు ఎక్కువగా ఉన్నప్పటికీ సంపన్నుల నుంచి సామాన్య ప్రజల వరకు వీటిని తమ ఆహారంలో తీసుకుంటున్నారు. అయితే, వీటిని అతిగా తీసుకోవడం వల్ల కొన్ని ఆరోగ్య సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉందంటున్నారు ఆరోగ్య నిపుణులు. జీడిపప్పును చాలా మంది తమ వంటకాల్లో వినియోగిస్తుంటారు. పాయసం తోపాటు వెజ్, నాన్ వెజ్ పులావ్, బిర్యానీ, స్వీట్లు, బిస్కెట్లు, కేకులు, టాపింగ్ ఐస్‌క్రీమ్స్ లాంటి ఆహార పదార్థాల్లో ఎక్కువగా ఉపయోగిస్తారు. కొందరు జీడిపప్పును మాసాల పొడి లేదా కారం లేదా మిరియాల పొడితో నెయ్యిలో వేయించి సేవిస్తారు. ఇలా చాలా రకాలుగా జీడిపప్పును తమ ఆహార పదార్థాల్లో తీసుకుంటూ వాటి ప్రయోజనాన్ని శరీరానికి అందిస్తుంటారు. జీడిపప్పు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుందని వైద్య నిపుణులు చెబుతారు. అంతేగాక, శరీర జీవక్రియను పెంచుతాయి. జీడిపప్పులో మోనోఅన్శాజురేటెడ్, పాలీఅన్శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. వీటితో గుండె ఆరోగ్యానికి ప్రయోజనమే ఉన్నప్పటికీ.. హృదయ సంబంధిత వ్యాధులు ఉన్నవారు మాత్రం జీడిపప్పును ఎక్కువగా తీసుకోకూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పలు ఆరోగ్య సమస్యలు కారణమవుతుందని చెబుతున్నారు. జీడిపప్పు ఆరోగ్యకరమైనది అయినప్పటికీ మితంగా తింటేనే మంచిదని అంటున్నారు. జీడిపప్పును తక్కువ మొత్తంలో తరచూ తీసుకోవడం వల్ల మీ ఆరోగ్యానికి ఎంతో మేలు అని చెబుతున్నారు. కాగా, ప్రతీ సంవత్సరం నవంబర్ 23న జీడిపప్పు దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ ఆచారం మొదట అమెరికాలో ప్రారంభమైంది. జీడిపప్పు చెట్టు ఈశాన్య బ్రెజిల్‌లో పుట్టిందని చెబుతుంటారు. జీడి పప్పు రైతులను గౌరవించేందుకు ఈ దినోత్సవాన్ని జరుపుతారు. సాధారణంగా జీడిపప్పు చెట్టు జీవితకాలం 60 ఏళ్లు. జీడిపప్పు నాటిన మూడేళ్లలోపు దిగుబడిని ఇవ్వడం ప్రారంభిస్తుంది. గరిష్ట పంటకు ఎనిమిదేళ్లు పట్టవచ్చు.

# టారిఫ్‌ల సొమ్ము రిఫండ్ చేయాల్సిందే

**అమెరికా : టారిఫ్‌ల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగానికి మరో ఎదురుదెబ్బ తగిలింది. టారిఫ్‌ల సొమ్ము రిఫండ్ చేయాల్సిందేనని న్యూయార్క్‌లోని ట్రేడ్ కోర్టు తీర్పునిచ్చింది. 1977 అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం కింద ట్రంప్ గతేడాది విధించిన భారీ సుంకాలను సుప్రీంకోర్టు రద్దు చేసిన సంగతి తెలిసిందే.**



ఈ నేపథ్యంలో అట్మస్ ఫిల్ట్రేషన్ అనే సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా.. దిగుమతిదారులు రిఫండ్ పొందేందుకు అర్హులని తాజాగా ట్రేడ్ కోర్టు న్యాయమూర్తి రిచర్డ్ ఈటన్ పేర్కొన్నారు. ఈ సుంకాల సొమ్ము వాపసుకు సంబంధించిన కేసులను తానే చూడనున్నట్లు వెల్లడించారు. ఇటీవల సుప్రీం తీర్పులో ట్రంప్ టారిఫ్‌లు చెల్లవని స్పష్టం చేసింది. కానీ, రిఫండ్‌ల గురించి ఎలాంటి ప్రస్తావన చేయలేదు. తాజా తీర్పుతో ఈ ప్రక్రియపై కొంత స్పష్టత వచ్చినట్లయ్యింది. ఈ తీర్పును అప్పీల్ చేస్తామని ట్రంప్ యంత్రాంగం తరపు న్యాయవాది పేర్కొన్నారు.

కస్టమ్స్, బోర్డర్ ప్రొటెక్షన్స్ ద్వారా యూఎస్‌లోకి దిగుమతయ్యే అన్ని వస్తువులు 'లిక్విడేషన్' అనే ప్రక్రియలోకి వస్తాయి. ఈ వస్తువులపై అధికారులు విధించిన సుంకంపై అభ్యంతరం తెలపడానికి దిగుమతిదారులకు 180 రోజుల సమయం ఉంటుంది. ఆ గడువు ముగిసిపోతే.. వారు యూఎస్ అధికారులు విధించిన మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది. ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో సుంకాలు వసూలుచేయడం ఆపాలని న్యాయమూర్తి కస్టమ్స్‌ను ఆదేశించారు. ఇప్పటికే లిక్విడేషన్ ప్రక్రియ పూర్తయి ఉంటే.. సుంకాలు లేకుండా వస్తువులను తిరిగి లెక్కించాలని స్పష్టం చేశారు. ఇదిలాఉండగా.. ప్రపంచ దేశాలపై ట్రంప్ విధిస్తానన్న 15శాతం సుంకాలు ఈ వారంలో అమల్లోకి రావొచ్చని అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ పేర్కొన్నారు.

# ఇరాన్‌పై దాడుల వేళ..

## శక్తిమంతమైన అణు క్షిపణిని పరీక్షించిన అమెరికా

**పశ్చిమాసియా : పశ్చిమాసియాలో యుద్ధం వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అత్యంత శక్తిమంతమైన ఖండాంతర అణు క్షిపణిని అమెరికా పరీక్షించింది. మంగళవారం (మార్చి 3) ఈ పరీక్ష జరగ్గా.. అందుకు సంబంధించిన వివరాలు తాజాగా బయటికొచ్చాయి.**



కాలిఫోర్నియా తీరంలోని వాండెన్‌బర్గ్ స్పేస్‌ఫోర్స్ బేస్ నుంచి మంగళవారం రాత్రి 11 గంటలకు మినిట్‌మ్యాన్-3ను అమెరికా ఎయిర్‌ఫోర్స్ గ్లోబల్ స్ట్రైక్ కమాండ్ పరీక్షించింది. ఆయుధాల్లేని ఈ ఖండాంతర క్షిపణి మార్షల్ ఐల్యాండ్స్‌లో నిర్దేశించిన లక్ష్యాన్ని ఛేదించినట్లు యూఎస్ స్పేస్‌ఫోర్స్ వెల్లడించింది. ఈ పరీక్ష విజయవంతమైందని, అత్యంత కచ్చితత్వంతో క్షిపణి లక్ష్యాన్ని చేరుకుందని తెలిపింది. క్షిపణిలోని ఒక్కో విభాగం పనితీరును స్పష్టంగా తెలుసుకునేందుకు ఈ పరీక్ష చేపట్టినట్లు యూఎస్ స్పేస్‌ఫోర్స్ పేర్కొంది. అయితే, ఇరాన్‌పై దాడుల వేళ.. ఈ పరీక్ష నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది.

మినిట్‌మ్యాన్-3లో అత్యంత శక్తిమంతమైన మార్క్-21 రీఎంట్రీ వెహికల్ ఉంటుంది. దీనిలో న్యూక్లియర్ పేలోడ్‌ను అమర్చవచ్చు. జపాన్‌లోని హిరోషిమాపై జారవిడిచిన అణుబాంబు కంటే 20 రెట్లు శక్తిమంతమైన అణు వార్‌హెడ్‌లను ఇది మోసుకెళ్లగలదు. గతంలో పలుమార్లు దీని శక్తి సామర్థ్యాలను అమెరికా పరీక్షించింది. ఈ క్షిపణి గంటకు 15వేల మైళ్ల వేగంతో 6వేల మైళ్ల దూరం వరకు ప్రయాణించగలదు. దీన్ని ప్రయోగించిన కొన్ని నిమిషాల్లోనే లక్ష్యాన్ని ఛేదించగలదు. చివరగా గతేడాది నవంబరులో మినిట్‌మ్యాన్-3ని అమెరికా పరీక్షించింది.

# అమెరికా ట్యాంకర్‌పై ఇరాన్ దాడి

**ఇరాన్ : పశ్చిమాసియలో తీవ్రస్థాయిలో యుద్ధం కొనసాగుతోంది. హిందూ మహాసముద్రంలో ఇరాన్ యుద్ధ నౌక ఐరిస్ దేనాపై అమెరికా దాడి చేసి, ముంచేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఇరాన్ దీనికి ప్రతీకారం తీర్చుకున్నట్లు తెలుస్తోంది. గల్ఫ్‌లోని అమెరికా ట్యాంకర్‌పై దాడి చేసినట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.**



ఇరాన్ మీడియా ప్రకారం.. పర్షియన్ గల్ఫ్‌లోని యూఎస్ ట్యాంకర్‌పై క్షిపణితో దాడి చేశామని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ ప్రకటించింది. నౌక నుంచి భారీ ఎత్తున మంటలు ఎగిసిపడుతున్నట్లు వెల్లడించింది. ప్రాణ నష్టానికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. తమ యుద్ధనౌకపై దాడికి ప్రతిస్పందనగానే దాడి జరిగిందని ఇరాన్ అధికారులు పేర్కొన్నారు. దీనిపై ఇరాన్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించలేదు. అటు అమెరికా కూడా దీనిపై ఇంకా స్పందించలేదు.

భారత్‌లోని విశాఖపట్నం నుంచి ఇరాన్‌కు తిరిగి వెళ్తున్న ఐరిస్ దేనా-75పై అమెరికా జలాంతర్గామితో దాడి చేసిన సంగతి తెలిసిందే. దాడి సమయంలో నౌకలో 180 మంది సిబ్బంది ఉన్నారు. వారిలో 87 మంది ప్రాణాలు కోల్పోగా.. మరికొంతమందిని శ్రీలంక దళాలు రక్షించాయి. మరికొంతమంది గల్లంతయ్యారు. అమెరికా దాడికి ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ హెచ్చరించారు. ఈ క్రమంలో యూఎస్ ట్యాంకర్‌పై దాడి జరగడం గమనార్హం.

ఇరాన్‌పై దాడి కోసం

# భారత పోర్టులను అమెరికా వాడుతోందా?

## ఫ్యాక్ట్ చెక్ చేసిన కేంద్రం



**ఇరాన్ : పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు సంబంధించి సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారం ఆందోళనను కలిగిస్తోంది. ఇరాన్‌పై దాడి కోసం భారత పోర్టులను అమెరికా వినియోగించుకుంటోందని అగ్రరాజ్య మాజీ అధికారి ఒకరు వ్యాఖ్యలు చేశారు. దీన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. అవన్నీ నిరాధార వార్తలంటూ కేంద్ర విదేశాంగ శాఖ 'ఫ్యాక్ట్‌చెక్'లో వెల్లడించింది.**

యూఎస్ ఆర్మీ మాజీ కల్నల్ డగ్లస్ మెక్‌గ్రెగొర్ అమెరికాలోని ఓ మీడియా ఛానల్‌లో మాట్లాడుతూ.. తమ బేస్‌లు ధ్వంసమయ్యాయని తెలిపారు. అందుకే సమీపంలోని భారత నేవీ బేస్‌లను అమెరికా (ఖాళీ) ఉపయోగించుకోవాల్సి వస్తోందన్నారు. అయితే ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ భారత విదేశాంగ ఫ్యాక్ట్‌చెక్ ఎక్స్‌లో పోస్టు చేసింది. "ఇవన్నీ తప్పుడు, నకిలీ ఆరోపణలు మాత్రమే. ఇలాంటి కల్పిత, నిరాధార వ్యాఖ్యలను నమ్మొద్దని హెచ్చరిస్తున్నాం" అని విదేశాంగ శాఖ వెల్లడించింది.

హిందూ మహాసముద్రంలో ఇరాన్ యుద్ధనౌకపై దాడి జరిగిన వేళ ఈ అసత్య ప్రచారం బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది. ఇరాన్ యుద్ధ నౌక ఐరిస్ దేనా-75పై అమెరికా జలాంతర్గామితో దాడి చేసి ముంచేసిన సంగతి తెలిసిందే. దాడి సమయంలో నౌకలో 180 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో కొంతమందిని శ్రీలంక దళాలు రక్షించగా.. 87 మంది మృతదేహాలను స్వాధీనం చేసుకున్నాయి. మిగతా వారికోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ నౌక విశాఖపట్నం నుంచి వెళ్తుండగా శ్రీలంక తీరంలో దాడి జరిగింది.

## బాలల్లో ఊబకాయం నివారణ..

# కొత్త లక్ష్యం 2030

## 2025 ఏడాది టార్గెట్‌ను చేరుకోలేకపోయిన ప్రపంచ దేశాలు



**దిల్లీ: బాలల్లో ఊబకాయాన్ని నిరోధించాలనే లక్ష్యాన్ని అందుకోవడంలో భారత్‌తో సహా పలు దేశాలు విఫలమవుతున్నాయని ప్రపంచ దేహస్థౌల్య నిరోధ సమాఖ్య ఆందోళన వ్యక్తం చేసింది. అసలు 2025 ఏడాదిలోగా ఈ లక్ష్యాన్ని సాధించాలని ఆశించినా నెరవేరకపోవడంతో గడువును 2030కి పొడిగించారు. 2040కల్లా భారత్‌లో 2 కోట్ల మంది బాలలు ఊబకాయంతో, 5.6 కోట్ల మంది అధిక బరువుతో బాధపడతారని సమాఖ్య అంచనా.**

బుధవారం ఈ సమాఖ్య విడుదల చేసిన నివేదిక ప్రకారం 2025 నాటికి చైనా, భారత్, అమెరికాలలో ఒక్కో దేశంలో కోటి కంటే ఎక్కువ మంది చిన్నారులు ఊబకాయంతో బాధపడుతున్నారు. చైనాలో అత్యధికంగా 6.2 కోట్ల మంది బాలలు అధిక శరీర ఎత్తు, బరువు సూచీ (బీఎంఐ)తో, 3.3 కోట్ల మంది ఊబకాయంతో బాధపడుతున్నారు. భారత్‌లో 4.1 కోట్ల మంది అధిక బీఎంఐతో, 1.4 కోట్ల మంది ఊబకాయం రుగ్మతతో ఉన్నారు. అమెరికాలో ఈ రెండు వర్గాల సంఖ్య వరుసగా 2.7 కోట్లు, 1.3 కోట్లు. 2040కల్లా ప్రపంచమంతటా 50.7 కోట్ల మంది బాలలు ఊబకాయంతోనో, అధిక బరువుతోనో జీవిస్తారని సమాఖ్య అంచనా. 11-17 ఏళ్ల వయోవర్గంలో 74 శాతం మంది తగినంత శారీరక శ్రమ చేయడం లేదు. 'ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఐదుగురిలో ఒకరిని వేధిస్తున్న ఊబకాయ వ్యాధిని తీవ్రంగా పరిగణించడంలో విఫలమయ్యాం. చక్కెర పానీయాలపై పన్నులు విధించడం, పిల్లల్లో అనారోగ్యకరమైన ఆహార అలవాట్లను పెంచే ప్రకటనలను నియంత్రించడం, శారీరక శ్రమను ప్రోత్సహించడం వంటి విధానాలను ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలి' అని ప్రపంచ దేహస్థౌల్య నిరోధ సమాఖ్య ప్రధాన కార్య నిర్వాహకురాలు జోహన్నా రాల్‌స్టన్ పేర్కొన్నారు.

Crime News
ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

# టీ20 వరల్డ్ కప్‌లో పాక్ ఆటగాడి నీచ బుద్ధి..

## సాయం కోసం అరిచిన మహిళా సిబ్బంది

**టీ20 వరల్డ్ కప్ 2026లో పాకిస్థాన్ క్రికెట్ జట్టు ప్రదర్శనే కాదు, ఆ జట్టు ఆటగాళ్ల ప్రవర్తన కూడా వివాదాస్పదంగా మారింది. టోర్నీలో భాగంగా శ్రీలంకలోని క్యాండీ నగరంలో ఉన్న గోల్డెన్ క్రౌన్ హోటల్‌లో పాక్ ఆటగాళ్లు బస చేశారు.**



టీ20 వరల్డ్ కప్ 2026లో పాకిస్థాన్ క్రికెట్ జట్టు ప్రదర్శనే కాదు, ఆ జట్టు ఆటగాళ్ల ప్రవర్తన కూడా వివాదాస్పదంగా మారింది. టోర్నీలో భాగంగా శ్రీలంకలోని క్యాండీ నగరంలో ఉన్న గోల్డెన్ క్రౌన్ హోటల్‌లో పాక్ ఆటగాళ్లు బస చేశారు. ఆ సమయంలో జట్టులోని ఒక ఆటగాడు మహిళా హౌస్‌కీపింగ్ స్టాఫ్ పట్ల అత్యంత అసభ్యకరంగా ప్రవర్తించాడనే వార్త ఇప్పుడు క్రీడా ప్రపంచంలో సంచలనం రేపుతోంది. ఆరోపణల ప్రకారం.. సదరు ఆటగాడు మహిళా సిబ్బందితో అసభ్యంగా ప్రవర్తించగా, ఆమె గట్టిగా అరుస్తూ సాయం కోసం పిలిచింది. దీంతో ఇతర హోటల్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని ఆమెను రక్షించారు. ఈ విషయాన్ని హోటల్ యాజమాన్యం సీరియస్‌గా తీసుకుని టీమ్ మేనేజర్ నవీద్ చీమాకు ఫిర్యాదు చేసింది. హోటల్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని పట్టుబట్టగా, మేనేజర్ నవీద్ చీమా వారిని క్షమాపణ కోరి, ఆ ఆటగాడిపై భారీ జరిమానా విధించి విషయాన్ని అక్కడితో సద్దుమణిగించారు.

ఈ ఘటన పాకిస్థాన్, శ్రీలంక మధ్య జరిగిన చివరి సూపర్ 8 మ్యాచ్‌కు ముందు జరిగినట్లు తెలుస్తోంది. అయితే ఆ ఆటగాడు ఎవరనేది ఇప్పటికీ గోప్యంగా ఉంచారు. ఒకవైపు జట్టు సెమీఫైనల్ కూడా చేరకుండా వెనుదిరగడం, మరోవైపు ఇలాంటి క్రమశిక్షణారాహిత్య సంఘటనలు వెలుగులోకి రావడంతో పాక్ క్రికెట్ బోర్డు ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. సదరు ఆటగాడు స్వదేశానికి తిరిగొచ్చాక పీసీబీ డిసిప్లినరీ కమిటీ ముందు హాజరు కావాల్సి ఉంటుందని, అతనిపై మరిన్ని కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని సమాచారం.

గతంలో కూడా పాకిస్థాన్ ఆటగాళ్లపై ఇలాంటి ఆరోపణలు వచ్చిన దాఖలాలు ఉన్నాయి. గతేడాది ఇంగ్లాండ్ పర్యటనలో యువ బ్యాటర్ హైదర్ అలీపై లైంగిక దాడి ఆరోపణలు రాగా, సాక్ష్యాధారాల లేక విడుదలయ్యాడు. అలాగే గతంలో మలేషియా పర్యటనలో టీమ్ మసాజర్ మలాంగ్ అలీ కూడా మహిళా సిబ్బందితో అసభ్యంగా ప్రవర్తించి జరిమానా ఎదుర్కొన్నాడు. ఈ వరుస ఘటనలు పాక్ క్రికెట్ పరువును గంగలో కలుపుతున్నాయి.

# సంజు శాంసన్ సెమీఫైనల్ ఆడటంపై క్లారిటీ..

## ఆ ఒక్క సెలబ్రేషన్ నిషేధానికి దారితీస్తుందా?



ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఇంగ్లాండ్‌తో జరగనున్న టీ20 వరల్డ్ కప్ 2026 రెండో సెమీఫైనల్‌కు ముందు భారత అభిమానుల్లో ఒక చిన్న ఆందోళన మొదలైంది. సూపర్ ఫామ్‌లో ఉన్న టీమిండియా ఓపెనర్ సంజు శాంసన్ ఈ కీలక మ్యాచ్‌కు దూరమవుతాడా?

ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఇంగ్లాండ్‌తో జరగనున్న టీ20 వరల్డ్ కప్ 2026 రెండో సెమీఫైనల్‌కు ముందు భారత అభిమానుల్లో ఒక చిన్న ఆందోళన మొదలైంది. సూపర్ ఫామ్‌లో ఉన్న టీమిండియా ఓపెనర్ సంజు శాంసన్ ఈ కీలక మ్యాచ్‌కు దూరమవుతాడా? ఐసీసీ అతని పై నిషేధం విధిస్తుందా? అన్న వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. గత ఆదివారం వెస్టిండీస్‌పై గెలిచిన తర్వాత సంజు చేసిన ఒక సెలబ్రేషన్ ఈ వివాదానికి కారణమైంది. అయితే దీనిపై అంతర్జాతీయ అంపైర్లు క్లారిటీ ఇవ్వడంతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. అసలేం జరిగిందంటే.. వెస్టిండీస్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో సంజు శాంసన్ విన్నింగ్ బౌండరీ కొట్టి భారత్‌ను గెలిపించాడు. ఆ ఆనందంలో సంజు తన హెల్మెట్‌ను తీసి కింద పడేసి, మోకాళ్లపై కూర్చుని ప్రార్థన చేస్తూ సెలబ్రేట్ చేసుకున్నాడు. ఈ వీడియో వైరల్ కావడంతో, కొందరు నిబంధనలను గుర్తు చేస్తూ ఫిర్యాదులు మొదలుపెట్టారు. ఐసీసీ కోడ్ ఆఫ్ కాండక్ట్ (నిబంధన 2.2) ప్రకారం.. క్రికెట్ పరికరాలను (బ్యాట్, హెల్మెట్, స్టంప్స్) దుర్వినియోగం చేయడం లేదా విసిరేయడం నేరం. గతంలో స్కాట్లాండ్ ప్లేయర్ జార్జ్ మున్సే ఇలాగే హెల్మెట్ విసిరేసినందుకు డెమెరిట్ పాయింట్ పొందాడు. దీంతో సంజుపై కూడా చర్యలు ఉంటాయేమోనని ప్రచారం జరిగింది. ఈ వివాదంపై మాజీ అంతర్జాతీయ అంపైర్ అనిల్ చౌదరి స్పందిస్తూ కీలక విషయాలు వెల్లడించారు. సంజు శాంసన్ కావాలని హెల్మెట్‌ను పాడు చేయలేదని, అది కేవలం భావోద్వేగంతో చేసిన సెలబ్రేషన్ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. అంపైర్ల నిర్ణయంపై అసహనం వ్యక్తం చేస్తూనో లేదా కోపంతోనో అలా చేసి ఉంటే శిక్ష పడే అవకాశం ఉండేదని, కానీ సంజు విషయంలో అటువంటిదేమీ లేదని ఆయన వివరించారు. సాధారణంగా ఇలాంటి ఘటనలను లెవల్ 1 నేరంగా పరిగణిస్తారు. దీనికి మ్యాచ్ ఫీజులో 50 శాతం కోత లేదా డెమెరిట్ పాయింట్లు విధిస్తారు తప్ప, మ్యాచ్ నుంచి నిషేధించడం జరగదు. గతంలో హర్మన్‌ప్రీత్ కౌర్ స్టంప్స్‌ను బ్యాట్‌తో కొట్టి, అంపైర్లను విమర్శించినప్పుడు ఆమెపై రెండు మ్యాచ్‌ల నిషేధం పడింది. అది లెవల్ 2 కిందకు వస్తుంది. కానీ సంజు చేసిన పనికి అటువంటి ముప్పు లేదని తేలిపోయింది. సంజు ప్రస్తుతం కెరీర్ లోనే అత్యుత్తమ ఫామ్‌లో ఉన్నాడు. గత మ్యాచ్‌లోనే 97 పరుగులతో చెలరేగాడు. ఇంగ్లాండ్‌తో జరిగే సెమీఫైనల్‌లో అతను ఆడటం ఖాయమని తెలియడంతో టీమిండియా ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. వాంఖడే గడ్డపై సంజు మరోసారి మెరుపులు మెరిపించాలని అందరూ కోరుకుంటున్నారు.

# బార్బీ 'డ్రీమ్ టీమ్'లో స్మృతి మంధానా..

## తొలి క్రికెటర్‌గా సరికొత్త చరిత్ర

**భారతదేశంలో క్రికెట్ అత్యంత ప్రజాదరణ పొందిన క్రీడ అయినప్పటికీ మహిళా ఆటగాళ్లకు గతంలో తక్కువ అవకాశాలు ఉండేవి. అయితే ప్రస్తుతం మహిళల క్రికెట్‌కు గుర్తింపు పెరుగుతోంది. స్మృతి మంధానాకు వచ్చిన ఈ గౌరవం మహిళల క్రీడలకు పెరుగుతున్న ఆదరణకు సంకేతంగా భావిస్తున్నారు.**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భారత స్టార్ క్రికెటర్ స్మృతి మందానాకు అరుదైన గౌరవం లభించింది. ప్రముఖ టోయ్ కంపెనీ మాట్టెల్ తన తొలి "బార్బీ డ్రీమ్ టీమ్"లో మందానాను ఎంపిక చేసింది.

ఈ అరుదైన గౌరవంతో ఆమె బార్బీ డ్రీమ్ టీమ్‌లో చోటు దక్కించుకున్న తొలి క్రికెటర్‌గా చరిత్ర సృష్టించింది. ఆమె రూపంలో ప్రత్యేకంగా రూపొందించిన బార్బీ డాల్‌ను కూడా విడుదల చేయడం విశేషం.

### బార్బీ డ్రీమ్ టీమ్‌లో తొలి క్రికెటర్..

మందానా ఎంపిక మహిళల క్రీడల అభివృద్ధికి ప్రతీకగా నిలిచింది. అంతర్జాతీయ క్రికెట్‌లో ఆమె సాధించిన విజయాలను గుర్తిస్తూ ఈ ప్రత్యేక బార్బీ డాల్‌ను రూపొందించారు.

ఈ కార్యక్రమం ద్వారా వివిధ రంగాల్లో గొప్ప విజయాలు సాధించిన మహిళలను గౌరవించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచవ్యాప్తంగా ఎంపికైన మహిళల జాబితాలో భారతదేశాన్ని స్మృతి మంధానా ప్రతినిధిగా నిలిచింది.

### బార్బీ డ్రీమ్ టీమ్‌లో ఉన్న ఇతర ప్రముఖులు..

బార్బీ తమ అధికారిక ప్రకటనలో ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది మంది మహిళలను డ్రీమ్ టీమ్‌లో ఎంపిక చేసింది. ఈ లిస్ట్ లో ఎవరెవరున్నారో ఓసారి చూద్దాం..

సెరీనా విలియమ్స్ (టెన్నిస్ దిగ్గజం)

కెల్లీ గెరార్డి (రీసెర్చ్ ఆస్ట్రోనాట్ / పరిశోధక వ్యోమగామి)

రెజినా సిర్వెంట్ అల్వరాడో (ప్రొఫెషనల్ రేస్ కార్ డ్రైవర్)

క్లోయీ కెల్లీ (ఫుట్‌బాల్ క్రీడాకారిణి)

హెలెన్ ఫిషర్ (పాప్ కళాకారిణి)

జోజా స్మబిస్ (ఎక్స్‌పెడిషన్ క్లైంబర్ / పర్వతారోహకురాలు)

స్టెఫానీ గిల్మోర్ (ప్రొఫెషనల్ సర్ఫర్)

స్మృతి మంధాన (భారత మహిళా క్రికెట్ క్రీడాకారిణి)

మహిళల క్రికెట్‌కు మంధానా చేసిన సేవలు..

స్మృతి మందానా భారత మహిళా క్రికెట్ ఎదుగుదలకు కీలక పాత్ర పోషించింది. ఆమె భారత మహిళా జట్టులో అత్యంత ప్రభావవంతమైన బ్యాటర్లలో ఒకరిగా నిలిచింది. అంతేకాదు, టెస్ట్, వన్డే, టీ20 మూడు అంతర్జాతీయ ఫార్మాట్లలో శతకం సాధించిన తొలి భారత మహిళా క్రికెటర్‌గా కూడా ఆమె రికార్డు సృష్టించింది. ఇది మహిళల క్రికెట్‌కు ఒక పెద్ద మైలురాయిగా నిలిచింది.

## వాంఖడే పిచ్ రిపోర్ట్.. క్యూరేటర్‌తో గంభీర్ వాగ్వాదం..

# సెమీస్‌కు ముందు టెన్షన్ టెన్షన్

ముంబైలోని ప్రతిష్ఠాత్మక వాంఖడే స్టేడియం నేడు (మార్చి 5) టీ20 వరల్డ్ కప్ 2026 రెండో సెమీఫైనల్‌కు ఆతిథ్యమిస్తోంది. భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరగనున్న ఈ హై వోల్టేజ్ పోరుకు ముందు పిచ్ రిపోర్ట్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ముంబైలోని ప్రతిష్ఠాత్మక వాంఖడే స్టేడియం నేడు (మార్చి 5) టీ20 వరల్డ్ కప్ 2026 రెండో సెమీఫైనల్‌కు ఆతిథ్యమిస్తోంది. భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరగనున్న ఈ హై వోల్టేజ్ పోరుకు ముందు పిచ్ రిపోర్ట్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా వాంఖడే పిచ్ బ్యాటర్లకు స్వర్గధామంలా ఉంటుంది, కానీ ఈసారి బయటకు వచ్చిన పిచ్ దృశ్యాలు టీమిండియా మేనేజ్‌మెంట్‌ను కాస్త కలవరపెడుతున్నాయి. పిచ్‌పై స్పష్టంగా కనిపిస్తున్న పచ్చని గడ్డి, పేస్ బౌలర్లకు వరంగా మారేలా కనిపిస్తోంది. పిచ్ కండిషన్స్ చూసిన భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, పిచ్ క్యూరేటర్‌తో తీవ్రంగా చర్చించడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. మంగళవారం జరిగిన ప్రాక్టీస్ సెషన్ సమయంలో గంభీర్ క్యూరేటర్‌తో చాలా సీరియస్‌గా మాట్లాడటం, అసంతృప్తి వ్యక్తం చేయడం వంటి దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పిచ్‌పై గడ్డి ఉండటం వల్ల బంతి అనూహ్యంగా స్వింగ్ అయ్యే అవకాశం ఉంటుంది. ఇదే జరిగితే ఇంగ్లాండ్ పేసర్లు జోఫ్రా ఆర్చర్, మార్క్ ఉడ్ వంటి వారు భారత టాప్ ఆర్డర్‌ను ఇబ్బంది పెట్టే ప్రమాదం ఉంది. వాంఖడే స్టేడియం చరిత్రను పరిశీలిస్తే, ఇక్కడ ఛేజింగ్ చేయడం సులభమని పేరుంది. కానీ ఈ గడ్డి పిచ్ కనుక మారకపోతే, టాస్ గెలిచిన జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుని ప్రత్యర్థిని దెబ్బకొట్టాలని చూస్తుంది. ఇంగ్లాండ్ ఆటగాళ్లకు ఐపీఎల్ వల్ల ఇక్కడి పరిస్థితులపై మంచి అవగాహన ఉంది. ఒకవేళ పిచ్ పేసర్లకు అనుకూలిస్తే, ఇంగ్లాండ్ బౌలింగ్ అటాక్ భారత్‌కు కఠిన సవాల్ విసరడం ఖాయం. మరోవైపు భారత్ కూడా జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్‌లపై భారీ ఆశలు పెట్టుకుంది.

# మ్యాచ్ దొబ్బడానికి ఆ రెండు ఓవర్లు గ్యారంటీనట.. ఇక దేవుడే కాపాడాలి..

**భారత్-ఇంగ్లాండ్ సెమీఫైనల్ ముందు కోచ్ మోర్నీ మోర్కెల్ అభిషేక్ శర్మ, శివమ్ దూబేల గురించి మాట్లాడాడు. అభిషేక్ ఫామ్‌లోకి వస్తాడని ధీమా వ్యక్తం చేయగా, శివమ్ దూబే బౌలింగ్ మెరుగుపరచుకుంటున్నాడని అన్నారు. అయితే, శివమ్ దూబేకు బౌలింగ్ ఇవ్వొద్దని అభిమానులు కోరుతున్నారు. ఇంగ్లాండ్‌తో వాంఖడే వేదికగా జరగనున్న రెండో సెమీఫైనల్ మ్యాచ్‌తో టీం ఇండియా సిద్ధమవుతున్న వేళ, భారత బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ కీలక ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. జట్టులోని కీలక ఆటగాళ్ల ఫామ్‌పై, ముఖ్యంగా అభిషేక్ శర్మ, శివమ్ దూబేల ప్రదర్శనపై ఆయన తన అభిప్రాయాలను పంచుకున్నారు. బ్యాటింగ్‌లో యువ సంచలనం అభిషేక్ శర్మ అద్భుతంగా పుంజుకుంటాడని మోర్నీ మోర్కెల్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఆటగాళ్లకు కొన్నిసార్లు గేమ్ కష్టంగా అనిపిస్తుందని, గతంలో సంజు శాంసన్ కూడా అలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నాడని, ఇప్పుడు అతను అత్యుత్తమ ఫామ్‌లో ఉన్నాడని గుర్తు చేశాడు. అదేవిధంగా అభిషేక్ శర్మ కూడా మెరుగుపడతాడని మోర్కెల్ అన్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో అభిషేక్ తన అడుగును బలంగా వేశాడని, టీ20 వరల్డ్ కప్‌లో క్రమంగా ఇబ్బంది పడటం సహజమేనని, ఇవన్నీ**



**అనుభవ పాఠాలని ఆయన వివరించారు. ఇంగ్లాండ్‌తో జరిగే మ్యాచ్‌లో మళ్లీ అభిషేక్ ఫామ్‌ను చూడబోతున్నామని, రెండు బౌండరీలు కొట్టగలిగితే రిథమ్ అందుకున్నట్టేనని, అతని ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు.**

ఇక ఆల్ రౌండర్ శివమ్ దూబే బౌలింగ్ ఫామ్‌పై కూడా మోర్నీ మోర్కెల్ మాట్లాడారు. దూబే బౌలింగ్ ఫామ్ కోల్పోయాడని తాను అనుకోవడం లేదని, అతనికి గేమ్ పై పూర్తి అవగాహన ఉందని మార్కెల్ స్పష్టం చేశారు. కొన్ని డెలివరీలు ఇంకాస్త అత్యుత్తమంగా ఉండాలేమో అనిపిస్తుందని, ఫామ్ ప్రకారం అయితే తమకు ఎలాంటి ఇబ్బంది లేదని ఆయన అన్నారు. తప్పకుండా శివమ్ దూబే నుంచి ఒకటి లేదా రెండు ఓవర్లు వేయించే అవకాశం ఉందని మోర్కెల్ సూచించారు. బౌలింగ్‌లో మెరుగుపడాల్సిన వాటిపై ఇప్పటికే దృష్టి పెట్టామని, ఒకసారి లైన్ అందుకుంటే ప్రత్యర్థులను ఒత్తిడికి గురి చేయగలడని మోర్నీ మోర్కెల్ వెల్లడించారు.

అయితే, శివమ్ దూబే బౌలింగ్ విషయంలో టీం ఇండియా అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దూబే చేత బౌలింగ్ చేయిస్తే గెలిచే మ్యాచ్ కూడా ఓడిపోవచ్చని, కీలకమైన ఈ మ్యాచ్‌లో ఆ పని చేయవద్దని అభిమానులు, విశ్లేషకులు అభ్యర్థిస్తున్నారు. సూపర్ 8 దశలో దక్షిణాఫ్రికా, జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లలో దూబే ఎంత ఘోరమైన బౌలింగ్ వేశాడో చూశామని వారు గుర్తు చేస్తున్నారు. కోల్‌కతాలో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో అతడి చేత బౌలింగ్ చేయించలేదని, అందుకే టీమిండియా గెలిచిందని, టార్గెట్ కూడా 200 దాటలేదని అభిమానులు అంటున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) RNI NO. APTEL/2006/18964, : .